www.peoplesnews.in

హైదరాబాద్

# పీపుల్స్ న్యూస్

ప్రజల గొంతుక...

దినపత్రిక

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 15 సంచిక : 88 మంగళవారం, డిసెంబర్ 23, 2025 , పేజీలు - 12 వెల: 2/-

Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad

రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం

అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నది విన్నది పంచుకున్నది ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక

జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను

సంప్రదించండి
తెలంగాణ | ఆంధ్రప్రదేశ్
9866330400

## ముగిసిన రాష్ట్రపతి శీతాకాల విడిది

హకీంపేటలో ఘనంగా వీడ్కోలు పలికిన గవర్నర్, సిఎం


2లో

## గోవా పంచాయితీ ఎన్నికల్లో బిజెపి ఘన విజయం

### - ప్రజలకు కృతజ్ఞతలు తెలిపిన ప్రధాని మోడీ



**పనాజి,డిసెంబర్ 22:** గోవా జిల్లా పంచాయతీ ఎన్నికల్లో బీజేపీ సారథ్యంలోని ఎన్డీయే ఘన విజయం సాధించడంపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ హర్షం వ్యక్తం చేశారు. సుపరి పాలన, ప్రగతిశీల రాజకీయాలకు ప్రజలు ఇచ్చిన తీర్పు ఇదని ప్రశంసించారు. ఈ మేర కు ఆయన సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో మిగతా2లో...



## ఇస్రో మరో భారీ ప్రయత్నం

### - 24 బాహుబలి రాకెట్ ప్రయోగం

**నెల్లూరు,డిసెంబర్ 22 :** సతీశ్ థావన్ అంతరిక్ష పరిశోధన కేంద్రం మరో ప్రయోగానికి సిద్ధమైంది. ఈ నెల 24వ తేదీన మరో అతిపెద్ద బాహుబలి రాకెట్ ప్రయోగానికి ముహూర్తం ఖరారు చేశారు. 24న ఉదయం 8:54గంటలకి బాహుబలి రాకెట్‌ను నింగిలోకి ప్రయోగించనున్నారు. ఈ రాకెట్ ఎత్తు - 43.5మీటర్లు, బరువు 6400 మీటర్లు ఉండగా.. ఈ రాకెట్ ప్రయోగ సమయం 15నిమిషాల 7 సెకన్లు ఉండనుంది. అమెరికాకు చెందిన బ్లూ బార్డ్ బ్లాక్ - 2 శాటిలైట్‌ని నింగిలోకి మోసుకెళ్లనుంది బాహుబలి రాకెట్. శాటిలైట్ బరువు 6100కిలోలు ఉంది. ఈ శాటిలైట్‌ని అమెరికాకి చెందిన స్పేస్ మొబైల్ సంస్థ రూపొందించింది. గతంలో మిగతా2లో...

# సంతృప్తికరంగా పంచాయితీ ఫలితాలు

● మంత్రులను ప్రత్యేకంగా అభినందనలు ● జెడ్పీ పీఠాలను క్లీన్ స్వీప్ చేయాల్సిందే
● కెసిఆర్ అసత్యప్రచారాలను బలంగా తిప్పికొట్టాలి ● మంత్రులతో సమీక్షలో సిఎం రేవంత్



**హైదరాబాద్,డిసెంబర్ 22 :** పంచాయతీ ఎన్నికల ఫలితాలు సంతృప్తికరంగా వచ్చాయని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో ఇంకా బలంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. సచివాలయంలో మంత్రులతో సోమవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. పంచాయతీ ఎన్నికలపై సమావేశంలో ప్రధానంగా చర్చించారు. మూడు గంటలపాటు ఈ సమావేశం సాగింది. గ్రామపంచాయతీ ఎన్నికల్లో విజయం సాధించడంపై మంత్రులను ప్రత్యేకంగా అభినందించారు ముఖ్యమంత్రి. పార్టీ కేడర్‌ను ఇదే ఉత్సాహంతో ముందుకు తీసుకు పోవాలని సీఎం పిలుపునిచ్చారు. ఎంపీటీసీ, జడ్పీటీసీ, జీహెచ్ఎంసీ ఎన్నికల్లో మిగతా2లో...



## నేషనల్ హెరాల్డ్ కేసులో ఇడి సవాల్

ట్రయల్ కోర్టు ఉత్తర్వులపై హైకోర్టులో పిటిషన్

సోనియా, రాహుల్‌కు నోటీసులు..మార్చి12కు విచారణ వాయిదా

**న్యూఢిల్లీ,డిసెంబర్ 22 :** నేషనల్ హెరాల్డ్ కేసులో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈడీ ఛార్జిషీటుపై ట్రయిల్ కోర్టు ఇటీవల ఇచ్చిన ఉత్తర్వులను దర్యాప్తు సంస్థ హైకోర్టులో సోమవారంనాడు సవాలు చేసింది. దీంతో కేసులో నిందితులైన కాంగ్రెస్ నేతలు సోని యాగాంధీ, రాహుల్ గాంధీ తదితరులకు మిగతా2లో...

## జనవరి 13 నుంచి కైట్ ఫెస్టివల్

- ఫెస్టివల్ ఏర్పాట్లపై సిఎస్ సమీక్ష
- పునరుద్దరించిన చెరువుల వద్ద ఉత్సవాలకు సూచన


2లో

# యువతకు వేదికగా జనసేన

## 'పదవి- బాధ్యత' సమావేశంలో పవన్



**గుంటూరు,డిసెంబర్ 22:** యువతకు సరైన వేదికగా మారాలనే పార్టీ పెట్టినట్లు జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తెలిపారు. యువతను రాజకీయంగా భాగస్వామ్యం చేయాలని, వారు రాజకీయంగా ఎదుగుదలకు దోహదపడాలన్న సంకల్పంతో ఉన్నామని అన్నారు. కొత్త పంథాను నమ్ముకొని అనేకమంది యువత నక్సల్స్‌లో చేరారని, సిద్ధాంతాలను వదల్లేక వేలాది మంది చనిపోయారని అన్నారు. ఐడియాలజీ సరైంది కాకపోతే అనేక ఇబ్బందులు వస్తాయన్నారు. మంగళగిరిలోని సీకే కన్వెన్షన్‌లో జనసేన నిర్వహించిన 'పదవి- బాధ్యత' సమావేశంలో పవన్ మాట్లాడారు. ఎన్నికల్లో ఓడిపోయినా పార్టీ కోసం బలంగా నిలబడ్డారని అందుకే మీ అందరికీ పదవులు వచ్చాయన్నారు. అందరూ కలిస్తేనే సమాజం తయారైందని తెలుసుకోవాలన్నారు. కూర్చోబెట్టి ఊకదంపుడు ఉపన్యాసాలు చేయడం వృథా. ప్రతి వంద కిలోమీటర్లకు మన భాష, అలవాట్లు, ఆచారాలు మారిపోతున్నాయి. పర్యావరణాన్ని పరిరక్షించేందుకు అనేక చర్యలు చేపడుతున్నాం. దురాశతో పర్యావరణానికి తీవ్రంగా నష్టం చేస్తున్నాం. పర్యావరణాన్ని పరిరక్షించే అభివృద్ధి జరగాలని కోరుతున్నాం. మనం ఏం పని చేసినా రాజ్యాంగానికి లోబడే పని చేయాలని పవన్ పేర్కొన్నారు. జనసేన నిస్వార్థ రాజకీయాలతో కూటమిలో భాగమై, ప్రజలకు సేవ చేస్తోందన్నారు.



## పవన్, ఎన్టీఆర్‌ల పిటిషన్లపై విచారణ

### - ఫోటోల మార్ఫింగ్‌పై ఢిల్లీ కోర్టు ఆదేశం

**న్యూఢిల్లీ,డిసెంబర్ 22:** ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, ప్రముఖ సినీనటుడు జూనియర్ ఎన్టీఆర్ దాఖలు చేసిన వ్యక్తిత్వ హక్కుల పిటిషన్లపై ఢిల్లీ హైకోర్టుసోమవారం విచారణ చేపట్టింది. జస్టిస్ మన్మీత్ ప్రీతం సింగ్ అరోరా ధర్మాసనం ఈ వ్యవహారాన్ని పరిశీలించింది. సామాజిక మాధ్యమాల్లో తమ ఫొటోలు, వీడియోలను అనుమతి లేకుండా వాణిజ్య అవసరాలకు మిగతా2లో...

## కమీషన్ల కోసం కాళేశ్వరం ప్రాజెక్టు

- మేడిగడ్డ ప్రాజెక్టు గురించి మాట్లాడటం ఆపండి
- రూ. లక్షల కోట్లు అప్పులు చేసి ఎదురుదాడా?
- పాలమూరు -రంగారెడ్డిని ఎందుకు పండపెట్టారు
- ఇవన్ఈన చేసినందుకు సిగ్గుతో తలదించుకోవాలి
- పెద్దపల్లి జిల్లాలో కూలిన చెక్‌డ్యామ్‌లు పరిశీలన
- కెసిఆర్ తీరుపై తీవ్ర పదజాలంతో ఉత్తమ్ విమర్శలు


2లో

## వీసా ప్రక్రియ విశ్వసనీయత పెంచే యత్నం

● సోషల్ మీడియా వెట్టింగ్‌పై యూఎస్ వివరణ ● వీసా దుర్వినియోగం అరికట్టడానికే అని వెల్లడి


2లో

## కెసిఆర్ స్టేట్స్‌మెన్‌లా మాట్లాడితే.. రేవంత్ స్ట్రీట్ రౌడీలా మాట్లాడారు

- ప్రశ్నలకు సమాధానం చెప్పలేక అపసోపాలు
- హామీలపై మాయ మాటలు చెబితే ఎలా
- ఉత్తమ్‌కు విషయ పరిజ్ఞానం లేదు
- మండిపడ్డ బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు


2లో

# వీసా ప్రక్రియ విశ్వసనీయత పెంచే యత్నం

**న్యూఢిల్లీ,డిసెంబర్ 22:** అమెరికా దౌత్య కార్యాలయం హెచ్-1, హెచ్-4 వీసా దరఖాస్తుదారుల కోసం గ్లోబల్ అలర్ట్ జారీ చేసింది. డిసెంబర్ 15 నుంచి 'డిపార్ట్‌మెంట్ ఆఫ్ స్టేట్' వీసా స్క్రీనింగ్‌లో భాగంగా దరఖాస్తుదారుల ఆన్‌లైన్ ప్రెజెన్స్ అంటే సోషల్ మీడియా, డిజిటల్ యాక్టివిటీ సమీక్ష పరిధిని విస్తరించినట్లు వెల్లడించింది. ఈ కొత్త విధానం అన్ని దేశాలకు చెందిన దరఖాస్తుదారులకు వర్తించనుంది. ఈ చర్య వీసా కార్యక్రమం దుర్వినియోగాన్ని అరికట్టడం కోసమేనని అమెరికా దౌత్య కార్యాలయం స్పష్టం చేసింది. ఫేక్ జాబ్ ఆఫర్లు, తప్పుడు సమాచారం, మధ్యవర్తుల పాత్ర వంటి అక్రమాలను నియంత్రించడం ద్వారా అమెరికా సంస్థలు నిజమైన, అర్హత కలిగిన తాత్కాలిక విదేశీ ఉద్యోగులను నియమించుకునేలా చేయడమే లక్ష్యమని పేర్కొంది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న అమెరికా ఎంబసీలు, కాన్సులేట్లు వీసా దరఖాస్తులను యథావిధిగా స్వీకరిస్తూ ప్రాసెస్ చేస్తున్నాయి. అయితే ఆన్‌లైన్ సమీక్ష విస్తరణ కారణంగా అదనపు ప్రాసెసింగ్ సమయం పట్టే అవకాశం ఉందని దరఖాస్తుదారులకు ముందుగానే సూచించారు. వీసా వ్యవస్థలో మోసాలు, నకిలీ ఉద్యోగ ఆఫర్లు, తప్పుదారి పట్టించే సమాచారం వంటి అంశాలపై అమెరికా గత కొంతకాలంగా కఠినంగా వ్యవహరిస్తోంది. ఈ క్రమంలోనే సోషల్ మీడియా, ఆన్‌లైన్ కార్యకలాపాల సమీక్షను స్టాండర్డ్ వీసా స్క్రీనింగ్‌లో భాగంగా చేర్చింది. ఇది ఏ ఒక్క దేశం లేదా సమూహాన్ని లక్ష్యంగా చేసుకున్న చర్య కాదని అమెరికా ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ నిర్ణయం అనంతరం అమెరికాలో ఉద్యోగం కోరుకునే పలువురు దరఖాస్తుదారులు గోప్యతపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సోషల్ మీడియాలో తమ ప్రొఫైల్స్ పబ్లిక్‌గా ఉంచడం వల్ల వ్యక్తిగత సమాచారం డేటా బ్రోకర్ల చేతుల్లోకి వెళ్లి కాపీ లేదా అమ్మకం జరిగే ప్రమాదం ఉందని కొందరు అభిప్రాయపడ్డారు. కొంతమంది దరఖాస్తుదారులు ప్రభుత్వమే అధికారిక అకౌంట్ల నుంచి రిక్వెస్ట్ పంపడం, లేదా వీసా ఇంటర్వ్యూ సమయంలో మొబైల్ ద్వారా ప్రొ÷ల్ చూపించే అవకాశం ఇవ్వాలని సూచించారు. అయితే ఈ అభ్యంతరాలపై ఇప్పటివరకు అమెరికా అధికారులు ప్రత్యేక మార్గదర్శకాలు జారీ చేయలేదు. అమెరికా అధికారుల ప్రకారం ఆన్‌లైన్ ప్రెజెన్స్ సమీక్ష ప్రపంచవ్యాప్తంగా అన్ని వీసా దరఖాస్తుదారులకు సమానంగా వర్తిస్తుంది. వీసా పక్రియ యొక్క విశ్వసనీయతను కాపాడటమే దీని ప్రధాన ఉద్దేశమని వారు స్పష్టం చేశారు.

# సంతృప్తికరంగా పంచాయితీ ఫలితాలు

(మొదటి పేజీ తరువాయి)

ఇదే ఉత్సహం చూపాలని సూచించారు. గ్లోబల్ సమ్మిట్ సక్సెస్‌పై కూడా ఈ సమావేశంలో చర్చించారు. అసెంబ్లీ సమావేశాలు, స్థానిక ఎన్నికల నిర్వహణపై చర్చించారు. పార్టీ పదవులు, నామినేటెడ్ పోస్టులపై సమావేశంలో మాట్లాడారు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి. రాష్ట్రంలోని అన్ని జెడ్పీ పీఠాలను క్లీన్ స్వీప్ చేయాలని సూచించారు. ఎన్నికలు ఎప్పుడు పెట్టాలి అనే విషయాన్ని త్వరలోనే నిర్ణయిందామని పేర్కొన్నారు. పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టు విషయంలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ చేసిన అసత్య ప్రచారాలను మనం బలంగా తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. కేసీఆర్ పాలమూరుకు చేసిన అన్యాయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. జనవరి మొదటి వారంలో అసెంబ్లీ సమావేశాలు నిర్వహిందామని తెలిపారు. ఈ సమావేశాల్లో కృష్ణా, గోదావరికి కేసీఆర్ చేసిన అన్యాయాన్ని పూర్తిస్థాయిలో మనం వివరించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్ట్‌పై బిఆర్ఎస్ తీరును ఎండగట్టి,నదీ జలాలు, స్థానిక సంస్థల ఎన్నికల ఫలితాలపైన అసెంబ్లీలో ప్రధానంగా చర్చ జరుగనుందని సమచారం. అంతేకాదు ఎంపీటీసీ, జడ్జీటీసీ ఎన్నికలకు ఎప్పుడు వెళ్లాలి? అనే అంశంపై క్యాబినెట్ చర్చించనుంది. అంతేకాదు జిహెచ్ఎంసి ఎన్నిలకపై కూడా అధికార పార్టీ దృష్టి సారించనుంది. అలానే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు ఇస్తామన్న 42 శాతం రిజర్వేషన్లపై కూడా రేవంత్ సర్కార్ చర్చించనుందని వార్తలు వినిపిస్తున్నాయి. బీసీ రిజర్వేషన్ల పెంపు దిశగా కేంద్రంపై ఒత్తిడి తెచ్చేలా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రణాళికలు రచించనుందని సమాచారం.

# కమిషన్ల కోసం కాళేశ్వరం ప్రాజెక్టు

**పెద్దపల్లి,డిసెంబర్ 22 :** కమిషన్ల కోసం కాళేశ్వరం ప్రాజెక్టు కట్టి రూ. లక్షల కోట్లు అప్పులు చేసిన వారు ఇప్పుడు మళ్లీ రంకెలు వేస్తున్నారని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి విమర్శించారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ డిజైన్ చేసి.. నిర్మించిన కాళేశ్వరం వారి హయాంలోనే కూలిందని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి విమర్శించారు. మేడిగడ్డ ప్రాజెక్టు గురించి మాట్లాడటం ఆపి.. సిగ్గుతో తలదించుకోవాలని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ హయాంలో ఐదేళ్లలో వాడుకున్న నీరు 70, 80 టీఎంసీలే. రూ.1.80 లక్షల కోట్ల ప్రాజెక్టు నిరుపయోగం కావడం బీఆర్ఎస్ ఘనత. ఏపీకి 512, తెలంగాణకు 299 టీఎంసీలు అనేది పదేళ్లకు అంగీకరించారు. పాలమూరు, ఎస్ఎల్‌బీసీని బీఆర్ఎస్ పూర్తి చేస్తుంటే ఎవరైనా అడ్డుకున్నారా అని ప్రశ్నించారు. గత ప్రభుత్వం చేసిన అప్పులకు వడ్డీల కింద ఏటా రూ.16వేల కోట్లు చెల్లిస్తున్నాం. పాలమూరు- రంగారెడ్డి ప్రాజెక్టుకు పర్యావరణ అనుమతులు పూర్తిగా రాలేదు. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన రూ.5 వేల కోట్ల బిల్లులు పెండింగ్‌లో పెట్టారు. ప్రాజెక్టు పూర్తి చేయకుండానే పాలమూరు ప్రజలకు అన్యాయం చేశారని ఉత్తమ్ విమర్శించారు. ఈ మేరకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ ప్రభుత్వంపై అనవసరంగా విమర్శలు చేస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. కేసీఆర్ చెప్పేవన్నీ అసత్యాలేనని విమర్శించారు. పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టుకు రూ. 27 వేల కోట్లు ఖర్చు పెట్టారని.. అయిన 90 శాతం పనులు కూడా ఎందుకు పూర్తి చేయలేదని ప్రశ్నించారు. కేసీఆర్ ప్రభుత్వం రూ.5 వేల కోట్లు పెండింగ్ బిల్లులు పెట్టిందని ఆరోపించారు. పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టుకు ఎన్విరాన్‌మెంట్ క్లియరేన్స్ రాలేదని చెప్పుకొచ్చారు. పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టు పూర్తి చేయకుండా మహబూబ్‌నగర్ ప్రజలను బీఆర్ఎస్ మోసం చేసిందని ధ్వజమెత్తారు సోమవారంపెద్దపల్లి జిల్లాలో మంత్రి ఉత్తమ్ పర్యటించారు. రైతన్నలకు మేలు చేసే చెక్ డ్యాంలను ఎవరైనా కావాలని ధ్వంసం చేయడానికి ప్రయత్నిస్తే ఊపేక్షించబోమని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హెచ్చరించారు. 'నీటి వాటాలో 71 శాతం మాకు 29శాతం ఏపీకి ఇవ్వాలని మేము పోరాడుతున్నాం. 17 జనవరి 2024, ఫిబ్రవరిలో కేఆర్ఎంబీకి లేఖ ఇచ్చాం. ఇరిగేషన్ కాంట్రాక్టర్ల లిస్ట్ తీయండి. కేసీఆర్ హయంలో లాగా ఏపీ కాంట్రాక్టర్లకు మేము ఇచ్చామా..? హరీశ్‌రావు పేరు మార్చుకుని గోబెల్స్ అని పెట్టుకోవాలి. కాళేశ్వరం విషయంలో పదే పదే అసత్యాలు మాట్లాడుతున్నారు. బీఆర్ఎస్ నాయకులు సిగ్గుతో తలవంచుకోవాలి. తెలంగాణ ప్రజల తలను తాకట్టు పెట్టి కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టు కట్టారు. కేసీఆర్ కట్టిన కాళేశ్వరం కూలిపోయింది. రాష్ట్రంలో ఇప్పుడున్న ప్రాజెక్టులను కట్టింది కాంగ్రెస్. కాళేశ్వరం నుంచి గత ఐదేళ్లలో 70 టీఎంసీల నీళ్లను మాత్రమే ఉపయోగించారు. హరీశ్‌రావు అతి తెలివితేటలు వాడటం ప్రజలు గమనిస్తున్నారు. కృష్ణా జలాల విషయంలో 2014 నుంచి 2020 వరకు జరిగిన అపెక్స్ కౌన్సిల్ భేటీల్లో కేసీఆర్ సంతకాలు పెట్టారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రస్తావించారు.

# జనవరి13 నుంచి కైట్ ఫెస్టివల్

**హైదరాబాద్,డిసెంబర్ 22 :** సంక్రాంతి పండుగను పురస్కరించుకుని హైదరాబాద్ నగరంలో వచ్చే నెల 13వ తేదీ నుంచి కైట్ ఫెస్టివల్ నిర్వహించనున్నారు. దీని ఏర్పాట్లపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణా రావు సోమవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో సమీ క్ష సమావేశాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ, ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు సంక్రా ంతి పండుగ వాతావరణానికి తగిన విధంగా హైదరా బాద్ నగరపు సాంస్కృతిక వైభవం ప్రతిబింబించేలా కైట్ ఫెస్టివల్ ను ఘనంగా నిర్వహించాలని సూచిం చారు. ఈ కైట్ ఫెస్టివల్ కు ప్రత్యేక గుర్తింపు, విస్తృత ప్రచారం కల్పించేలా సరైన పేరు, ప్రత్యేక బ్రాండింగ్, ఆకర్షణీయమైన లోగోను రూపొందించాలని సంబం ధిత శాఖలను ఆయన ఆదేశించారు. హైడ్రా ద్వారా పునరుజ్జీవింపబడిన చెరువుల వద్ద ఈ కైట్ ఫెస్టివల్ ను నిర్వహించాలని గౌరవ ముఖ్యమంత్రి ఆకాంక్షను సిఎస్ తెలిపారు. దీని ద్వారా నగరంలోని నీటి వనరుల పునరుద్ధరణలో సాధించిన విజయాలను ప్రజలకు తెలియజేయడం లక్ష్యమని ఆయన అన్నారు. గుర్తించిన ప్రదేశాల్లో కైట్ ఫెస్టివల్ కు సంబంధించిన ఏర్పాట్లను పర్యవేక్షించి సమన్వయం చేయడానికి జిహెచ్ఎంసి హెచ్ఎండిఎ , హైడ్రా తరఫున ఒక్కొక్క ప్రత్యేక అధికా రిని నియమించాలని ఆయన ఆదేశించారు. జనవరి మొదటి వారం నుంచి మంత్రులు పునరుద్ధరించబడిన చెరువులను సందర్శించి ఏర్పాట్లను సమీక్షిస్తారని ఆయన తెలిపారు. మావేశంలో హైడ్రా కమిషనర్ ఏ.వి. రంగనాథ్ నగరవ్యాప్తంగా హైడ్రా ద్వారా పునరుజ్జీవింపబడిన చెరువులపై సమగ్ర ప్రజెంటేషన్ ఇచ్చారు. నీటి నిల్వ సామర్థ్యం పెంపు, పర్యావరణ స్థిరత్వం , ప్రజాప్రయోజనాల కోసం చేపట్టిన పునరుద్ధరణ పనులను వివరించారు.

# కెసిఆర్ స్టేట్స్‌మెన్‌లా మాట్లాడితే.. రేవంత్ స్ట్రీట్ రౌడీలా మాట్లాడారు

**హైదరాబాద్,డిసెంబర్ 22 :** రేవంత్ రెడ్డికి నీతి జాతి లేదని, ఎప్పుడు ఏ పార్టీలో ఉంటాడో కూడా తెలియనది, రేవంత్ రెడ్డి... రేపు ఏ పార్టీలో ఉంటాడో తెలియదని సీఎం రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి హరీష్ రావు హాట్ కామెంట్స్ చేశారు. సోమవారం నాడు మీడియాతో మాట్లాడుతూ... కేసీఆర్ స్టేట్స్‌మెన్‌లా మాట్లాడితే.. రేవంత్ స్ట్రీట్ రౌడీ మాదిరి మాట్లాడారని విమర్శించారు. త్యాగాల చరిత్ర తమది అని.. వెన్నుపోటుకు మారు పేరు రేవంత్ రెడ్డి అని కామెంట్స్ చేశారు. సంకుచిత, మరగుజ్జు మనస్తత్వంతో ముఖ్యమంత్రి వ్యవహరిస్తున్నారని వ్యాఖ్యలు చేశారు. రేవంత్‌ను తెలంగాణ ద్రోహిగా కేసీఆర్ ప్రజల ముందు నిలబెట్టారని అన్నారు. కేసీఆర్ ప్రజల పక్షాన ప్రశ్నిస్తే.. సీఎం, నీళ్ళ మంత్రికి ఎందుకంత నొప్పి అని నిలదీశారు. ఎవరి ఒత్తిడితో నీటి వాటాను తగ్గించుకున్నారని ప్రశ్నించారు. 45 టీఎంసీలకు.. మంత్రి ఉత్తమ్ స్వయంగా తన దస్తూరితో కేంద్రానికి లేఖ రాశారని చెప్పారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి.. ఉత్తర కుమారుడిలా మిగిలిపోయారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ అనుభవమంతా దోపిడికి, లూటీకి పనికొస్తుం దంటూ వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ ఆదివారం ప్రెస్‌మీట్‌లో మాట్లాడిన మాటలపై రేవంత్ రెడ్డి చిట్‌చాట్‌లో స్పందించిన తీరును బీఆర్ఎస్ సీనియర్ నేత హరీశ్‌రావు తప్పుపట్టారు. తెలంగాణ భవన్‌లో మీడియా సమావేశంలో మాట్లాడిన ఆయన.. కేసీఆర్ ఒక స్టేట్స్‌మెన్‌లా మాట్లాడితే.. రేవంత్ రెడ్డి స్ట్రీ రౌడీలా మాట్లాడారని విమర్శించారు. ఓ గల్లీ రౌడీ మాటల్లా, ఓ గూండా మాటల్లా రేవంత్‌రెడ్డి మాటలు ఉన్నాయని విమర్శించారు. తెలంగాణకు ఒక నొక్కుపడనియ్యను అని కేసీఆర్ చాలా గొప్పగా మాట్లాడారని, ఆ మాటతో సీఎం రేవంత్‌రెడ్డికి, నీటిపారుదల మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి వచ్చిన నొప్పి ఏమిటో అర్థం కావడం లేదని హరీశ్ రావు అన్నారు. తప్పు చేసింద్రు కాబట్టే వాళ్లకు నొప్పి కలుగుతున్నదని వ్యాఖ్యానించారు. ఉత్తమ్ కుమార్‌రెడ్డి నిన్న ఉత్తరకుమారుడిగా తేలిపోయారని ఎద్దేవా చేశారు. ఆసరా పింఛన్‌లను రూ.4 వేలకు పెంచుతామని ఎందుకు పెంచలేదని కేసీఆర్ ప్రశ్నించారని, దానికి మీరు ఎందుకు సమాధానం చెప్పలేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీకి అపారమైన అనుభవం ఉన్నదని, నిధులు ఎలా సమీకరించాలో, ప్రజలకు ఎలా ఇవ్వాలో బాగా తెలుసని ఎన్నికల ముందు చెప్పింద్రు కదా.. ఇప్పుడు ఏమైంది మీ అనుభవం అని హరీశ్‌రావు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీశారు. మీ అనుభవం అంతా దోపిడీలకు, కమిషన్‌లకు, వాటాలకు, లూటీలకే సరిపోయిందా..? అని ప్రశ్నించారు. 'బీఆర్ఎస్ హయాంలో ఆటో డ్రైవర్‌కు ఫోన్ చేస్తే యూరియా బస్తాలు తెచ్చి ఇంట్లో వేసి వెళ్లేవారని, ఇప్పుడు చెప్పులు లైన్‌లో పెట్టే పరిస్థితి వచ్చిందని, యాప్‌లు, మ్యాప్‌లతో రైతులను ఎందుకు గోసపెడుతున్నరని కేసీఆర్ ప్రశ్నించారు. దానికి మీ సమాధానం ఏదీ అని హరీశ్‌రావు అన్నారు. హైదరాబాద్ నగర శ్రేయస్సు కోసం తాము పార్మాసిటీ కోసం కేటాయించిన స్థలంలో ఇప్పుడు ఫ్యూచర్ సిటీ ఎందుకు అంటున్నారని కేసీఆర్ అడిగిన ప్రశ్నకు సీఎం నుంచి సమాధానం లేదని హరీశ్‌రావు మండిపడ్డారు.

# ముగిసిన రాష్ట్రపతి శీతాకాల విడిది

**హైదరాబాద్,డిసెంబర్ 22 :** భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము హైదరాబాద్ శీతాకాల పర్యటన ముగిసింది.. హకీంపేట్ ఎయిర్ ఫోర్స్ స్టేషన్ లో గవర్నర్ జిష్ణు దేవ్ వర్మతో కలిసి భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వీడ్కోలు పలికారు. రాష్ట్రపతికి వీడ్కోలు పలికిన వారిలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి,మంత్రి సీతక్క , ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల్ రావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఉన్నతాధికారులు ఉన్నారు. దాదాపు ఆరు రోజులపాటు ముర్ము హైదరాబాద్‌లో బస చేశారు. ఈ నెల 17న హైదరాబాద్ చేరుకున్న ఆమె.. పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. 19న రామోజీఫిల్మ్‌సిటీలో నిర్వహించిన పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఛైర్‌పర్సన్ల జాతీయ సదస్సుకు ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. 20న గచ్చిబౌలిలో బ్రహ్మకుమారీస్ శాంతిసరోవర్ సంస్థ నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నారు. 21న రాష్ట్రపతి నిలయంలో ఎట్ హోమ్ నిర్వహించారు. ఆరు రోజుల శీతాకాల విడిది ముగించుకున్న రాష్ట్రపతి..ప్రత్యేక విమానంలో దిల్లీ పయనమయ్యారు. ఆమెకు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, సీఎం రేవంత్‌రెడ్డి, కేంద్ర కిషన్‌రెడ్డి తదితరులు వీడ్కోలు పలికారు.

# గోవా పంచాయితీ ఎన్నికల్లో బిజెపి ఘన విజయం

(మొదటి పేజీ తరువాయి)

ట్వీట్ చేశారు. 'సుపరిపాలనకు గోవా ప్రజలు అండగా నిలిచారు. ప్రగతిశీలక రాజకీయాలకు పట్టం కట్టారు. జిల్లా పంచాయతీ ఎన్నికల్లో బీజేపీ-ఎంజీపీ (ఎన్డీయే) కుటుంబానికి బలమైన మద్దతు ఇచ్చిన నా సోదరులకు, సోదరీమణులకు కృతజ్ఞతలు' అని అన్నారు. గోవా అభివృద్ధి దిశగా ఎన్డీయే చేస్తున్న ప్రయత్నాలకు ప్రజాతీర్పు మరింత ఉత్సాహాన్ని ఇచ్చిందని, రాష్ట్ర ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకు తమ ప్రభుత్వం పునరకింతమవుతుందని పేర్కొన్నారు. ఇంతటి ఘనవిజయానికి కారణమైన కార్యకర్తలను ప్రధాని అభినందించారు. జిల్లా పంచాయతీ ఎన్నికల్లో బీజేపీపై నమ్మకం ఉంచి ఘన విజయం అందించిన ఓటర్లకు ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్ కృతజ్ఞతలు తెలిపారు. బీజేపీ-ఎంజీపీ కూటమి నుంచి గెలుపొందిన అభ్యర్థులను అభినందించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సారథ్యంలో డబుల్ ఇంజన్ ప్రభుత్వంపై ప్రజలు నిర్ణయాత్మక తీర్పునిచ్చారని అన్నారు. 'గోవాలో బీజేపీ నెంబర్ 1. ఇంతటి ఘనవిజయంతో బీజేపీని ఆశీర్వదించిన ప్రజలందరికీ కృతజ్ఞతలు' అని సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో సీఎం పేర్కొన్నారు. గోవా జిల్లా పంచాయతీ ఎన్నికల ఫలితాలు సోమవారంనాడు వెలువడ్డాయి. మొత్తం 50 సీట్లలో 30 సీట్లు బీజేపీ గెలుచుకుని ఏకైక పెద్ద పార్టీగా నిలిచింది. కాంగ్రెస్ పార్టీ 8 సీట్లు, స్వతంత్ర అభ్యర్థులు 5 సీట్లు గెలుచుకున్నారు. మహారాష్ట్ర గోమంతక్ పార్టీ (ఎంజీపీ) రెండు స్థానాల్లో గెలుపొందగా, గోవా ఫార్వార్డ్ పార్టీ (జీఎఫ్‌పీ), ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్), రివల్యూషనరీ గోన్స్ పార్టీ (ఆర్‌జీపీ) ఒక్కో సీటు చెప్పున గెలుచుకున్నాయి. బీజేపీ ఈ ఎన్నికల్లో ఎంజీపీతో కలిసి పోటీ చేయగా, జీఎఫ్‌పీ పొత్తుతో కాంగ్రెస్ పోటీ చేసింది. 2027లో గోవా అసెంబ్లీ ఎన్నికలు జరగనుండగా, 2012 నుంచి రాష్ట్రంలో బీజేపీ అధికారంలో ఉంది.

# ఇస్రో మరో భారీ ప్రయత్నం

(మొదటి పేజీ తరువాయి)

పంపిన శాటిలైట్ల కంటే పదిరెట్లు అధిక సామర్థ్యంతో బ్లూ బార్డ్ బ్లాక్ - 2 శాటిలైట్ పనిచేయనుంది. ఎల్‌వీఎం రాకెట్ సిరీస్‌లో ప్రస్తుతం ఎనిమిదో ప్రయోగం జరగనుంది. ఇప్పటి వరకు జరిగిన ఏడు ప్రయోగాలు విజయవంతమైన విషయం తెలిసిందే. చంద్రయాన్ -3 ప్రయోగానికి ఎల్‌వీఎం-3 రాకెట్‌ని ఇస్రో వినియోగించనుంది. ఈ నేపథ్యంలో షార్‌కి ఇస్రో చైరన్ డాక్టర్ నారాయణన్, అమెరికా ప్రతినిధులు చేరుకున్నారు. ఎల్‌వీఎం-2 ఎం6ప్రయోగం పూర్తి వాణిజ్య ప్రయోగంగా తెలుస్తోంది. భవిష్యత్తులో మరిన్ని వాణిజ్య ప్రయోగాలకి అవకాశాలు ఉన్నాయి. ఈ క్రమంలో షార్‌లో జవాన్లు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేపట్టారు.

# నేషనల్ హెరాల్డ్ కేసులో ఇడి సవాల్

(మొదటి పేజీ తరువాయి)

హైకోర్టు నోటీసులు ఇచ్చింది. ఈడీ తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా కోర్టుకు హాజరయ్యారు. ఈ కేసులో ఈడీ దర్యాప్తు పూర్తి చేసిందని, సాక్ష్యాలను సేకరించిందని, కేసులో భాగంగా పలుచోట్ల సోదాలు కూడా జరిపిందని చెప్పారు. ఈడీ ఛార్జిషీటును పరిగణనలోకి తీసుకోకుండా దిగువ కోర్టు తప్పు చేసిందని ఆయన వాదించారు. ఈ కేసుపై తదుపరి విచారణను వచ్చే మార్చి 12వ తేదీకి హైకోర్టు వాయిదా వేసింది. నేషనల్ హెరాల్డ్ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ దాఖలు చేసిన చార్జిషీటును పరిగణనలోకి తీసుకునేందుకు ఢిల్లీ కోర్టు గత మంగళవారంనాడు నిరాకరించింది. చార్జిషీటును తిరస్కరిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ కేసులో నమోదైన ఎఫ్ఐఆర్ ఆధారంగా కాకుండా, ప్రైవేటు వక్తి సుబ్రమణ్యం స్వామి దాఖలు చేసిన ఫిర్యాదు ఆధారంగా చార్జిషీటును పరిగణనలోకి తీసుకోలేమని ఢిల్లీ కోర్టు ప్రత్యేక జడ్జి విశాల్ గాగ్నే తప్పుపట్టారు. చట్టం ప్రకారం దీన్ని విచారించడం సాధ్యం కాదన్నారు. ఢిల్లీ పోలీసు శాఖకు చెందిన ఆర్థిక నేరాల విభాగం ఇప్పటికే ఎఫ్ఐఆర్ నమోదు చేయడాన్ని ప్రత్యేక న్యాయమూర్తి గుర్తుచేశారు. అలాంటప్పుడు ఈడీ చార్జిషీటు ఆధారంగా తీర్పు ఇవ్వడం తొందరపాటే అవుతుందని అభిప్రాయపడ్డారు. అయితే ఈ కేసులో ఈడీ దర్యాప్తును కొనసాగించవచ్చని కోర్టు ఆదేశాలిచ్చింది. ఈడీ ఛార్జిషీట్లులో సోనియగాంధీ, రాహుల్ గాంధీ పేర్లతో పాటు సుమన్ దూబే, శామ్ పిట్రోడా, యంగ్ ఇండియన్, డోటెక్స్ మర్చండైజ్, సునీల్ భండారి పేర్లు చేర్చింది.

# పవన్, ఎన్టీఆర్‌ల పిటిషన్లపై విచారణ

(మొదటి పేజీ తరువాయి)

వినియోగించడం, తప్పుడు ప్రచారం చేయడం వల్ల తమ వ్యక్తిత్వ హక్కులకు భంగం వాటిల్లు తోందని ఎన్టీఆర్, పవన్ కల్యాణ్ పిటిషన్లలో పేర్కొన్నారు. వీరిద్దరి తరఫున సీనియర్ న్యాయవాది సాయి దీపక్ వాదనలు వినిపించారు. మార్ఫింగ్ ఫొటోలు, అవమానకర పోస్టులు విస్తృతంగా ప్రచా రంలో ఉన్నాయని న్యాయస్థానం దృష్టికి తీసుకెళ్లారు. కేసుల్లో ఫ్లిప్‌కార్ట్, అమెజాన్, గూగుల్, ఎక్స్, ఇన్‌స్టాగ్రామ్‌ను ప్రతివాదులుగా చేర్చారు. ఇప్పటికే కొన్ని లింకులను తొలగించినట్లు ప్రతివాదులు కోర్టుకు వివరించారు. అయితే తొలగించిన లింకులపై ఆదేశాలు జారీ చేయడానికి ముందు సంబంధిత ఖాతాదారులకు వాదనలు వినిపించే అవకాశం ఇవ్వాలని న్యాయస్థానం స్పష్టం చేసింది. లింకులు అభిమానుల ఖాతాల నుంచి వచ్చినవని ఇన్‌స్టాగ్రామ్ నిరాకరణతో స్పష్టంగా పేర్కొనాలని హైకోర్టు సూచించింది. గూగుల్ తమ వినియోగదారులకు ఈ విషయాన్ని తెలియజేయాలని లేదా ఖాతాలను నిలిపివేయాలని ఆదేశించింది. సంబంధిత లాగిన్ వివరాలను మూడు వారాల్లో అందించాలని ఢిల్లీ హైకోర్టు ఆదేశిస్తూ తదుపరి విచారణను మే 12వ తేదీకి వాయిదా వేసింది.

# జీహెచ్‌ఎంసీ డివిజన్ల పునర్విభజన

## - జోక్యం చేసుకోలేమన్న హైకోర్టు

**హైదరాబాద్,డిసెంబర్ 22 :** జీహెచ్‌ఎంసీ డివిజన్ల పునర్విభజనను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌పై హైకోర్టులో విచారణ జరిగింది. వాదనలు విన్న ధర్మాసనం.. ఈ విషయంలో జోక్యం చేసుకోలేమని స్పష్టం చేసింది. జీహెచ్‌ఎంసీలో డివిజన్ల సంఖ్యను 150 నుంచి 300కు పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. దీనిని సవాల్ చేస్తూ ఉన్నత న్యాయస్థానంలో పిటిషన్ దాఖలైంది. ఎంసీహెచ్‌ఆర్‌డీలో సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ సమర్పించిన నివేదిక ఆధారంగా వార్డుల పునర్విభజన చేశామని ప్రభుత్వం చెబుతున్నా.. ఆ నివేదికను బయటపెట్టలేదని, అభ్యంతరాల స్వీకరణకు తగినంత గడువు ఇవ్వలేదని పిటిషనర్ తరఫు న్యాయవాదులు వాదించారు. చట్టపరిధిలోనే డీలిమిటేషన్ నోటిఫికేషన్‌ను జారీ చేసినట్లు ప్రభుత్వం తరఫు న్యాయవాది బుధవారమే కోర్టుకు వివరించారు.

# గాంధీ నగర్ సర్పంచ్ బాధ్యతలు స్వీకరించిన నిర్మల వెంకన్న





**ములుగు జిల్లా ప్రతినిధి డిసెంబర్ 22( పీపుల్స్ న్యూస్)**ములుగు జిల్లా గోవిందరావుపేట మండలం గాంధీనగర్ గ్రామపంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన బానోతు నిర్మల వెంకన్న నేడు సర్పంచ్ గా పదవి బాధ్యతలు చేపట్టారు ఈ సందర్భంగా సర్పంచ్ నిర్మల వెంకన్న మాట్లాడుతూ నాపై నమ్మకంతో మీరిచ్చిన ఈ ఆకాశాన్ని సద్వినియోగం చేసుకొని గ్రామ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని గెలుపుకు కృషిచేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

# అట్టహాసంగా సర్పంచుల ప్రమాణస్వీకారం



**ములుగు జిల్లా ప్రతినిధి డిసెంబర్ 22 (పీపుల్స్ న్యూస్)** పంచాయతీ నూతన పాలకవర్గంలో గ్రామాలు సందడిగా మారాయి సర్పంచ్ ఉప సర్పంచ్లు వార్డు సభ్యులు ప్రమాణ స్వీకారాలు చేసి బాధ్యతలు స్వీకరించారు ఇందుకోసం గ్రామపంచాయతీ కార్యాలయమును అందంగా అలంకరించారు ముహూర్తం ప్రకారం కొందరు ఉదయమే ప్రమాణ స్వీకారం చేయగా మధ్యాహ్నం లోగా మిగతా అందరూ బాధ్యతలను స్వీకరించారు నర్సింగాపూర్ కొత్త సర్పంచు మడిపల్లి రాజేశ్వరి ఉపసర్పంచ్ గౌర్రె ఓదెలు వార్డు మెంబర్స్ మారపల్లి కుమారస్వామి పోలం లక్ష్మయ్య తక్కలపల్లి గీత గుంటి సరస్వతి నూనేటి సమ్మయ్య పొలం మల్లేష్ అల్లం మమత గ్రామస్తులు గౌర్రె సురేష్ అల్లం రాకేష్ సింగిరెడ్డి శ్రీనివాస్ పుణ్యమూర్తి సంపత్ గౌర్రె రాజయ్య తక్కలపల్లి కిషన్ పోలం సీజన్ గాజేవేన శ్రీకాంత్ తక్కలపల్లి సుమన్ రావు అలాగే గ్రామంలో ఉండే పెద్దలు గ్రామ అధికారులు తదితరులు పాల్గొన్నారు

# ప్రమాదవశాత్తు చెరులో పడి ఒకరు మృతి



**ములుగు జిల్లా ప్రతినిధి డిసెంబర్ 22( పీపుల్స్ న్యూస్)**ప్రమాదవశాత్తు చెరులో పడి ఎల్లావుల చేరాలు (60) మృతి చెందాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. వెంకటాపూర్ గ్రామానికి చెందిన ఎల్లావుల చేరాలు మేకలు కాస్తూ జీవనం కొన సాగిస్తున్నారు. ఈ నెల 21న గ్రామానికి చెంది న ఓ వ్యక్తి మృతి చెందడంతో దహన సంస్కా రాల నిమిత్తం గ్రామ సమీపంలోని చెరువు వద్దకు వెళ్లాడు. ఈ క్రమంలో చేరాలు చెరువు లో స్నానం చేసేందుకు దిగడంతో ప్రమాదవ శాత్తు చెరువులో మునిగిపోయాడు. విషయం గమనించిన స్థానికులు కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వడంతో కుటుంబ సభ్యులతో పాటు స్థానికులు నీట మునిగిన చేరాలను వెతుకులాడేందుకు ప్రయత్నం చేసినప్పటికీ ఫలితం లేదు. విషయం తెలుసుకున్న వెంకటాపూర్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని పరిస్థితిని పరిశీలించడంతోపాటు రిస్క్ టీమును పిలిపించి నీట మునిగిన చేరాలు మృతదేహాన్ని బయటకు తీశారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ములుగు ఏరియా హాస్పిటల్ కు తరలించారు. మృతుడు చేరాలికి భార్యతో పాటు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. కాగా చేరాలు కుమార్తెలకు వివాహం అయింది .

# లక్ష్మీదేవిపేట గ్రామం నుండి కబడ్డీలో జాతీయ స్థాయి మహిళ క్రీడాకారిణిగా మద్దెల సాత్విక శ్రీని



**ములుగు జిల్లా ప్రతినిధి డిసెంబర్ 22 ( పీపుల్స్ న్యూస్)** స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన అండర్ 17 బాలికల రాష్ట్రస్థాయి కబడ్డీ టోర్నమెంట్ లొ అద్భుతమైన ప్రదర్శన కనబరిచి జాతీయ స్థాయికి ఎంపికైన ములుగు జిల్లా కబడ్డీ క్రీడాకారిణి లక్ష్మీదేవిపేట కు చెందిన మద్దెల సురేష్ సంధ్య ల కుమార్తె మద్దెల సాత్విక శ్రీని ఈ నెల 23 నుండి 28 వరకు మహారాష్ట్ర ఆహిలియానగర్ కోకాంతం లో జరగబోయే జాతీయస్థాయి పోటీలకు హాజరు కానుంది ఈ విషయానికి ములుగు జిల్లా కబడ్డీ అసోసియేషన్ చైర్మన్ పైడాకుల అశోక్ ప్రెసిడెంట్ భూక్య రవీందర్ సెక్రెటరీ పోలె పాక జనార్ధన్ అదేవిధంగా ఉపాధ్యక్షులు సహాయ కార్యదర్శి లు చింత కృష్ణ, కట్టెకోళ్ల వెంకటేష్ గోగు రాజన్న మద్దెల నవీన్, పోరిక రాజ్ కుమార్, హర్షం రఘు , వేణు మిగతా సభ్యులందరూ కూడా అభినందించారు,

# ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి







## అదనపు కలెక్టర్ రెవిన్యూ సి. హెచ్. మహేందర్ జి.

**ములుగు జిల్లా ప్రతినిధి డిసెంబర్ 22 (పీపుల్స్ న్యూస్)**ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి సంబంధిత అధికారులు సమన్వయంతో త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ రెవిన్యూ సి. హెచ్. మహేందర్ జి అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ సి. హెచ్. మహేందర్ జి, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ రోజు ప్రజావాణి కార్యక్రమంలో 35 దరఖాస్తులు రాగా అత్యధికంగా భూ సమస్యలు 08, గృహ నిర్మాణ శాఖకు 04, పెన్షన్ 06, ఇతర ఇతర శాఖల కు సంబంధించినవి 17 దరఖాస్తులు స్వీకరించగా వాటిని వెంటనే సంబంధిత అధికారులకు బదిలీ చేసి పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మేడారం దేవాలయ గద్దెల ప్రాంగణ రాతి స్తంభాలను పరిశీలించిన









## జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్

**ములుగు జిల్లా ప్రతినిధి డిసెంబర్ 22 (పీపుల్స్ న్యూస్)**సోమవారం తాడ్వాయి మండలం మేడారం శ్రీ సమ్మక్క సారమ్మ దేవాలయ గద్దెల ప్రాంగణ రాతి స్తంభాలను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ పరిశీలించారు. ఆలయ గద్దెల రాతి స్తంభాల ఆర్కిటెక్చర్ శివ నాగిరెడ్డి రాతి రాతి స్తంభాల పై భాగంలో పై భాగంలో అమర్చబడే రాతి చిహ్నాల వివరాలను కలెక్టర్ వివరించారు. పనులను త్వరితగతిన పూర్తి చేయాలని , రాతి స్తంభాల నిర్మాణంలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా చూసుకోవాలని సంబంధిత గుత్తేదారులను అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వెంకటేష్ , ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు

# అట్టహాసంగా లక్ష్మీదేవి పేట సర్పంచి ప్రమాణ స్వీకారం











## బొమ్మ కంటే వంశావతి రమేష్ ఉప సర్పంచ్ కొండ తిరుపతి వార్డు సభ్యులు ప్రమాణ స్వీకారం

**ములుగు జిల్లా ప్రతినిధి డిసెంబర్ 22 (పీపుల్స్ న్యూస్)** అనంతరం లక్ష్మీదేవిపేట గ్రామ సర్పంచ్గా సీతక్క అనుచరుడు బొమ్మకంటూ వంశవతి రమేష్ సీతక్క అనుచరుడుగా గత 14 సంవత్సరాలుగా మంత్రి సీతక్క అడుగుజాడల్లో నివసిస్తూ ప్రజల కష్టసుఖాల్లో పంచుకుంటానని బొమ్మకంటి వంశవతి రమేష్ దంపతులు కాంగ్రెస్ పార్టీ లక్ష్మీదేవి పేట గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా బరిలో నిలిచి మంత్రి అనుచరునిగా ఉంటున్న బొమ్మకంటి ఓంశాంతి రమేష్ దంపతులు గెలిస్తేనే గ్రామం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని భావించిన ప్రజలు ఆమెవైపు మొగ్గు చూపారు భారీ మెజారిటీతో ఆమెను గెలిపించారు తమను ఆశీర్వదించి గెలిపించిన గ్రామ ప్రజల రుణం తీర్చుకోలేనిది గ్రామ అభివృద్ధి ద్వారా ప్రజలు తమపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా పనిచేస్తానన్నారు మంత్రి సీతక్క అండదండలతో లక్ష్మీదేవి పేట గ్రామ రూపురేఖలు మార్చి మరో గంగాదేవి పల్లి గ్రామంగా లక్ష్మీదేవి పేటను తీర్చుదిద్దామని హామీ ఇచ్చారు

# స్థానిక సంస్థ ఎన్నికలలో టిఆర్ఎస్ పార్టీ గెలిచిన సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యులకు శుభాకాంక్షలు















**ములుగు జిల్లా ప్రతినిధి డిసెంబర్ 22 ( పీపుల్స్ న్యూస్)** వారికి సన్మానం చేయడం జరిగింది. మండలంలోని పాలంపేట నర్సాపూర్ మల్లయ్య పల్లె చక్రవర్తి పల్లె వెళ్తుర్లపల్లె పాపయ్య పల్లె లక్ష్మీపురం గ్రామల సర్పంచ్ లు ఉప సర్పంచ్ లు వార్డు సభ్యులకు శుభాకాంక్షలు తెలుపుతూ సన్మానించిన మండల పార్టీ అధ్యక్షులు లింగాల రమణారెడ్డి ఈ కార్యక్రమంలో మండలంలోని మాజీ ఎంపీటీసీలు మాజీ సర్పంచులు పార్టీ ముఖ్య నాయకులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఇకనుండి రామగుండంలో ప్రతి కూల్చివేతను ప్రశ్నిస్తాం..!!

**కొండపర్తి సంజీవ్ కుమార్ భారతీయ జనతా పార్టీ**



**గోదావరిఖని డిసెంబర్ 22 (పీపుల్స్ న్యూస్):** సుమారుగా రెండు సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీ అధికారంలో వచ్చిన నాటి నుండి గోదావరిఖనిలో జరుగుతున్న అభివృద్ధి పేరుతో కూల్చివేతల పర్వానికి బిజెపి ఏనాడు అడ్డు తగలలేదు. కారణం ప్రజల ద్వారా మెజార్టీతో గెలిచిన మమ్మల్ని ప్రతిపక్షాలు అభివృద్ధి చేయకుండా ఆపుతున్నాయని అధికార పార్టీ వారు ఆరోపిస్తారు. కానీ అక్రమంగా అన్యాయంగా చట్టానికి విరుద్ధంగా ప్రజలు గోసపడుతుంటే ఈ కూల్చివేతల పర్వానికి బిజెపి ప్రస్తుతం ఎదురు తిరిగింది. ప్రజలకు ఇప్పటికీ కాంగ్రెస్ యొక్క నిజస్వరూపం అర్థమైంది. ప్రజల ద్వారా గెలిచిన ప్రజాప్రతినిధులు అభివృద్ధి చేయాలంటే ప్రజాభిప్రాయ సేకరణ జరిపి, ప్రజలను ఒప్పించి మెప్పించి అభివృద్ధి చేయవచ్చు. లేదా ఒక పైలెట్ ప్రాజెక్టు కింద ముందు కన్స్ట్రక్షన్ పూర్తిచేసి వ్యాపారులకు షాపులు కేటాయించి ఇదిగో ఈ విధంగా చేస్తామని ప్రజలను అభివృద్ధి వైపు నడపవచ్చు. కానీ ఇందుకు వ్యతిరేకంగా కూల్చివేతలే అభివృద్ధి అనే విధంగా సొంత ఇల్లను కూల్చివేసి, వారి జాగాల నుండి వారిని తొలగించి రామగుండం ఎమ్మెల్యే ప్రజలను గోస పెడుతున్న క్షణాలను బిజెపి ఇక ఓర్చుకోలేదు. ఇకనుండి రామగుండంలో ప్రతి కూల్చివేతను ప్రశ్నిస్తాం, అక్రమాలను నిలదీస్తాం.కొండపర్తి సంజీవ్ కుమార్ భారతీయ జనతా పార్టీ

# విధుల్లో పారదర్శకత పాటించాలి..!!

**పెద్దపల్లి డీసీపీ రామ్ రెడ్డి**
**రామగుండం పోలీస్ స్టేషన్ సందర్శించిన డిసిపి**
**ఫిర్యాదుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి**




**గోదావరిఖని డిసెంబర్ 21 (పీపుల్స్ న్యూస్)** రామగుండం పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి జోన్ రామగుండం పోలీస్ స్టేషన్ ను పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి సందర్శించారు. పోలీస్ స్టేషన్ చేరుకున్న డీసీపీ పోలీస్ స్టేషన్ రిసెప్షన్ సెంటర్ సందర్శించి పిటిషన్ లను వాటి రికార్డ్ లను తనిఖీ చేశారు. నమోదు చేయబడిన కేసులలో ప్లాన్ ఆఫ్ యాక్షన్, అండర్ ఇన్వెస్టిగేషన్లో ఉన్న కేసుల వివరాలు, పెండింగ్ కేసులు వివరాలు, ప్రజలతో, ఫిర్యాదుదారులతో ఎలా ప్రవర్తిస్తున్నారు, పోలీస్ స్టేషన్ పరిధిలో ఎలాంటి నేరాలు అధికంగా జరుగుతున్నాయనే తదితర అంశాలను ఎస్ఐ సంధ్యారాణి ని అడిగి తెలుసుకున్నారు. డిసీపీ పోలీస్ అధికారులు సిబ్బంది వివరాలు, వారు చేస్తున్న విధులు, పని తీరు, వారికీ ఏదైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. మహిళా సిబ్బందిని అన్ని డ్యూటీ లు చేసే విధంగా చూడాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితుల పిర్యాదుల విషయం లో వెంటనే స్పందించి విచారణ చేపట్టి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలి అన్నారు. ఈ కార్యక్రమంలో గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్, రామగుండం సీఐ ప్రవీణ్ కుమార్,ఎస్ ఐ సంధ్య రాణి ఉన్నారు.

# శ్రీ సమ్మక్క గోయల్ వాడ సారలమ్మ జాతరకు టెండర్ కం బహిరంగ వేలం..!!

**గోయిల్ వాడ సమ్మక్క సారలమ్మ చైర్మన్ శంకర్ రెడ్డి.**





దేవాదాయ ధర్మాదాయశాఖ
శ్రీ సమ్మక్క - సారలమ్మ జాతర
గ్రా॥ గోయిల్‌వాడ, మం॥ అంతర్గాం, జిల్లా. పెద్దపల్లి

SSSJ/G/2025-26 తేది: 18-12-2025

టెండర్ కం బహిరంగ వేలము ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా, గ్రా॥ గోయిల్‌వాడ, మం॥ అంతర్గాం, జిల్లా. పెద్దపల్లి నందు వెలసియున్న శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర తేది. 28-01-2026 నుండి తేది. 31-01-2026 వరకు జరుగును. ఇట్టి జాతరకు సంబంధించిన ఈ దిగువ తెలిపిన టెండర్ కం బహిరంగ వేలములు తేది: 24.12.2025 వారం రోజున ఉదయం 11:30 గం॥లకు శ్రీ కోదండ రామాలయం, గోయిల్‌వాడ ఆవరణలో నిర్వహించబడును. ఇట్టి వేలములో పాల్గొను ఆసక్తి గల వారు టెండర్ షెడ్యూల్ ఫారం తేది: 24.12.2025 రోజు ఉదయం 11:00 గం॥ల వరకు రూ. 100/-లు చెల్లించి టెండర్ ఫారం పొందగలరు.

| క్రసం. | వివరములు | డిపాజిట్ రూ॥లు | కాల పరిమితి |
|---|---|---|---|
| 1. | కొబ్బరి కాయలు, బెల్లం అమ్ముకొను హక్కు | 50,000/- | తేది: 28-01-2026 నుండి తేది: 31-01-2026 వరకు |
| 2. | తలనీలాలు ప్రోగు చేసుకొను హక్కు | 50,000/- | |
| 3. | తల్లి ఆరాధన | 50,000/- | |
| 4. | [illegible] | 50,000/- | |
| 5. | ప్యాలాలు, పుట్నాలు అమ్ముకొను హక్కు | 30,000/- | |
| 6. | సైకిల్ స్టాండ్ | 30,000/- | |
| 7. | లడ్డు ప్రసాదం అమ్ముకొను హక్కు | 30,000/- | |
| 8. | చల్లని పానియాలు | 30,000/- | |

వేలములలో పాల్గొనువారు నగదు చెల్లించి రశీదు తీసుకొని సీల్డ్ టెండర్ ఫారంకు జతపరిచి తేది: 24.12.2025 రోజున ఉదయం 11:00 గం॥లకు టెండర్ బాక్స్‌లో వేయవలయును. అదే రోజు ఉదయం 11:30 గం॥లకు వేలము నిర్వహించబడును. ప్రతి వేలమునకు విడి విడిగా రూ. 100/-లు చెల్లించి షెడ్యులు ఫారం ఖరీదు చేయవలయును. ఈ వేలములను ఏ విధమైన కారణములు తెలుపకనే ఆపుటకు గాని, వాయిదా వేయుటకు గాని ఇ.ఓ. గారికి అధికారం ఉంటుంది. పాట షరతులు వేలముల ముందు చదివి వినిపించబడును.

చైర్మన్, శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర, గ్రా॥ గోయిల్‌వాడ, మం॥ అంతర్గాం, జిల్లా. పెద్దపల్లి.
కార్యనిర్వహణాధికారి, శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర, గ్రా॥ గోయిల్‌వాడ, మం॥ అంతర్గాం, జిల్లా. పెద్దపల్లి.

నకలు ప్రతులు:
1) శ్రీయుత సహాయ కమీషనర్, దేవాదాయశాఖ, కరీంనగర్ గారి కార్యాలయ నోటీసు బోర్డుపై అతికించుటకు గాను సమర్పించనైనది.
2) శ్రీయుత తహాశీల్దార్, అంతర్గాం మండలం గారి కార్యాలయ నోటీసు బోర్డుపై అతికించుటకు సమర్పించనైనది.
3) శ్రీయుత మండల పరిషత్ అభివృద్ధి అధికారి, అంతర్గాం మండలం గారి కార్యాలయ నోటీసు బోర్డుపై అతికించుటకు సమర్పించనైనది.
4) శ్రీయుత కార్యదర్శి, గోయల్‌వాడ గ్రామ పంచాయితి గారి కార్యాలయ నోటీసు బోర్డుపై అతికించుటకు సమర్పించనైనది.
5) శ్రీయుత సబ్ ఇన్స్‌పెక్టర్, అంతర్గాం మండలం గారి కార్యాలయ నోటీసు బోర్డుపై అతికించుటకు సమర్పించనైనది.
6) శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర గద్దెల వద్ద అంటించనైనది.
7) శ్రీయుత పత్రికేయులు, తమ దినపత్రికల్లో ప్రచురణ గురించి సమర్పించనైనది.

**గోదావరిఖని డిసెంబర్ 21 (పీపుల్స్ న్యూస్)** డిసెంబర్ 24 న గోయిల్ వాడలో వేలం నిర్వహణ పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండల గోయిల్ వాడ గ్రామంలో వెలసిన శ్రీ సమ్మక్క సారలమ్మ జాతరకు సంబంధించి దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో టెండర్ కం బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు జాతర కార్యనిర్వహణాధికారి ఒక ప్రకటనలో తెలిపారు.జనవరి 28 నుంచి 31 వరకు జాతర గోయల్ వాడ గ్రామంలో ప్రతి సంవత్సరం భక్తుల సందడితో జరిగే శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర ఈసారి 2026 జనవరి 28 నుంచి జనవరి 31 వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ జాతరకు సంబంధించిన వివిధ వ్యాపార, సేవా హక్కులను టెండర్ కం బహిరంగ వేలం ద్వారా కేటాయించనున్నట్లు వెల్లడించారు.డిసెంబర్ 24న టెండర్ %ఉ% వేలంఈ టెండర్ కం బహిరంగ వేలం డిసెంబర్ 24, 2025 (బుధవారం) రోజున ఉదయం 11:30 గంటలకు శ్రీ కోదండ రామాలయం, గోయల్ వాడ ఆవరణలో నిర్వహించబడుతుందని తెలిపారు.ఆసక్తి గల వారు అదే రోజు ఉదయం 11:00 గంటల వరకు రూ.100/- చెల్లించి టెండర్ షెడ్యూల్ ఫారం పొందవచ్చని పేర్కొన్నారు.వేలం వేయనున్న హక్కులు %-% డిపాజిట్ వివరాలు ఈ వేలంలో కింది హక్కులకు బహిరంగ వేలం నిర్వహించనున్నారు:కొబ్బరికాయలు, బెల్లం అమ్ముకునే హక్కు %-% రూ.50,000/-తలనీలాలు ప్రోగు చేసుకునే హక్కు %-% రూ.50,000/-తల్లి ఆరాధన %-% రూ.50,000/-ఇతర సేవా హక్కులు %-% రూ.50,000/-ప్యాలాలు, పుట్నాలు అమ్ముకునే హక్కు %-% రూ.30,000/-సైకిల్ స్టాండ్ %-% రూ.30,000/-లడ్డు ప్రసాదం అమ్ముకునే హక్కు %-% రూ.30,000/-చల్లని పానీయాలు %-% రూ.30,000/-సీల్డ్ టెండర్ విధానం వేలంలో పాల్గొనేవారు సంబంధిత డిపాజిట్ మొత్తాన్ని నగదుగా చెల్లించి రశీదు తీసుకొని,సీల్డ్ టెండర్ ఫారంతో జతపరిచి డిసెంబర్ 24 ఉదయం 11:00 గంటలలోపు టెండర్ బాక్స్లో వేయాలని అధికారులు సూచించారు.అదే రోజు ఉదయం 11:30 గంటలకు బహిరంగ వేలం నిర్వహించబడుతుందని తెలిపారు.వేలం రద్దు / వాయిదా అధికారముఏ విధమైన కారణాలు తెలియజేయకుండానే వేలాన్ని రద్దు చేయుటకు లేదా వాయిదా వేయుటకు జాతర కార్యనిర్వహణాధికారికి పూర్తి అధికారం ఉంటుందని తెలిపారు. వేలం షరతులు వేలం ముందు చదివి వినిపించబడతాయని పేర్కొన్నారు.ప్రచురణ కోసం ప్రతుల పంపిణీ ఈ టెండర్ ప్రకటన ప్రతులను సంబంధిత దేవాదాయ శాఖ కార్యాలయాలు, తహశీల్దార్ కార్యాలయం, మండల పరిషత్ కార్యాలయం, గ్రామ పంచాయితీ కార్యాలయం, పోలీస్ స్టేషన్ నోటీసు బోర్డులతో పాటు జాతర గద్దెల వద్ద అతికించినట్లు అధికారులు తెలిపారు.

# నాసా పోటీలలో పాల్గొనడం వలన ప్రపంచ స్థాయి గుర్తింపు వస్తుంది..!!








**రామగుండం సీఐ టి, ప్రవీణ్ కుమార్**
**శ్రీ చైతన్య ఆర్.ఎఫ్.సి.ఎల్ విద్యార్థులకి నాసా కిట్స్ పంపిణీ**
**ముఖ్యఅతిథిగా రామగుండం సిఐ ప్రవీణ్ కుమార్.**






**గోదావరిఖని డిసెంబర్ 22 (పీపుల్స్ న్యూస్):** ఆర్.ఎఫ్.సి.ఎల్ టౌన్షిప్ లోని శ్రీ చైతన్య హై స్కూల్ లో ప్రతిష్టాత్మక నాసా ప్రోగ్రాం కి సంబంధించి విద్యార్థులకి నాసా కిట్స్ పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగ టి.ప్రవీణ్ కుమార్(సీ.ఐ రామగుండం) పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల స్థాయి నుంచే నాసా ప్రాజెక్టులలో పాల్గొనడం వలన విద్యార్థులకు ఆసక్తి పెరిగి టెక్నాలజీ పై పట్టు వస్తుందని అన్నారు. నాసా నిర్వహించే పోటీలలో పాల్గొనడం వలన ప్రపంచ స్థాయి గుర్తింపు పొందవచ్చునని, ప్రయోగాలు పరిశోధనలు చేయడం,రిపోర్టులు తయారు చేయడం వంటి నైపుణ్యాలు విద్యార్థులలో అభివృద్ధి చెందుతాయని అన్నారు. పాఠశాల ప్రిన్సిపల్ రవి గారు మాట్లాడుతూ భవిష్యత్తులో ఇంజనీరింగ్ స్పేస్ సైన్స్, సాఫ్ట్వేర్ రీసెర్చ్ వంటి రంగాల్లో కెరియర్ కి ఇది మంచి పునాది అవుతుంది అని, చిన్నప్పటి నుంచి పెద్ద ప్రాజెక్టులలో భాగమవడం వల్ల విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసంతో పాటు పెద్ద లక్ష్యాలు పెట్టుకోవడానికి ప్రేరణ లభిస్తుందన్నారు. స్పేస్ కు సంబంధించిన రియల్ టైం సమస్యలను అర్థం చేసుకొని వాటికి పరిష్కారాలు కనుగొనే సామర్థ్యం పెరగడంతో పాటు భవిష్యత్తులో ఇదే ఆసక్తితో, తర్వాత అంతరిక్ష పరిశోధనలకు నూతన ఆవిష్కరణలకు మార్గం సుగమం అవుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో డీన్ రమేష్, నాసా ఇన్చార్జ్ కుమార్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ నరేంద్ర, సి బ్యాచ్ ఇంచార్జ్ ప్రశాంతి, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా నూతన సర్పంచుల ప్రమాణ స్వీకారం..!!

















**గోదావరిఖని డిసెంబర్ 22 (పీపుల్స్ న్యూస్):** పెద్దపల్లి జిల్లాలో నూతనంగా ఎన్నుకోబడిన సర్పంచుల ప్రమాణ స్వీకారం, సోమవారం అంగరంగ వైభవంగా వివిధ గ్రామాలలో నిర్వహించారు. గ్రామపంచాయతీలో పూజా కార్యక్రమాలు నిర్వహించి, ఘనంగా నిర్వహించారు. ఇందులో సోమనపల్లి గుంట బాపు, విలేజ్ అంతర్గాం జ్యోతి పరమేష్, అంతర్గం టిటిఎస్ అంబోతు రవి నాయక్, మోర్ మోర్ మగ్గిడి స్వరూప శ్రీనివాస్, ఆకనపల్లి గాదె స్రవంతి సుధాకర్, విస్సంపేట సాయికుమార్, మధిరాల రాజమౌళి, ఏక్లాస్ పూర్ జూపాక శ్రీనివాస్, కుందనపల్లి అరకుటి కొమురయ్య యాదవ్, పొట్యాల జాడి లోకేష్, బ్రాహ్మణ పెల్లి గద్దల విమల రాజయ్య, రామారావు పల్లి అన్నం లక్ష్మి నారాయణ, తదితర గ్రామాల ప్రమాణ స్వీకారాలు ఘనంగా నిర్వహించారు.

# ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలి..!!!









**గోదావరిఖని డిసెంబర్ 22 (పీపుల్స్ న్యూస్):** రామగుండం శాసనసభ్యులు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ ఆదేశానుసారం, వారి సతీమణి మనాలి ఠాకూర్ సోమవారం రోజు అంతర్గాం మండలంలోని పలు గ్రామాలలో నూతనంగా ఎన్నికైన సర్పంచులు, వార్డు సభ్యులు నిర్వహించిన ప్రమాణ స్వీకార కార్యక్రమాలకు హాజరయ్యారు.ఈ సందర్భంగా నూతన ప్రజాప్రతినిధులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేసిన మనాలి ఠాకూర్, గ్రామాల సమగ్ర అభివృద్ధి కోసం ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రజల సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కార దిశగా అడుగులు వేయాలని, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా కృషి చేయాలని వారు ఆకాంక్షించారు.అలాగే గ్రామాభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం ఎంతో కీలకమని పేర్కొంటూ, రామగుండం నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ గారు ఎల్లప్పుడూ అండగా ఉంటారని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# ముస్త్యాల గ్రామపంచాయతీ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం

**గోదావరిఖని డిసెంబర్ 21 (పీపుల్స్ న్యూస్):** పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం ముస్త్యాల గ్రామపంచాయతీలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ సుంకరి మహేందర్ ఉపసర్పంచ్ బేసినేని వినోద వార్డు సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఏఈవో అరవింద్, పంచాయతీ కార్యదర్శి ఆసియా ప్రజాప్రతినిధులతో అధికారికంగా ప్రమాణ స్వీకారం చేయించారు.ప్రమాణ స్వీకార అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ ..గ్రామపంచాయతీ పరిపాలనలో పారదర్శకత, బాధ్యతాయుతంగా వ్యవహరించడంతో పాటు ప్రభుత్వ పథకాలను , గ్రామ అభివృద్ధి, మౌలిక వసతుల కల్పన, ప్రజాసమస్యల పరిష్కారానికి సమిష్టిగా కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు నీలం శ్రీనివాస్, గోషిక విజయ్, సుందిల్ల శారద, డేగ సందీప్ గోషిక నరసయ్య, సుందిల్ల కనకతార,గుమ్మడి మల్లయ్య మరియు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# ఆకుల మల్లేష్ షాపు కుల్చిన స్థలంలోనే దుకణం నిర్మించి ఇవ్వాలి

**ఎమ్మెల్యే బాధ్యత తీసుకుని కుల్చిన నిర్మాణ బాధితులకు నష్టపరిహారం చెల్లించాలి నియంతృత్వ పాలన సభ్య సమాజం ఖండించాలి రామగుండం మాజీ శాసనసభ్యులు పెద్దపల్లి జిల్లా బీ.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు కోరుకంటి చందర్**







**గోదావరిఖని డిసెంబర్ 21 (పీపుల్స్ న్యూస్)** ఆకుల మల్లేష్ షాపు కుల్చిన స్థలంలోనే దుకణం నిర్మించి ఇవ్వాలని ఎమ్మెల్యే మాక్కాన్ సింగ్ బాధ్యత తీసుకుని రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో కుల్చిన నిర్మాణ బాధితులకు నష్టపరిహారం చెల్లించాలని రామగుండం మాజీ శాసనసభ్యులు పెద్దపల్లి జిల్లా బీ.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు కోరుకంటి చందర్ డిమాండ్ చేశారు. స్థానిక గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో నిరసన దీక్ష చేస్తున్న ఆకుల మల్లేష్ దంపతులకు మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ సంఘీభావం తెలిపారు. అనంతరం బీ.ఆర్.ఎస్ శ్రేణులతోకలసి గోదావరిఖని ప్రధాన చౌరస్తలో ధర్నా చేపట్టారు. మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ మాట్లాడుతూ... గత రెండు సంవత్సరాల కాలంగా రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో కుల్చివేతల పర్వం కోనసాగుతుందన్నారు. అభివృద్ధి పేరిట దుకాణాలు కుల్చుతూ వారికి ఎలాంటి ప్రత్యామ్నాయ మార్గాలు చూపకుండా సామాన్యుల జీవితాలతో రోడ్డున పడేసారన్నారు.అభివృద్ధి పేరిట కమీషన్ల కోసమే రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో కుల్చివేత చేస్తున్నరన్నారు. గతంలో గాంధీనగర్, ఎన్టీపీసిలక్ష్మీ నగర్ ఓల్డ్ ఆశోక్ టాకీస్ స్థానిక చౌరస్తాలో కుల్చిన దుకణాలకు నష్టపరిహారం చెల్లించాలని, తిరిగి దుకణాలు నిర్మాణం చేసి ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఎమ్మెల్యే కారణంగా రోడ్డున పడ్డ లలిత కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటామని వెల్లడించారు. ఆకుల లలిత న్యాయం కోసం చేస్తున్న పోరాటం ఈ ప్రాంతంలో చాలా కుటుంబాలకు జరిగిన అన్యాయానికి ప్రతినిధిగా పోరాటం చేస్తుందని ఇందుకు అందరూ సహకరించి కూల్చి వెతల కారణంగా రోడ్డున పడ్డ కుటుంబాలు లలితకు మద్దతుగా నిలిచి పోరాటంలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌశిక హరి గోపు అయులయ్య యాదవ్ కౌశిక లత పాముకుంట్ల భాస్కర్ కుమ్మరి శ్రీనివాస్ కల్వచర్ల కృష్ణ వేణీ జనగామ కవిత సరోజిని బాదే అంజలి బోడ్డుపల్లి శ్రీనివాస్ బుర్రి వెంకటేష్, నారాయణదాసు మారుతి పిల్లి రమేష్ మేతుకు దేవరాజ్ దొమ్మేటీ వాసు జక్కుల తిరుపతి నీరటి శ్రీనివాస్ కొడి రామకృష్ణ చింటూ కిరన్ జీ యాసర్ల తిమ్మెతి కర్రీ ఓదేలు గుంపుల లక్ష్మి గుర్రం పద్మ తదితరులు పాల్గొన్నారు

# జీడిమెట్ల పరిధిలో చైనా మాంజాపై ప్రత్యేక డ్రైవ్









**- ప్రమాదకర మాంజా సీజ్ - ఏసిపి పింగళి నరేష్ రెడ్డి హెచ్చరిక**

సైబరాబాద్, క్రైమ్ బ్యూరో, డిసెంబర్ 22, (పీపుల్స్ న్యూస్ ) : ప్రమాదకరమైన చైనా మాంజా విక్రయాలపై పోలీసులు జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏసిపి బాలానగర్ డివిజన్ పింగళి నరేష్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా చింతల్ ఏరియాలోని పలు దుకాణాలను పోలీసులు తనిఖీ చేయగా, నిషేధిత చైనా మాంజాను విక్రయిస్తున్న షాపులను గుర్తించి వాటిని స్వాధీనం (సీజ్) చేసుకున్నారు. చైనా మాంజా వలన పర్యావరణానికి తీవ్ర నష్టం కలగడమే కాకుండా, మనుషులకు, ముఖ్యంగా పిల్లలకు ప్రాణాపాయం కలిగే అవకాశముందని పోలీసులు తెలిపారు. ఈ సందర్భంగా ఏసిపి పింగళి నరేష్ రెడ్డి మాట్లాడుతూ భవిష్యత్తులో ఇలాంటి మాంజాను తీసుకువచ్చి అనవసరంగా చట్టపరమైన ఇబ్బందులు ఎదుర్కొవద్దు" అని దుకాణదారులను హెచ్చరించారు. ఈ ప్రత్యేక డ్రైవ్‌లో జీడిమెట్ల ఇన్స్పెక్టర్ గడ్డం మల్లేష్, ఎస్సైలు,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. చైనా మాంజా విక్రయాలపై కఠిన చర్యలు కొనసాగుతాయని పోలీసులు స్పష్టం చేశారు.

# జిల్లా స్థాయి టోర్నమెంట్లు యువ ప్రతిభను గుర్తించడంలో కీలక పాత్ర

**మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి మహ్మద్ అజహరుద్దీన్.**









**హైదరాబాద్, డిసెంబర్ 22, (పీపుల్స్ న్యూస్ ) :** జిల్లా స్థాయి టోర్నమెంట్లు యువ ప్రతిభను గుర్తించడంలో , వారికి పోటీ అనుభవాన్ని అందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి మహ్మద్ అజహరుద్దీన్ అన్నారు. సోమవారం మహబూబ్‌నగర్ జిల్లాలో నిర్వహించిన కాకా వెంకటస్వామి మెమోరియల్ తెలంగాణ ఇంటర్–డిస్ట్రిక్ట్ టీ20 క్రికెట్ టోర్నమెంట్ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై, తెలంగాణలో గ్రాస్‌రూట్ స్థాయిలో క్రికెట్ అభివృద్ధి అవసరాన్ని ప్రాధాన్యంగా వివరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, రాష్ట్రం , దేశ స్థాయిలో ప్రతినిధ్యం వహించే క్రీడాకారులను తీర్చిదిద్దేందుకు సక్రమంగా నిర్వహించబడిన మైదానాలు , క్రమం తప్పని టోర్నమెంట్లు అవసరమని స్పష్టం చేశారు. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ టోర్నమెంట్ డిసెంబర్ 22 నుంచి ప్రారంభమై, తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా 29 జట్లు పాల్గొనగా మొత్తం 55 మ్యాచ్‌లు జరుగనున్నాయన్నారు. గ్రాస్‌రూట్ స్థాయిలో క్రీడలను ప్రోత్సహిస్తున్నందుకు మహబూబ్‌నగర్ జిల్లా క్రికెట్ అసోసియేషన్, జిల్లా పరిపాలన, అలాగే ఎమ్మెల్యే జైదేందర్ రెడ్డి సహా స్థానిక నాయకత్వాన్ని మంత్రి అజహరుద్దీన్ అభినందించారు. ఈ సందర్భంగా హెచ్సీఎ, నిర్వాహకులు పాల్గొంటున్న జట్లకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, యువ క్రీడాకారులు క్రమశిక్షణ, అంకితభావం క్రీడాస్ఫూర్తితో ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రవాణా ,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, క్రీడలు %ద% యువజన సేవలు మరియు పశుసంవర్ధక, పాడి అభివృద్ధి %ద% మత్స్య శాఖ మంత్రి వెంకటి శ్రీహరి, హెచ్సీఎ సీనియర్ అధికారులు, జిల్లా అధికారులు , క్రీడా రంగానికి చెందిన ప్రముఖులు పాల్గొన్నారు

# అత్యధిక సౌకర్యాలతో సబ్ డివిజన్ పోలీస్ కార్యాలయాన్ని నిర్మిస్తున్నాం

**పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి**








**పటాన్ చెరు, డిసెంబర్ 22, (పీపుల్స్ న్యూస్) :** నియోజకవర్గ కేంద్రమైన పటాన్చెరు పట్టణంలో ఆధునిక వసతులతో.. అత్యధిక సౌకర్యాలతో సబ్ డివిజన్ పోలీస్ కార్యాలయాన్ని నిర్మించబోతున్నట్లు పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. పటాన్చెరు డివిజన్ పరిధిలోని ఎక్సైజ్ ఆఫీస్ సమీపంలో 12 కోట్ల రూపాయల సి ఎస్ ఆర్ నిధులతో 44010 చదరపు అడుగుల విస్తీర్ణంలో నూతనంగా నిర్మించ తలపెట్టిన డిప్యూటీ సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ కార్యాలయం భవన నిర్మాణ పనులకు సోమవారం ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి శంకుస్థాపన చేశారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా ఆధునిక వసతులతో.. విశాలమైన గదులతో 44 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో సెల్లార్, జి ప్లస్ టు అంతస్తులతో కార్యాలయాన్ని నిర్మించబోతున్నట్లు తెలిపారు. జాతీయ రహదారి విస్తరణలో డీఎస్పీ కార్యాలయం భవనాన్ని పూర్తిగా తొలగిస్తున్న నేపథ్యంలో నూతన కార్యాలయాన్ని త్వరితిగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని వస్తామని తెలిపారు. నియోజకవర్గం పరిధిలో పాత పోలీసు స్టేషన్ భవనాల స్థానంలో నూతన భవనాలు నిర్మించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. నిరు పేద, కార్మికులు, మధ్యతరగతి ప్రజలు నివసించే పటాన్చెరు నియోజకవర్గంలో ప్రజలకు మెరుగైన శాంతిభద్రతలతో పాటు సత్వర న్యాయం అందించేలా కృషి చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్, మాజీ ఎంపీపీలు శ్రీశైలం యాదవ్, యాదగిరి యాదవ్, దేవానందం, మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు శంకర్ యాదవ్, సపాన దేవ్, గూడెం మధుసూదన్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, సీనియర్ నాయకులు వెంకట్ రెడ్డి, పాండు, నరసింహ రెడ్డి, శ్యామ్ రావు, అంతి రెడ్డి. నర్రా బిక్షపతి, బండి శంకర్, రామచందర్, పృథ్వీరాజ్, వెంకటేష్, కంకర శీనయ్య, ఎట్టయ్య, తదితరులు పాల్గొన్నారు

# మత్స్యకారుల ఆర్థిక అభ్యున్నతికి కృషి

**పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి**





**పటాన్ చెరు, డిసెంబర్ 22, (పీపుల్స్ న్యూస్ ) :** నియోజకవర్గంలో మత్స్యకారుల ఆర్థిక అభ్యున్నతి కోసం సంపూర్ణ సహకారం అందిస్తున్నామని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. సోమవారం పటాన్చెరు పట్టణంలోని సాకి చెరువు, తిమ్మక్క చెరువులలో మూడు లక్షల 50 వేల చేపపిల్లలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ అన్ని వర్గాల సంక్షేమం, ఆర్థిక అభ్యున్నతి లక్ష్యంగా కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. మత్స్యకారుల ఆర్థిక అభివృద్ధి కోసం ప్రభుత్వం అందిస్తున్న అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మత్స్యకార సహకార సంఘం జిల్లా అధ్యక్షులు గున్నాల నరసింహులు, జిల్లా మత్స్యశాఖ అధికారి మధుసూదన్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, గూడెం మధుసూదన్ రెడ్డి, మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నరసింహారెడ్డి, పృథ్వీరాజ్, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు ఎట్టయ్య, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి



**సైబరాబాద్, క్రైమ్ బ్యూరో, డిసెంబర్ 22, (పీపుల్స్ న్యూస్ ) :** రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందిన ఘటన బాలానగర్ పోలీస్ స్టేషన్ పరధిలో చోటు చేసుకుంది. బాలానగర్ సీఐ నర్సింహా రాజు తెలిపిన వివరాల ప్రకారం. బాలానగర్ డివిజన్ పరధిలోని బిజెర్ నగర్ ఏరియాలో నివాసముంటున్న బేతి చక్రపాణి (73), అనే వ్యక్తి వృత్తి పరంగా విశ్రాంతి ఉద్యోగి నివాసమంటూ జీవనం కొనసాగిస్తున్నాడు. ఈ నెల 9వ తేదీన పని నిమత్తం ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా రంగారెడ్డి నగర్ వద్ద ఓ కుక్క అడ్డురవడంతో వాహనం అదుపు తప్పి క్రింద పడడం జరిగింది. దీంతో అతడికి తీవ్ర గాయాలు కావడంతో ప్రథమ చికిత్స నిమిత్తం పల్స్ హాస్పిటల్ కు తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన చికిత్స కోసం మల్లారెడ్డి హాస్పిటల్ కు తరలించి చికిత్సను అందించారు. చికిత్స పొందుతూ ఆదివారం 21 డిసెంబర్ న మృతి చెందాడు. ఈ మేరకు బాలానగర్ పోలీస్ స్టేషన్‌లో చిన్న కుమారుడు బేతి శ్రీకాంత్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సీఐ నర్సింహా రాజు వివరించారు.

# జాతీయ రహదారి విస్తరణ పనుల్లో వేగం పెంచండి..

**శాఖల సమన్వయం లేకపోవడం మూలంగానే సమస్యలు.. పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**







**పటాన్ చెరు, డిసెంబర్ 22, (పీపుల్స్ న్యూస్ ) :** మదీనాగూడ నుండి సంగారెడ్డి చౌరస్తా వరకు చేపడుతున్న 65వ నంబర్ జాతీయ రహదారి విస్తరణ పనులు మందకొడిగా సాగుతున్నాయని.. శాఖల మధ్య సమన్వయం లేకపోవడం మూలంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి జాతీయ రహదారుల సంస్థ అధికారులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం పటాన్చెరు డివిజన్ పరిధిలోని ఆర్ అండ్ గెస్ట్ హౌస్ లో మెదక్ ఎంపీ రఘునందన్ రావు తో కలిసి ఎమ్మెల్యే జిఎంఆర్ జాతీయ రహదారుల సంస్థ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ.. బిహెచ్ఇఎల్ నుండి రుద్రారం వరకు జాతీయ రహదారి విస్తరణ పనులు మందకొడిగా సాగుతూ ఉండడం వల్ల నిత్యం రహదారిపై ప్రయాణించే లక్షలాదిమంది ప్రయాణికులు ట్రాఫిక్ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇస్నాపూర్, లక్డారం, రుద్రారం తదితర గ్రామాల పరిధిలో మంచినీటిని సరఫరా చేసే పైపులైన్లు ధ్వంసం కావడం మూలంగా కాలనీలకు మంచినీటి సరఫరా నిలిచి, తాగునీటి కొరత ఏర్పడుతోందని.. ప్రజలు తిరగబడే పరిస్థితులు ఉత్పన్నమవుతున్నాయని అసహనం వ్యక్తం చేశారు.. ఈ అంశంపై పలు సందర్భాల్లో అధికారుల దృష్టికి తీసుకొని వచ్చినప్పటికిని స్పందన లేకపోవడం పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయం లేకపోవడమే ఇందుకు కారణమఅని పేర్కొన్నారు. వర్షపు నీటిని తరలించేందుకు సర్వీస్ రోడ్డు పై నిర్మిస్తున్న కాలువల నిర్మాణాల్లో నాణ్యత లేకపోవడం మూలంగా ప్రారంభానికి ముందే కూలిపోతున్నాయని తెలిపారు. విస్తరణ పనుల్లో వేగం పెంచకపోతే రాబోయే రోజుల్లో మరిన్ని ఇబ్బందులు తలితే పరిస్థితులు ఉత్పన్నమవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. మరో నెల రోజుల్లో తిరిగి సమావేశమై పూర్తిస్థాయిలో నివేదికలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో స్థానిక కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, జాతీయ రహదారుల సంస్థ డి ఈ రామకృష్ణ, ట్రాఫిక్ సిఐ లాలు నాయక్, విద్యుత్ శాఖ డిఈ భాస్కర్, వివిధ శాఖల అధికారులు, సీనియర్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# మావోయిస్టులకు అనుకూలంగా వ్యాఖ్యలు గాదె ఇన్నయ్యను అరెస్టు చేసిన ఎన్ఐఏ

హైదరాబాద్ : పీపుల్స్‌వార్ మాజీ నేత, సామాజిక కార్యకర్త, భారత్ బచావో ప్రధాన కార్యదర్శి, గాదె ఇన్నయ్య ఎలియాస్ ఇన్నారెడ్డి(64)ని ఎన్ఐఏ పోలీసులు ఆదివారం అరెస్ట్ చేశారు. మావోయిస్టు విప్లవాన్ని కొనసాగించేలా ప్రేరేపిస్తున్నారనే ఆరోపణలతో హైదరాబాద్ ఎన్ఐఏలో ఆయనపై బీఎన్ఎస్ (భారత న్యాయ సంహిత 152 సెక్షన్, యూఏ(పీ)యాక్ట్(ఉపా చట్టం) 1967 సెక్షన్లు 13, 39 కింద నమోదు చేసిన కేసులో అరెస్ట్ చేసినట్లుగా ప్రకటించారు. హైదరాబాద్ ఎన్ఐఏ(జాతీయ దర్యాప్తు సంస్థ) డీఎస్పీ కాకి రాహుల్‌తేజ నేతృత్వంలో 20 మందితో కూడిన బృందం ఆదివారం ఉదయం 9 గంటల సమయంలో జనగామ జిల్లా జఫర్‌గఢ్ మండలం రేగడితండా గ్రామశివారులోని టీబీ తండాలో ఇన్నయ్య దంపతులు నిర్వహిస్తున్నటువంటి 'మా ఇల్లు ప్రజాదరణ అనాథాశ్రమానికి చేరుకుంది. దీంతో అక్కడ ఉన్న సిబ్బంది ప్రశ్నించగా తాము పోలీసులమని ఇన్నయ్యతో మాట్లాడాలని చెప్పారు. అక్కడే ఉన్న గాదె ఇన్నయ్యను అదుపులోకి తీసుకుని ఆయన వద్ద ఉన్న మూడు మొబైల్? ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. 14 రోజుల రిమాండ్ : ఎన్ఐఏ పోలీసులు దాదాపు రెండు గంటలపాటు ఆశ్రమంలో సోదాలు చేయడంతోపాటు ఇన్నయ్యను విచారించారు. అనంతరం ఆయనను అరెస్ట్ చేస్తున్నట్లుగా ప్రకటించి మెమోను ఆయన భార్యకు అందించారు. హైదరాబాద్‌లోని ఎన్ఐఏ కేసుల స్పెషల్? కోర్టులో హాజరుపరచగా ఇన్నయ్యకు 14 రోజుల రిమాండ్ విధించడంతో చంచల్‌గూడ జైలుకు తరలించారు. కాగా ఈ అరెస్ట్‌ను సీపీఐఎంఎల్ మాస్‌లైన్ పార్టీ




తెలంగాణ కార్యదర్శి పోటు రంగారావు, పూర్వ విప్లవ విద్యార్థుల వేదిక కన్వీనర్ సాంబమూర్తి వేర్వేరు ప్రకటనల్లో ఖండించారు. వికల్పది బూటకపు ఎన్‌కౌంటర్ అని వారు అనుమానం వ్యక్తం చేసినందుకు ఉపా చట్టం కింద అరెస్ట్ చేయడం అప్రజాస్వామికమని వివరించారు. వికల్ప్ అంత్యక్రియల సభలో ప్రసంగం నేపథ్యం : ఇన్నయ్య గతంలో పీపుల్స్‌వార్‌లో దాదాపు 20 సంవత్సరాల పాటు క్రియాశీలకంగా పనిచేసి జనజీవన స్రవంతిలో కలిశారు. తెలంగాణ ఉద్యమ సమయంలో తెరాసలో క్రియాశీలపాత్ర పోషించి అనంతరం విభేదాలతో పార్టీ నుంచి వైదొలిగారు. ప్రస్తుతం రేగడితండా శివారులో ఓ అనాథాశ్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఇటీవలే ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో మృతిచెందిన మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు కట్ట రాంచంద్రారెడ్డి ఎలియాస్ వికల్ప్ అంత్యక్రియల్ని ఆయన స్వగ్రామమైన సిద్దిపేట జిల్లా కొహెడ మండలంలోని తీగలకుంటపల్లిలో నిర్వహించారు. అంత్యక్రియల అనంతరం నిర్వహించిన సభలో ఇన్నయ్య ప్రసంగించారు. అది ఓ యూట్యూబ్ ఛానెల్‌లో ప్రసారమైంది. దీంతో మావోయిస్టు పార్టీకి మద్దతు ఇవ్వడాన్ని ప్రోత్సహించారని, మావోల కార్యకలాపాల్ని ముందుకు తీసుకెళ్లే ఉద్దేశంతో ఉన్నారని చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడేవిధంగా, విప్లవాన్ని కొనసాగించేలా అక్కడి సమూహాన్ని ప్రేరేపించారంటూ జాతీయ దర్యాప్తు సంస్థ పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసు దర్యాప్తులో భాగంగానే ఆదివారం ఆయన్ని అరెస్ట్ చేసినట్లుగా తెలిసింది. ఎన్ఐఏ న్యాయస్థానం వద్ద ఇన్నయ్య భార్య పుష్ప మీడియాతో మాటాడుతూ "సంతాపసభలో మాట్లాడినందుకు అరెస్ట్ చేశారు. మాటాడటమే తప్పు అంటే ఎలా? ఆశ్రమం నిర్వహణ మా ఇద్దరిపైనే ఆధారపడింది. తొందరంగా విడుదల చేయాలని కోరుతున్నాం" అని కోరారు. "ఓ యూట్యూబ్ ఛానెల్‌లో మావోయిస్టు పార్టీకి మద్ధతు తెలుపుతున్నట్లు, మావోయిజాన్ని ప్రోత్సహిస్తున్నట్లుగా గాదె ఇన్నయ్య మాట్లాడిన వీడియో ప్రకారం మేము అరెస్టు చేస్తున్నామని అధికారులు చెప్పారు. ఆ ఇంటర్వ్యూ ఇచ్చి రెండు మూడు నెలలైంది. ఈ రోజు ఆదివారం కావడంతో కోర్టు ఉండదనే కారణంతోనే అరెస్టు చేశారు. సుమారు నలబై యాబై మంది పదికార్లలో వచ్చి అతడు పారిపోతాడేమోనని చుట్టూ పెట్టారు. ప్రజల మనిషి ఎటూ పోడూ. తల్లిలాంటి పార్టీపైన ఎంతో కొంత ప్రేమ ఉంటుందే తప్ప అతడు ఎటూపోడు"

# బుక్‌ఫెయిర్ సొసైటీ అక్రమాలు వెలుగులోకి నిజమెంత



హైదరాబాద్, డిసెంబర్ 22: కొన్ని పుస్తకాలు రుచి చూడాలి. మరికొన్నింటిని మింగాలి. ఇంకొన్నింటిని నమిలి జీర్ణం చేసుకోవాలి' అంటారు ఓ ప్రపంచ ప్రఖ్యాత తత్వవేత్త. దీన్ని అక్షరాలా హైదరాబాద్ బుక్‌ఫెయిర్ సొసైటీ పాత కార్యవర్గం నిజం చేశారా? అంటే అవుననే అంటున్నారు కొత్తకార్యవర్గ సభ్యులు. కాకపోతే పుస్తకాల సారాన్ని జీర్ణంచేసుకోవడం కాదు. పుస్తకాల పండుగను అడ్డుపెట్టుకొని 2014 నుంచి 2022 వరకు బాధ్యతలు నిర్వర్తించిన అధ్యక్షుడు జూలూరు గౌరీశంకర్, కార్యదర్శి కోయ చంద్రమోహన్, కోశాధికారి రాజేశ్వర రావు... ఆర్థిక అవకతవకలకు పాల్పడ్డారంటూ ప్రస్తుత కార్యవర్గ సభ్యులు ఆరోపిస్తున్నారు. వారు బాధ్యతలు నిర్వర్తించిన పదేళ్లకు సంబంధించిన ఆర్థికలావాదేవీల తాలూకా రసీదులు, మినిట్ పుస్తకాలు, ఓచర్లు, బ్యాంకు స్టేట్మెంట్‌కు సంబంధించి ఒక్క కాగితం కూడా తమకు అప్పగించలేదని ప్రస్తుత అధ్యక్షుడు, కవి యాకూబ్ చెప్పారు. (ఆదివారం) బుక్‌ఫెయిర్ సొసైటీ ప్రత్యేకంగా నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... జావాబుదారీగా లేని కారణంగానే కోయ చంద్రమోహన్‌కు చెందిన తెలంగాణ పబ్లికేషన్ స్టాల్ నిరాకరించామని స్పష్టం చేశారు. అదీ ముందస్తుగా నాలుగు సార్లు లేఖలు పంపించినా అవతలి వారి నుంచి స్పందన రాకపోవడంతో సర్వసభ్య కమిటీ సమష్టి నిర్ణయంతో చర్యలు తీసుకున్నామని తెలిపారు. అతని చిత్తశుద్ధి లేమిని తెలంగాణ అస్తిత్వానికి ముడిపెట్టడం సమంజసం కాదని ఆక్షేపించారు. ఇప్పటికైనా తాము అడిగిన వాటిని వారంలోగా అందిస్తానని లేఖరాసిస్తే, తెలంగాణ పబ్లికేషన్స్‌కు స్టాల్ కేటాయిస్తామని ప్రకటించారు.

# ఘోర రోడ్డు ప్రమాదం ముగ్గురు మృతి



మంచిర్యాల, డిసెంబర్ 22: రోడ్డు ప్రమాదాలు రోజు రోజుకు పెరిగిపోతూనే ఉన్నాయి. అధిక వేగం, నిర్లక్ష్యమైన డ్రైవింగ్ కారణంగా రోడ్డు ప్రమాదాలు జరిగి అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నారు. ఇంటి నుంచి బయటకు వెళ్లిన వారు తిరిగి వచ్చే వరకు నమ్మకం లేకుండాపోతున్న పరిస్థితి. అసలు ప్రమాదం ఎక్కడి నుంచి వస్తుందో తెలియడం లేదు. పెద్ద ప్రమాదాలు జరిగి ప్రాణాలతో బయటపడి మృత్యుంజయు లుగా ఉన్న వారు ఎందరో ఉండగా.. చిన్న ప్రమాదాలకు ప్రాణాలు కోల్పోయిన వారు ఉన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రభుత్వాలు ఎన్ని చర్యలు చేపట్టినా కూడా ఎక్కడో చోట ప్రమాదాలు జరిగి అనేక మంది మరణిస్తున్నారు. తాజాగా తెలంగాణ జిల్లా మంచిర్యాలలో జరిగిన రోడ్డు ప్రమాదం తీవ్ర విషాదాన్ని నింపింది. వివరాల్లోకి వెళితే. జిల్లాలోని ఇందారం క్రాస్ రోడ్డు వద్ద (సోమవారం) ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఆగి ఉన్న బొలెరోను వేగంగా దూసుకొచ్చిన లారీ బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందారు. వరి నాట్లు వేసేందుకు మహారాష్ట్ర నుంచి కరీంనగర్ జిల్లాకు 23 మంది కూలీలు బొలెరోలు వెళ్తున్నారు. ఈ క్రమంలో ఇందారం క్రాస్ వద్ద బొలెరో వాహనం కొద్దిసేపు ఆగింది. ఇంతలో అనుకోని ప్రమాదం వారిని వెంటాడింది. ఓ లారీ అతి వేగంగా దూసుకొచ్చి బొలెరోను ఢీకొట్టింది. దీంతో ముగ్గురు ప్రాణాలు కోల్పోగా.. పలువురు తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందిన వెంటనే పోలీసులు అక్కడకు చేరుకుని క్షతగాత్రులను జిల్లా ఆస్పత్రికి తరలించారు. మృతి చెందిన వారిని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఈ ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# మహిమాన్వితుడైన ఏసుక్రీస్తు బోధనలు అనుసరినీయం









## పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి

**పటాన్ చెరు, డిసెంబర్ 22, (పీపుల్స్ న్యూస్ ) :** మహిమాన్వితుడైన ఏసుక్రీస్తు బోధనలు అనుసరినీయమని పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం పటాన్చెరు డివిజన్ పరిధిలోని అంబేద్కర్ భవన్ లో పటాన్చెరు డివిజన్ పాస్టర్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సెమీ క్రిస్మస్ వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తమ మతాన్ని ప్రేమించుకుంటూ ఎదుటి మతాన్ని గౌరవించాలని విజ్ఞప్తి చేశారు. నియోజకవర్గ పరిధిలోని క్రిస్టియన్ల సంక్షేమానికి ఎల్లప్పుడూ కట్టుబడి ఉన్నామని తెలిపారు. సొంత నిధులతో 30 కి పైగా చర్చిలు సైతం నిర్మించడం జరిగిందని గుర్తు చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలలో తగు ప్రాధాన్యత కల్పిస్తున్నామని పేర్కొన్నారు. అనంతరం పాస్టర్ల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే జిఎంఆర్ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, పాస్టర్ భాస్కర్ రావు, పాస్టర్లు పాల్గొన్నారు

# రాచకొండ పరిధిలో ఈ ఏడాది పెరిగిన నేరాల సంఖ్య



రాచకొండ పరిధిలో ఈ ఏడాది నేరాల సంఖ్య పెరిగింది. గత ఏడాదితో పోలిస్తే 4,414 కేసులు నమోదయ్యాయని సీపీ సుధీర్‌బాబు వెల్లడించారు. ఈ మేరకు సోమవారం 2025 క్రైమ్ వార్షిక నివేదికను విడుదల చేశారు. గత ఏడాది 28, 626 కేసులు నమోదు కాగా, 2025లో 33,040 కేసులు నమోదు అయ్యాయని వివరించారు. కిడ్నాప్ కేసులు 579 నమోదు కాగా, ఫోక్సో కేసులు 1,224 నమోదయ్యినట్టు తెలిపారు. మర్డర్ ఫర్ గెయిన్ కేసులు 3,దోపిడీ ( 3, దొంగతనాలు 67, ఇళ్లలో చోరీ 589 , వాహనాల చోరీలు 876 , సాధారణ చోరీలు 1, 161 ,హత్యలు 73 , అత్యాచారాలు 330 , వరకట్నం చావులు 12 ,గ ృహ హింస 782 కేసులు నమోదైనట్లు చెప్పారు. ఈఏడాది 20 కోట్లు విలువైన డ్రగ్స్ స్వాధీనం స్వాధీనం చేసుకుని 668 మంది నిందితులను అరెస్ట్ చేశామని పేర్కొన్నారు. ఇందులో 256 డ్రగ్స్ కేసులు నమోదు చేశామని, ఇందులో 2,090 కిలోల గంజాయి, 35 కిలోల గంజాయి చాక్లెట్లు, 34 కేజీల హ్యాశిష్ ఆయిల్ , 216 గ్రాముల ఎండీఎంఏ , 10 కిలోల ఓపీఎం, 242 గ్రాముల హెరాయిన్ , 35 కిలోల గసగసాల సామగ్రి సీజ్ చేసినట్లు వివరించారు.

# కేసీఆర్‌ది అంతా నటనే: మంత్రి జూపల్లి కృష్ణారావు



హైదరాబాద్, డిసెంబర్ 22: బీఆర్ఎస్ బలహీనమైందని కేసీఆర్‌కు అర్థమైందని.. పార్టీని కాపాడుకోవడానికే మాజీ సీఎం బయటకు వచ్చారని మంత్రి జూపల్లి క ృషా?రావు వ్యాఖ్యలు చేశారు. సోమవారం నాడు మాట్లాడుతూ... కొడుకు, అల్లుడు వల్ల పార్టీ దిగజారుతోందని కేసీఆర్ భావించారని తెలిపారు. పాలమూరు ప్రాజెక్టులను కాంగ్రెస్ పట్టించుకోవడం లేదనేది అబద్ధమన్నారు. కేసీఆర్ ముందు చేసే పని వెనక, వెనక చేసే పని ముందు చేశారని విమర్శించారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు ఇరిగేషన్ కోసం కాదు తాగునీటి కోసమే అని.. సుప్రీం కోర్టులో కేసీఆర్ ప్రభుత్వం చెప్పిందని గుర్తుచేశారు. కేసీఆర్ నీళ్ల విషయంలో అనేక తప్పిదాలు చేశారని మండిపడ్డారు. తెలంగాణ నీటి హక్కులను వాడుకోవడంలో కేసీఆర్ విఫలమయ్యారన్నారు. బీజేపీ ప్రతి అడుగులో బీఆర్ఎస్ తోడుగా ఉందని ఆరోపించారు. జగన్ దగ్గరకు వెళ్ళి రాయలసీమను రతనాల సీమగా చేస్తానని కేసీఆర్ అన్నారని.. నీటి హక్కులను సాధించకపోవడంలో వైఫల్యం కేసీఆర్ దే అని వ్యాఖ్యలు చేశారు. పాలమూరు ప్రాజెక్టులపై ప్రేమ ఉన్నట్టు కేసీఆర్ నటిస్తున్నారని మంత్రి విమర్శలు గుప్పించారు. యూరియాపై కేసీఆర్ చేసిన వ్యాఖ్యలపై మంత్రి స్పందిస్తూ.. యూరియా కొరతకు కేంద్రమే కారణమన్నా రు. సప్లయ్ లేనప్పుడు డిమాండ్ ఎక్కువ అవుతుందని తెలిపారు. ఉన్న యూరియాను సక్రమంగా ఇవ్వాలనుకోవడం తమ తప్పా అని ప్రశ్నించారు. రైతులు లైన్లో ఉండడం చూడలేకనే ప్రత్యా మ్నాయ వ్యవస్థ తెస్తున్నామన్నారు. రామగుండం ఎరువుల ఫ్యాక్ట రీ ఎందుకుతెరిపించలే దనిమంత్రిజూపల్లికృష్ణారావు ప్రశ్నించారు.

# న్నికలప్పుడే రాజకీయాలు మిగతా టైమ్‌లో ఐక్యతతో అభివృద్ధి చేసుకోవాలి



సూర్యాపేట : తెలంగాణ గ్రామపంచాయతీలు యావత్ దేశానికే ఆదర్శమని మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి తెలిపారు. ఆ ఘనత ముమ్మాటికీ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ దే అని అన్నారు. గత ఉమ్మడి పాలనలో ఏమాత్రం అభివృద్ధికి నోచుకోని గ్రామాలు.. పోరాడి సాధించుకున్న తెలంగాణలో అన్ని గ్రామాల రూప రేఖలు మార్చుకున్నామని గుర్తుచేశారు. సూర్యాపేట నియోజకవర్గంలోని ఆత్మకూర్ (ఎస్) మండలం నెమ్మికల్ గ్రామ సర్పంచ్ ప్రమాణస్వీకారం వేడుకకు జగదీశ్‌రెడ్డి హాజరయ్యారు. ప్రమాణ స్వీకారం అనంతరం నూతన సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు మెంబర్లను సత్కరించారు. ఈ సందర్భంగా జగదీశ్ రెడ్డి మాట్లాడుతూ.. కేసీఆర్ హయాంలో పదేండ్లు ఎనలేని అభివృద్ధి సాధించుకున్నామని తెలిపారు. దేశంలోనే అభివృద్ధి చెందిన గ్రామాల్లో మొదటి పది తెలంగాణ గ్రామాలే ఉన్నాయని.. మొదటి 20 గ్రామాల వారీగా చూసిన 19 స్థానాలను తెలంగాణ గ్రామాలే కైవసం చేసుకున్నాయని పేర్కొన్నారు. అంతటి ఘన చరిత్ర కేసీఆర్ పాలనకే సాధ్యమైందని పేర్కొన్నారు. పల్లె ప్రకృతి వనాలతో పచ్చదనం పెంచుకున్నామని.. వాటి సంరక్షణకై ప్రతి గ్రామంలో వాటర్ ట్యాంకర్ ఏర్పాటు చేసుకున్నామని జగదీశ్ రెడ్డి తెలిపారు. మిషన్ భగీరథ ట్యాంకుల ద్వారా మంచినీటి సమస్య తీర్చామని, గ్రామానికో ట్రాక్టర్, వైకుంఠధామాలు, రోడ్లు ఇలా గ్రామానికి కావలసిన సౌకర్యాలు అన్ని పూర్తి చేసుకున్నామని పేర్కొన్నారు. ఇన్ని సౌకర్యాలు ఉన్న గ్రామాలు దేశంలోనే మరెక్కడా లేవని.. అందుకే మన తెలంగాణ గ్రామాలు అభివృద్ధిలో నెంబర్ వన్ గా నిలిచాయని స్పష్టం చేశారు. ఎన్నికలప్పుడే రాజకీయాలు తప్ప.. గ్రామాలను ఐక్యతతో అభివృద్ధి చేసుకుందామని జగదీశ్ రెడ్డి సూచించారు. ఇదే కేసీఆర్ నేర్పిన అభివృద్ధి మంత్రం.. ఈ మార్గంలోనే అభివృద్ధి సాధ్యమని స్పష్టం చేశారు. అంతా ఐక్యతతో కలిసి గ్రామాలను మరింత అభివృద్ధి పథంలో నడపాలని పిలుపునిచ్చారు.

# నూతన పాలకవర్గం గ్రామాభివృద్ధికి పాటుపడాలి



మునుగోడు, డిసెంబర్ 22 : మునుగోడు మేజర్ గ్రామ పంచాయతీ పాలకవర్గం ప్రమాణ స్వీకార కార్యక్రమం సోమవారం వైభవంగా జరిగింది. సర్పంచ్ పాలకూరి రమాదేవి నరసింహ గౌడ్ పాలకవర్గంతో కలిసి ప్రాచీన శివరామ ఆలయంలో పూజలు నిర్వహించి, చౌరస్తాలోని డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రమాణస్వీకార కార్యక్రమంలో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, నల్లగొండ జిల్లా డిసిసి అధ్యక్షుడు పున్న కైలాష్ నేత, మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకటరెడ్డి, డిసిసిబి మాజీ చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు నారబోయిన రవి పాల్గొని సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ.. కేటాయించి అభివ ృద్ధికి పాటుపడాలని కోరారు. ఎన్నికల్లో గెలుపోటములు సహజమని, ప్రజల మధ్యలో ఉండి ప్రజా సమస్యలను పాలకవర్గం ద ృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకోవాలని సూచించారు. గ్రామ పంచాయతీ అభివ ృద్ధికి ప్రభుత్వం తరుపున సహకారం అందిస్తామని చెప్పారు. సర్పంచ్ పాలకూరి రమాదేవి నరసింహ గౌడ్ మాట్లాడుతూ గ్రామ అభివ ృద్ధే ప్రధాన లక్ష్యంగా అందరిని కలుపుకుని మునుగోడు గ్రామ పంచాయతీని ఆదర్శ గ్రామంగా తీర్చి దిద్దుతామని తెలిపారు. ప్రత్యేక అధికారి, మునుగోడు సూపరింటెండెంట్ భాస్కర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సెక్రటరీ రాజశేఖర్ రెడ్డి, పాల్వాయి చెన్నారెడ్డి, పాల్వాయి గోవర్ధన్ రెడ్డి, వివిధ శాఖల , మాజీ ప్రజా ప్రతినిధులు, యువత, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# డిజిపి కార్యాలయంలో మాజీ కేంద్ర మంత్రి వెంకటస్వామికి ఘన నివాళులు



**హైదరాబాద్, క్రైమ్ బ్యూరో, డిసెంబర్ 22, (పీపుల్స్ న్యూస్ ) :** మాజీ కేంద్ర మంత్రి దివంగత జి. వెంకటస్వామి వర్ధంతిని పురస్కరించుకుని సోమవారం డిజిపి కార్యాలయంలో ఆయనకు ఘన నివాళులర్పించారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో భాగంగా ఇన్చార్జ్ డిజిపి మహేష్ ఎం. భగవత్ పాల్గొని వెంకటస్వామి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. అనంతరం బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి ఆయన చేసిన కృషిని స్మరించుకుంటూ ఈ నివాళులు అర్పించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా అధికారిక లాంఛనాలతో ఈ కార్యక్రమాలు జరిగాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐజి రమణ కుమార్ తో పాటు డిజిపి కార్యాలయ పోలీస్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సవాళ్లు ఎవరి ప్రయోజనాల కోసం !




రాష్ట్రం విభజన జరిగి 12 ఏళ్ల కావస్తోంది. అంటే పుష్కరకాలం గడిచింది. ఇరు తెలుగు రాష్ట్రాల్లో సాధించింది సున్నా. ఓ రకంగా చెప్పాలంటే విభజన వల్ల రాజకీయ పార్టీలు, కొందరు నేతలు బాగుపడ్డారు తప్ప ప్రజలు ఏ విషయంలోనూ బాగుపడలేదు. వారికి ఎలాంటి ఉపయోగం కలగలేదు. అయినా రాష్ట్రాలను బాగు చేయకుండా ప్రజలను మభ్యపెడుతూ సవాళ్లు విసురుకుంటూ..జనాలను మోసం చేస్తున్నారు. అక్కడ చంద్రబాబు, జగన్ సవాళ్లు, ఇక్కడ కెసిఆర్ బృందం, రేవంత్ బృందం పరస్పర సవాళ్లతో కాలం గడుపుతున్నారు. తామంతా మంచే చేశామని, పాలన బ్రహ్మాండంగా చేసామని ఇరు రాష్ట్రాల సిఎంలు, సిఎంలుగా పనిచేసిన వారు చెప్పుకుంటున్నారు. మధ్యలో రాండి చర్చిద్దాం..అంటూ సవాళ్లు విసురుకుంటున్నారు. ఉచిత పథకాలతో ప్రజలను బురిడీ కొట్టించడం తప్ప వీరు చేసిన పాలనలో గొప్పతనం ఏదీ లేదు. పైగా రెండు రాష్ట్రాలు అప్పుల్లో కూరుకుపోయాయి. ఉమ్మడి ఎపికన్నా విడిపోయాక రెండు తెలుగు రాష్ట్రాలు దగపడ్డాయి. ఇకపోతే తాజాగా కెసిఆర్ మరోమారు మీడియా ముందుకు రావడం, నదీజలాలపై మాట్లాడడం, సర్కార్‌కు సవాల్ విసరడంతో ఇప్పుడు మరోమారు తెలంగాణలో సవాళ్ల పర్వ నడుస్తోంది. కృష్ణా జలాల విషయంలో ఉమ్మడి రాష్ట్రంలో కంటే కేసీఆర్ పదేళ్ల పాలనలోనే తెలంగాణకు ఎక్కువ అన్యాయం జరిగిందన్న కాంగ్రెస్ ప్రభుత్వ వాదనగా ఉంది.. కృష్ణా జలాల్లో ఏపీకి 511 టీఎంసీలు (64 శాతం),తెలంగాణకు 299 టీఎంసీలు (36 శాతం) చాలని సంతకం పెట్టింది కేసీఆరే అని, ఆ సంతకంతో మహబూబ్‌నగర్, రంగారెడ్డి, ఖమ్మం జిల్లాలకు మరణ శాసనం రాసిందీ ఆయనే అని రేవంత్ సర్కార్ విమర్శిస్తోంది. ఆ పాపానికి ప్రజలకు కేసీఆర్ క్షమాపణ చెప్పాలి. ఉమ్మడి రాష్ట్రం కంటే కేసీఆర్ సీఎంగా ఉన్న పదేళ్లలోనే తెలంగాణకు నీటి విషయంలో ఎక్కువ నష్టం జరిగింది. కాంగ్రెస్ హయాంలో ప్రారంభ మైన భీమా, నెట్టెంపాడు, కోయిల్‌సాగర్, కల్వకుర్తి, పాలమూరు–రంగారెడ్డి, డిండి, ఎస్‌ఎల్‌బీసీ, సీతారామసాగర్, కొడంగల్–నారాయణపేట ఎత్తిపోతల పథకం... ఇలా కృష్ణా నదిపై ఉన్న ఒక్క ప్రాజెక్టును కూడా పదేళ్లలో పూర్తిచేయలేకపోయారని విమర్శలు అందుకున్నారు. అసలు కృష్ణా, గోదావరి జలాల విషయంలో ఇప్పటివరకు ఎప్పుడేం జరిగింది ఎవరేం చేశారు అని చర్చించేందుకు జనవరి రెండో తేదీ నుంచి అసెంబ్లీ సమావేశాలు పెడతామని, కేసీఆర్ రావాలి. చర్చలో పాల్గొనాలి. ఒకరోజు కృష్ణా జలాల మీద, మరో రోజు గోదావరి జలాలపై చర్చిద్దాం అని కూడా కరేవంత్ అంటున్నారు. తెలంగాణకు ద్రోహం చేసిందే కేసీఆర్ అని... అసెంబ్లీకి వస్తే ఆ ద్రోహిని నిలదీస్తామని కూడా సవాల్ విసిరారు. అంతేగాకుండా కేసీఆర్ క్రియాశీల రాజకీయాల్లో లేరని, సభకు వచ్చి చర్చిస్తేనే ఉన్నట్లని వ్యాఖ్యానించారు. రోడ్డు మీద కాదు... అసెంబ్లీలో నీళు –నిజాలపై చర్చిద్దామని సూచించారు. ఇక కెసిఆర్ వ్యవహార శైలి మరోలా ఉంది. కృష్ణాజలాలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దొంగాటను, రెండేండ్ల కాంగ్రెస్ పాలనా వైఫల్యాలను కేసీఆర్ ఏకరువు పెట్టారు. పాలమూరు, రంగారెడ్డి, నల్లగొండ జిల్లాల ప్రజల జీవన్మరణ సమస్య అన్నారు.ప్రజలను ఏమార్చినంత సులువుగా పాలన చేయడం చేతిగాని విఫల నేత అని పరోక్షంగా రేవంత్‌పై విరుచుకుపడ్డారు. ఇంతకాలం నోరు తెరిస్తే చావు శకునాలు, నెత్తుటి కూతలు కూసిన బేతాళ మాటలను కేసీఆర్ తన ప్రసంగంలో ప్రస్తావించారు. రాష్ట్రానికి జరుగుతున్న అన్యాయాలపై రెండేండ్ల నుంచి నేను మౌనం పాటించి చూసుకుంటూ వస్తున్నట్లు వెల్లడించారు. తప్పని పరిస్థితుల్లో ఇప్పుడు నేను బయలుదేరాను. ప్రజల మధ్యలో అటు కేంద్రాన్ని ఎక్స్‌పోజ్ చేస్తం. ఇటు రాష్ట్ర ప్రభుత్వాన్ని కచ్చితంగా ఎండగడుతం. చాలా పెద్ద ప్రజా ఉద్యమానికి శ్రీకారం చుడుతం అని ప్రకటించారు. పాలమూరు, రంగారెడ్డి, నల్లగొండ జిల్లాల్లో గ్రామగ్రామాన సభలు పెడుతం. ప్రజా ఉద్యమాలు చేస్తం. పెద్ద బహిరంగ సభలు పెడుతం. బహిరంగ సభలకు నేను స్వయంగా అటెండ్ అవుతున్నా. ప్రజాక్షేత్రంలో ఈ ప్రభుత్వ నిష్క్రియా పరత్వాన్ని ఎండగడుతం అని కేసీఆర్ ప్రకటించారు.మా హయాంలో ఈ రాష్ట్రం ఒక పద్ధతి ప్రకారం ముందుకు నడిచింది. సంక్షేమం, అభివృద్ధి, పారిశ్రామికం, ఐటీ రంగం, క్రైమ్ తగ్గింపు, లాండ్ అండ్ ఆర్డర్ నిర్వహణలో మంచి పద్ధతిలో ముందుకు పోయింది. ఇప్పుడు మానభంగాలు, నడి రోడ్డుపై హత్యలు జరుగుతున్నా అడిగే దిక్కులేదు. అప్పుడు పీస్ ఫుల్ స్టేట్ ఉండె.. ఇప్పుడవన్నీ మాయమై నయని అన్నారు. యూరియా సప్లయ్ చేసే తెలివి లేదా వీళ్లకు మా గవర్నమెంట్ ఉన్నప్పుడు రైతులు ఆటోకు డబ్బులిచ్చి పది బస్తాలు తెచ్చియ్యి బాబూ అంటే.. తెచ్చి ఎకడో పొలంకాడ పడేస్తుండె. ఇవ్వాల రైతులు రోజుల తరబడి లైన్లలో చెప్పులు పెడుతున్నరు. రాష్ట్రం ఏర్పడక ముందు చెప్పుల లైన్లు ఉండె. బీఆర్ఎస్ ఉన్నన్ని రోజులు చెప్పుల లైన్లు మాయమైనయ్. కాంగ్రెస్ రాగానే మళ్లీ చెప్పుల లైన్లు స్టార్ట్ అయినయ్ అంటూ విమర్శలు సంధించారు. ఎంతసేపు రియల్ ఎస్టేట్ దందా తప్ప పాలమూరుకు రెండేండ్ల నుంచి రూపాయి పెట్టలేదు. తట్టెడు మట్టి తీయలేదు. వెనుక ఎవరి ఒత్తిడి ఉన్నది ఎవరి ప్రయోజనాలు కోరుతున్నట్టు అని నిలదీసారు. 10 టీఎంసీలకు మా గవర్నమెంట్ ప్రాజెక్టు కోసం డీపీఆర్ పంపింది. ఇప్పుడేమో ఆ డీపీఆర్ తిప్పి పంపించిండ్రు.. రాష్ట్ర ప్రయోజనాలు కాపాడటం చేతకాకపోతే, రాష్ట్రానికి వస్తున్న నీళ్లను కూడా కాపాడే పరిస్థితి లేకపోతే.. ఇదేం దద్దమ్మ ప్రభుత్వం కేంద్రం మొత్తం డీపీఆర్ పంపిస్తే ప్రాజెక్టుని ఆగం చేసే పరిస్థితి వస్తే.. వీళ్ల నుంచి సప్పుడులేదంటూ కెసిఆర్ తనదైన శైలిలో విరుచుకు పడ్డారు. మొత్తానికి ఇప్పుడు పరస్పర సవాళ్లు తప్ప పాలనపై ఎలాంటి సూచనలు లేవు. మధ్యలో ప్రజలు ఆగమవుతున్నారు. రాష్ట్రం అప్పులపాలు అవుతోంది. ఇదంతా నాయకత్వ లోపంగానే చూడాలి. ఇందులో గతంలో పాలించిన, ఇప్పుడు పాలిస్తున్న వారే బాధ్యులు. అప్పుల గురించి చర్చించాలి. నీటి వాటాలపైనా చర్చించాలి. అయితే మేధావుల సమక్షంలో అసెంబ్లీ బయట చర్చిస్తే మంచింది.

# రన్‌వైపై నేలపై కూర్చుని పరీక్ష



## ఒడిషా ఘటనపై సోషల్ మీడియాలో వైరల్

**భువనేశ్వర్,డిసెంబర్22:** ప్రభుత్వ ఉద్యోగం కోసం వేలాది మంది అభ్యర్థులు ఎయిర్‌పోర్ట్ రన్‌వైపై నేలపై కూర్చుని పరీక్ష రాశారు. రన్‌వేపై పరీక్షా అని ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదు. ఇటీవల ఒడిశాలో జరిగిన ఈ ఘటన సోషల్‌మీడియాలో వైరల్‌గా మారింది. హోంగార్డు ఉద్యోగం కోసం అభ్యర్థులకు పరీక్ష రాసేందుకు ఒడిశా ప్రభుత్వం సంబల్‌పూర్ జిల్లాలోని జమర్‌పాలి రన్‌వేను కేటాయించారు. డెస్కులు, మ్యాట్‌లు వంటి కనీస సౌకర్యాలు లేకుండా 8,000మందికి పైగా అభ్యర్థులు రన్‌వేపై కూర్చుని పరీక్ష రాశారు. అభ్యర్థులను పర్యవేక్షించేందుకు డ్రోన్‌లను వినియోగించడం గమనార్హం.వివరాల ప్రకారం.. సబల్‌పూర్ జిల్లాలోని 24 పోలీస్‌స్టేషన్‌లలో హోంగార్డు పోస్టులను భర్తీ చేసేందుకు నోటిఫికేషన్ విడుదలైంది. ఈ పోస్టులకు కనీస అర్హత 5వ తరగతి ఉత్తీర్ణత. కేవలం 187 పోస్టుల కోసం జిల్లా వ్యాప్తంగా 8,000మందికి పైగా అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. వారిలో ఎంబిఎ, ఎంసిఎ, గ్రాడ్యుయేట్లు, ఇంజనీర్లు, డిప్లమో, ఐటిఐ శిక్షణ పొందిన అభ్యర్థులతో పాటు కంప్యూటర్ సైన్స్‌లో డిగ్రీ పొందిన వారు కూడా ఉన్నారు. అభ్యర్థులను ఉదయం 6.00గంటలకు రిపోర్ట్ చేయాలని అధికారులు ఆదేశించారు. అయితే ఉదయం 9.00 గంటలకు పరీక్షా కేంద్రంలోకి అనుమతించబడ్డారు. ఉదయం 10.30గంటలకు ప్రశ్నాపత్రాలను పంపిణీ చేయబడ్డాయి. 50మార్కుల ప్రశ్నాపత్రంలో 20 మార్కులకు పేరా రైటింగ్, 30 మార్కులకు జనరల్ నాలెడ్జ్ ప్రశ్నలు ఉన్నాయి. ముగ్గురు అదనపు సూపరింటెండెంట్లు, 24మంది ఇన్స్పెక్టర్లు, 86మంది సబ్‌ఇన్స్పెక్టర్లు, అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్లతో పాటు వందమందికి పైగా హోమ్ గార్డులు, ట్రాఫిక్ సిబ్బందిని అభ్యర్థులను పర్యవేక్షించారు.ఈ ఘటనపై రాష్ట్రవ్యాప్తంగా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. నిరుద్యోగ సమస్యకు ఈ ఘటన నిదర్శనమని ప్రతిపక్షాలు ఆగ్రహం వ్యక్తం చేశాయి. ఉపాధి కల్పనలో ప్రభుత్వం పూర్తిగా వైఫల్యమైందని మండిపడ్డాయి.

# భారత్, న్యూజిలాండ్‌ల మధ్య స్వేచ్ఛా వాణిజ్యం

## ఇరు దేశాల మధ్య కుదరిన ఒప్పందం



**న్యూఢిల్లీ,డిసెంబర్22:** భారత్, న్యూజిలాండ్‌లు ఇరు దేశాల మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాన్ని కుదుర్చుకున్నాయి. భారత్–న్యూజిలాండ్‌ల మధ్య సమగ్ర స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కోసం జరిగిన చర్చలు విజయవంతంగా ముగిశాయి. ఈ మేరకు భారత ప్రధాని మోడీ, న్యూజిలాండ్ ప్రధాని క్రిస్టోఫర్ లక్సన్‌లు ఫోన్ సంభాషణల అనంతరం సోమవారం ప్రకటించారు. ఇప్పటికే భారత్ పలు దేశాలతో ఎఫ్‌టిఎ (స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం)ను కుదుర్చుకుంది. గత కొన్ని సంవత్సరాల్లో భారత్ ఒమన్, యుకె, ఇఎఫ్‌టిఎ దేశాలు, యుఎఇ, ఆస్ట్రేలియా, మారిషస్ దేశాలతో వాణిజ్య ఒప్పందాల తర్వాత తాజాగా న్యూజిలాండ్‌తో కుదర్చుకున్నది ఏడవ ఒప్పందం. '9 నెలల సమయంలో ఇరు దేశాల మధ్య వాణిజ్య ఒప్పందానికి సంబంధించిన చర్చలు ముగిశాయి. ఈ ఒప్పందం రెండు దేశాల మధ్య సంబంధాలను మరింతగా పెంచుకోవాలనే ఉమ్మడి ఆశయం, రాజకీయ సంకల్పాన్ని ప్రతిబింబిస్తుంది. ఎఫ్‌టిఎపై ఇద్దరు నాయకులు అంగీకరించారు అని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. ఃూగా, ఈ స్వేచ్ఛావాణిజ్యం ఒప్పందం ద్వారా ఇరు దేశాల మధ్య ఆర్థిక సంబంధాలను గణనీయంగా పెంచుతుంది. మార్కెట్‌ను మెరుగుపరుస్తుంది. పెట్టుబడి ప్రవాహాలను ప్రోత్సహిస్తుంది. వ్యూహాత్మక సహకారాన్ని బలోపేతం చేస్తుంది. అలాగే ఇరు దేశాల్లో వివిధ రంగాలలోని ఆవిష్కర్తలు, వ్యవస్థాపకులు, రైతులు, ఎంఎస్‌ఎంఇలు, విద్యార్థులు, యువతకు కొత్త అవకాశాల్ని కల్పిస్తుంది. రాబోయే ఐదు సంవత్సరాల్లో ద్వైపాక్షిక వాణిజ్యాన్ని రెట్టింపు చేయడంతోపాటు, రాబోయే 15 సంవత్సరాలలో న్యూజిలాండ్ నుండి భారత్‌లో 20 బిలియన్ డాలర్ల మేర పెట్టుబడి సాధించడంపై ఇరువురు నేతలు విశ్వాసం వ్యక్తం చేసినట్లు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. న్యూజిలాండ్ నుండి భారత్‌కి అయ్యే ఎగుమతులకు 95 శాతం సుంకాలను తగ్గిస్తుందని న్యూజిలాండ్ ప్రధాని లక్సన్ సోషల్‌మీడియా ద్వారా ప్రకటించారు. ఈ ఒప్పందం వల్ల రాబోయే రెండు దశాబ్దాల్లో న్యూజిలాండ్ నుంచి భారత్‌కి ఎగుమతులు 1.1 నుంచి 1.3 బిలియన్ డాలర్ల మేర పెరుగుతాయని అంచనా. వాణిజ్యాన్ని పెంచడం ద్వారా కివీ ఉద్యోగాలు, అధిక వేతనాలు, కష్టపడి పనిచేసే న్యూజిలాండ్‌వాసులకు మరిన్ని అవకాశాలు లభిస్తాయి అని న్యూజిలాండ్ ప్రధాని ప్రకటనలో తెలిపారు. ఇరు దేశాల మధ్య బలమైన స్నేహానికి సాక్ష్యమే ఈ ఒప్పందమని ఆయన ప్రకటనలో పేర్కొన్నారు. ఈ ఏడాది మార్చిలో లక్సన్ భారత్ పర్యటనకు వచ్చారు. అప్పుడు ప్రధానితో వాణిజ్య ఒప్పందాలపై చర్చలు జరిపారు. నాలుగుసార్లు చర్చలు జరిపిన తర్వాత ఇరుదేశాల మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కుదిరింది.

# ఉక్రెయిన్ డ్రోన్ దాడిలో దెబ్బతిన్న రెండు నౌకలు



## - రష్యా అధికారుల ధృవీకరణ

**మాస్కో,డిసెంబర్22:** ఉక్రెయిన్ డ్రోన్ దాడిలో రెండు నౌకలు దెబ్బతిన్నట్లు రష్యా అధికారులు సోమవారం తెలిపారు. డ్రోన్ దాడిలో రెండు పిల్లర్లు పూర్తిగా దెబ్బతిన్నాయని, నౌకల్లో మంటలు చెలరేగాయని అన్నారు. రష్యాలోని క్రాస్నోడార్ ప్రాంతంలోని నల్లసముద్ర తీరంలో ఉన్న వోల్నా గ్రామంపై ఉక్రెయిన్ డ్రోన్‌లతో విరుచుకుపడిందని క్రాస్నోడార్ ప్రాంతానికి చెందిన కార్యనిర్వాహక ప్రధాన కార్యాలయం టెలిగ్రామ్‌యాప్‌లో పేర్కొంది. నల్లసముద్రంలోని వోల్నా టెర్మినల్ వద్ద ఉన్న నౌకల్లోని సిబ్బందిని సురక్షితంగా ఖాళీ చేయించామని తెలిపింది. డ్రోన్ దాడితో 1,500 చదరపు మీటర్ల వరకు మంటలు వ్యాపించాయని, స్థానిక కాలమానం 2.00 గంటలకు కూడా మంటలు అదుపులోకి రాలేదని అధికారులు తెలిపారు. ఉక్రెయిన్ తరచుగా క్రాస్నోడార్ ప్రాంతంపై విరుచుకుపడుతోందని రష్యా ఆర్మీ తెలిపింది. శుద్ధి కర్మాగారాలు, ఇంధన గిడ్డంగులు, ఓడరేవులు మరియు వైమానిక స్థావరాలను లక్ష్యంగా డ్రోన్లతో దాడి చేస్తోందని పేర్కొంది.నల్లసముద్ర ప్రాంతం రష్యా ఇంధన ఎగుమతులు మరియు సైనిక వ్యూహాలకు ముఖ్యమైన కేంద్రంగా ఉంది. క్రిమియా సరిహద్దులో, దక్షిణ ఉక్రెయిన్‌లోని డ్రోన్ పరిధిలో ఉంది. నల్లసముద్ర ప్రాంతంలోని వోల్నా గ్రామం రష్యాకు కీలకం. ఇది 2014లో ఉక్రెయిన్ నుండి విలీనం చేయబడిన క్రిమియన్ ద్వీపకల్పానికి ప్రధాన భూభాగాన్ని అనుసంధానిస్తుండటంతో పాటు కెర్చ్ జలసంధిపై ఉన్న క్రిమియన్ వంతెనకు దగ్గరగా కూడా ఉంటుంది.

# అసోం రాజధాని గౌహతిలో శ్రీవారి ఆలయం

## 25 ఎకరాలు కేటాయించేందుకు ప్రభుత్వం అనుమతి

**తిరుమల,డిసెంబర్ 25:** కలియుగ ప్రత్యక్ష దైవమైన శ్రీ వేంకటేశ్వర స్వామివారి వైభవాన్ని ఈశాన్య భారతదేశంలో మరింత విస్తరించే దిశగా కీలక ముందడుగు పడింది. గువాహటి నగరంలో శ్రీ వేంకటేశ్వర స్వామి దివ్యక్షేత్రం నిర్మాణం సాకారం కానుంది. అసోంలో అద్భుత దేవాలయ నిర్మాణానికి అక్కడి ప్రభుత్వం సహకారం అందించనుంది. ఆలయ నిర్మాణానికి తొలుత నిర్ణయించిన 10.8 ఎకరాల భూమికి బదులుగా 25 ఎకరాల భూమిని కేటాయించేందుకు అస్సాం ప్రభుత్వం నిర్ణయించింది. అస్సాం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల ముఖ్యమంత్రుల మధ్య జరిగిన సంప్రదింపుల అనంతరం ఈ కీలక నిర్ణయం వెలువడింది. గువాహటి సమీపంలోని కామ్రూప్ మెట్రోపాలిటన్ జిల్లాలో 10.8 ఎకరాల భూమిని కేటాయించేందుకు అస్సాం ప్రభుత్వం గతంలోనే అంగీకారం తెలిపింది. అయితే డిసెంబర్ 7న అస్సాం ప్రభుత్వ అదనపు ప్రధాన కార్యదర్శి కేకే ద్వివేది టీటీడీ ఛైర్మన్‌కు లేఖ రాస్తూ గువాహటిలోని గర్భుక్ ప్రాంతంలో ఇప్పటికే ఉన్న శ్రీవారి ఆలయం మరియు సాంస్కృతిక సముదాయం నిర్వాహకుల సూచనలను ఛైర్మన్ దృష్టికి తీసుకువచ్చారు. కామ్రూప్ మెట్రోపాలిటన్ జిల్లాలో టీటీడీ శ్రీ వేంకటేశ్వర ఆలయం నిర్మిస్తే, అక్కడ ఉన్న ఆలయ ప్రయోజనాలకు భంగం కలగవచ్చని వారు అభిప్రాయపడ్డారు.ఈ నేపథ్యంలో శ్రీ వేంకటేశ్వర ఆలయాన్ని అస్సాంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న సిల్చార్ లేదా డిబ్రూగఢ్ నగరాల్లో ఏర్పాటు చేయాలని అస్సాం సీఎం అదనపు ప్రధాన కార్యదర్శి సూచించారు. ఈ విషయాన్ని టీటీడీ ఛైర్మన్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్లగా, ఆయన ఈనెల 18న అస్సాం ముఖ్యమంత్రి డాక్టర్ హిమంత బిశ్వ శర్మకు లేఖ రాశారు. దేశంలోని ప్రతి రాష్ట్రం మరియు కేంద్రపాలిత ప్రాంతంలో కనీసం ఒక శ్రీ వేంకటేశ్వర ఆలయాన్ని స్థాపించడం ద్వారా హిందూ సనాతన ధర్మం, శ్రీ వేంకటేశ్వర స్వామివారి మహిమను విస్తరించాలన్నది ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరియు టీటీడీ నిబద్ధతగా ఆ లేఖలో పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ కొత్త రాజధాని అమరావతిలో శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం 25 ఎకరాల భూమిని కేటాయించిన విషయాన్ని అస్సాం ముఖ్యమంత్రికి గుర్తు చేస్తూ, సిల్చార్ లేదా డిబ్రూగఢ్ బదులుగా అస్సాం రాజధాని గువాహటిలోనే టీటీడీకి 25 ఎకరాల భూమి కేటాయించాలని సీఎం చంద్రబాబు కోరారు. ఈశాన్య భారతదేశానికి గువాహటి ప్రధాన కేంద్రంగా ఉన్నందున, భక్తుల సౌకర్యాలు, నిత్య అన్నదానం వంటి ధార్మిక కార్యక్రమాలతో కూడిన దివ్యక్షేత్రాన్ని ఏర్పాటు చేయడానికి సుమారు 25 ఎకరాల భూమిని కేటాయించాలని సిఫార్సు చేశారు. అలాగే ప్రతిపాదిత స్థలంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు అస్సాం ప్రభుత్వం ఆర్థిక సహకారం కూడా అందించాలని ఏపీ సీఎం తన లేఖలో పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చేసిన సూచనలకు సానుకూలంగా స్పందించిన అస్సాం ముఖ్యమంత్రి గువాహటిలోనే టీటీడీకి 25 ఎకరాల భూమిని కేటాయించేందుకు సూత్రప్రాయంగా ఆమోదం తెలిపారు. అలాగే ప్రతిపాదిత ప్రాజెక్టు అభివృద్ధి కార్యక్రమాలకు అవసరమైన ఆర్థిక సహాయాన్ని కూడా అందించేందుకు అంగీకరించారు. ఈ అంశాన్ని సౌహార్దపూర్వకంగా పరిష్కరించినందుకు ఆంధ్రప్రదేశ్ , అస్సాం రాష్ట్రాల ముఖ్యమంత్రులకు టీటీడీ ఛైర్మన్ కృతజ్ఞతలు తెలిపారు. భూమి కేటాయింపునకు సంబంధించిన విధివిధానాలను పూర్తి చేసి, ఈశాన్య భారతదేశంలో తొలి శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణ పనులను త్వరలోనే ప్రారంభించేందుకు అస్సాం ప్రభుత్వంతో సమన్వయం చేసుకుంటామని తెలియజేశారు.

# ఎంపీడీవో చేతుల మీదుగా వార్డు మెంబర్ కు ఘన సన్మానం



**డిసెంబర్ 23 పరిగి :** ఇటీవల నిర్వహించిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన సర్పంచ్ అభ్యర్థులకు ప్రమాణ స్వీకరోత్సవ కార్యక్రమంలో భాగంగా కుల్కచర్ల మండలం ముజాహిద్ పూర్ గ్రామంలో గ్రామపంచాయతీ నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని ప్రమాణ స్వీకారోత్సవ అనంతరం ఐదో వార్డు నుండి పోటీ చేసి ఘన విజయం సాధించిన 5 వ వార్డు సభ్యులు అబ్దుల్ షర్ఫుద్దీన్, ప్రత్యేకంగా ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసిన కుల్కచర్ల మండల ఎంపీడీవో, ఈ సందర్భంగా వార్డు సభ్యులు షర్ఫుద్దీన్ మాట్లాడుతూ... మా వార్డు సభ్యులు నాపై నమ్మకం ఉంచి నన్ను ఆశీర్వదించి గెలిపించినందుకు వార్డు ప్రజలందరికీ ప్రత్యేక ధన్యవాదాలు అని తెలిపారు అదేవిధంగా ఎంపీడీవో చేతుల మీదుగా సన్మానం అందుకోవడం చాలా సంతోషకరమన్నారు. ఐదేళ్లపాటు మా వార్డు అభివృద్ధి కొరకై కృషి చేస్తానని ఆయన అన్నారు.

## అనుముల మండలం చింతగూడెం గ్రామ స్వతంత్ర సర్పంచి అభ్యర్థి గా విజయం సాధించిన తగుళ్ల ఆంజనేయులు




**హాలియా :23-12-25** గ్రామం పంచాయతీ కేంద్రం లో పూజలు నిర్వహించిన అనంతరం ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలు చేపట్టారు గ్రామ ప్రజలనుద్దేశించి మాట్లాడుతూ ఈ భాద్యత అప్పగించిన గ్రామస్థులకు రుణ పడి ఉంటానని మీ ఋణం గ్రామ అభివృద్ధి తో తీర్చుంటానని వాగ్దానం చేశారు గ్రామ స్థాయిలో ఉన్నటువంటి సమస్యలన్నింటిని తీరుస్తానని, పారిశుద్యం, విద్య,ఆరోగ్యం సక్రమంగా అమలు జరిగేలా చూస్తానని చెప్పారు, నా గెలుపు కి కారణమైన 7వ మరియు 8వ వార్డు లో కృషి చేసిన సింగం కిరణ్ కుమార్ మరియు నామ ప్రవీణ్ కుమార్, నామ రామలింగం, నామ సైదయ్య, నర్సింహా ,శ్రవణ్, కోటేష్ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసారు

## పోల్కంపల్లి గ్రామ సర్పంచ్ గా బాధ్యతలు చేపట్టిన - ఉప్పరి సోనీ శేఖర్



**డిసెంబర్ 23 వికారాబాద్ :** నూతన సర్పంచ్ గా ప్రమాణ స్వీకారం చేసిన ఉప్పరి సోనీ శేఖర్, మాపై నమ్మకంతో మాకు ఇచ్చిన ఈ బాధ్యతను గ్రామ అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. వికారాబాద్ జిల్లా పరిగి మండలం పోల్కంపల్లి, గ్రామ నూతన సర్పంచ్ గా ప్రత్యేక అధికారి సమక్షంలో వార్డు మెంబర్లతో కలిసి ప్రమాణస్వీకారం చేసి బాధ్యతలు స్వీకరించిన సర్పంచ్ ఉప్పరి సోనీ శేఖర్, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... మాపై నమ్మకం ఉంచి ప్రజలు నన్ను ఆశీర్వదించి నాకు ఇచ్చిన ఈ బాధ్యతను గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించే దిశగా పనిచేస్తానని తెలిపారు. పార్టీలకు అతీతంగా అందరు కలిసికట్టుగా గ్రామ అభివృద్ధికి సహకరించాలని గ్రామ ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు, ఆయా పార్టీల నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పేట మండలంలో కొలువుతీరిన కొత్త సర్పంచులు







**పెద్ద శంకరంపేట.** గత ఎంతో కాలంగా సర్పంచుల కోసం ఎదురుచూస్తున్న ప్రజల ఆశయం నేటితో పూర్తయింది ఇటీవల జరిగిన స్థానిక సంస్థ ఎన్నికల్లో గెలుపొందిన నూతన సర్పంచులు ఉప సర్పంచ్లు వార్డు సభ్యులు నేడు ప్రమాణ స్వీకారం చేసి కొలువుదీరారు మేజర్ గ్రామపంచాయతీ అయిన పెద్ద శంకరంపేట తో పాటు ఆయా గ్రామాలలో నూతనంగా ఎంపికైన సర్పంచ్ వార్డు సభ్యులతో అధికారులు సోమవారం ప్రమాణ స్వీకారం చేయించారు. మేజర్ గ్రామపంచాయతీ పెద్ద శంకరంపేట సర్పంచ్ గా జంగం రేణుక శ్రీనివాస్ . ఉప సర్పంచ్ గా రాజు. వార్డు సభ్యులతో పేట తాసిల్దార్ శ్రీనివాస్ గ్రామపంచాయతీ కార్యాలయంలో ప్రమాణ స్వీకారం చేయించారు. అలాగే మండలంలోని ప్రతి గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ప్రభుత్వం నియమించిన ప్రత్యేక అధికారులు ఆయా గ్రామాలలో అధికారులు నూతన సర్పంచ్ వార్డు సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఆరేపల్లి గ్రామంలో సర్పంచ్గా వెంకట్రావు చిలపల్లి జగ్గు కవిత మల్కాపూర్ సిఎస్ రాజేశ్వరి గుజరాన్ పల్లి జైపాల్ గౌడ్ కెంకటి కోణం సువర్ణ కే వెంకటాపూర్ ఎర్రోళ్ల విఠల్ మూసాపేట సుగుణ బూరుగుపల్లి పెరుమాళ్ గౌడ్ జమ్లా నాయక్ తండ బిట్టల్ నాయకులు సర్పంచులుగా ప్రమాణస్వీకారం చేయించారు శ్రీవారి పల్లి సంతోషి గొట్టిముక్కుల బోండ్ల రవీందర్ దానం పల్లి కట్ట శంకర్ బద్దారం దెబ్బ ఆనంద్ కమలాపూర్ కుంట్ల సుజాత రామోజీ పల్లి దంతల జేసీల గొల్లపల్లి రోమాల సాయిలు ఈరోజు పల్లి మన్నెకృష్ణ జూకల్ గోపని ఏసమ్మ జి వెంకటాపూర్ రాణమ్మ బుత్తులూరు శ్రావణి భక్త లక్ష్మాపూర్ ఆకుల శ్రీనివాస్ కొత్తపేట దంబి గారి పోచమ్మ గట్టు కింది తండా రాజా నాయక్ సంగారెడ్డిపేట బాలమ్మ మార్కెట్ పల్లి గాజు కుమార్ ఇసుకపాయల తాండ కవితలను సర్పంచులుగా ప్రమాణ స్వీకారం చేయించారు వీరితోపాటుగా ఆయా గ్రామాల్లో ఎన్నికైన ఉపసర్పంచులను వార్డు సభ్యులతో కూడా ప్రమాణం చేయించారు ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సర్పంచులు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని సర్పంచులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో నాయకులు కార్యకర్తలు. గ్రామస్తులు పాల్గొన్నారు.

# పార్టీ కాదనుకున్న ప్రజలు ఆదరించారు

**- గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా**
**- ప్రజలు నాకు ఇచ్చిన బాధ్యతను గ్రామ అభివృద్ధికి కృషి చేస్తా**
**- యాబాజిగూడ సర్పంచ్ కంకరి యాదమ్మ నర్సిములు**





**డిసెంబర్ 23 వికారాబాద్ :** ప్రజలు మాపై నమ్మకం ఉంచి గ్రామ సర్పంచ్ గా నన్ను ఆశీర్వదించినందుకు గ్రామ ప్రజలందరికీ పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు గ్రామ ప్రజలు నాకిచ్చిన ఈ బాధ్యతను గ్రామ అభివృద్ధి కొరకై అంకితం చేస్తానని యాబాజిగూడ సర్పంచ్ కంకరి యాదమ్మ నర్సిములు, తెలిపారు. ఇటీవలే నిర్వహించిన 3వ విడత స్థానిక సంస్థల ఎన్నికల్లో వికారాబాద్ జిల్లా పరిగి మండలం యాబాజిగూడ గ్రామంలో స్వాతంత్ర అభ్యర్థిగా పోటీచేసి తన ప్రత్యర్థి కాంగ్రెస్ పార్టీ తరపున సర్పంచ్ అభ్యర్థి పై విజయకేతనం ఎగురవేశారు. సోమవారం గ్రామంలో నిర్వహించిన ప్రమాణ స్వీకారోత్సవంలో సర్పంచ్ గా కంకరి యాదమ్మ నర్సిములు, ఒకటో వార్డు మాలరాజు, రెండోవాడు మాల అలవేలు, మూడోవాడు రాములు, నాలుగో వార్డు కౌసల్య, ఐదో వార్డు నర్సింలు, ఆరోవాడు అలవేలు, ఏడో వార్డు మల్లయ్య, ఎనిమిదో వార్డు రేఖ, ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం తనకు మద్దతు తెలిపిన యువకులు వార్డు మెంబర్లతో కలిసి మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. గత 25 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేసే నిరంతరం పార్టీ బలుపేతానికి కృషి చేసినప్పటికీ సర్పంచ్ టికెట్ ఆశిస్తే.. నన్ను కాదని మరొకరికి టికెట్ ఇవ్వడం జరిగింది. అయినాప్పటికీ గ్రామ యువకులు నా వెనువెంటు ఉంటూ టికెట్ ఇవ్వకపోతే మనకేంటి స్వాతంత్ర అభ్యర్థిగా పోటీ చేద్దామని నన్ను ప్రోత్సహించి నాకు బలాన్ని చేకూర్చడం వల్ల స్వాతంత్ర అభ్యర్థిగా నామినేషన్ వేసిన నాటినుండి యువకులందరూ రాత్రింబవళ్లు కష్టపడుతూ.. నాకు అన్ని విధాలుగా సహకరించి నన్ను గెలిపించారని నాకు సపోర్ట్ చేసిన యువకులు గ్రామ ప్రజలందరికీ మరొక్కసారి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు... పార్టీ కోసం కష్టపడిన నన్ను పార్టీ వద్దనుకున్న మా గ్రామ ప్రజలు నాపై నమ్మకం ఉంచి నన్ను ఆదరించారని సంతోషం వ్యక్తం చేశారు.

– హామీలన్నీ నెరవేరుస్తా – సర్పంచ్ యాదమ్మ నర్సిములు

గ్రామ ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు గ్రామంలో అతి త్వరలో మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసి గ్రామ ప్రజలందరికీ ఫ్రీగా వాటర్ సప్లై చేస్తానన్నారు. విద్యాపరంగా విద్యార్థులకు ఇచ్చిన హామీ ప్రకారం గ్రామంలో ఉన్న పాఠశాలకు రెండు కంప్యూటర్లు ఒక టీవీ ఫ్రీ ఇంటర్నెట్ కనెక్షన్, అందిస్తన్నారు. ఆర్థికంగా వెనుకబడిన నిరుపేద విద్యార్థిని విద్యార్థులను ఆదుకొని ఉన్నత చదువులు చదివేందుకు తమ వంతు సాయం అందించెందుకు కృషి చేస్తామన్నారు.రైతులు పంట పొలాలకు వెళ్లేందుకు ఉన్నటు వంటి రహదారులకు మరమ్మతులు చేస్తామని రైతులకు హామీ ఇచ్చారు. ఈ ఐదేళ్లపాటు పార్టీలకతీతంగా ప్రజలతో మమేకమై గ్రామస్తుల సలహాల మేరకు గ్రామ అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు.మురుగు మోరీల వ్యవస్థను పూర్తిగా తొలగించి అండర్ డ్రైనేజీ నిర్మిస్తామన్నారు. గ్రామంలోని ప్రధాన సమస్యలను పరిష్కరించడమే ధ్యేయంగా గ్రామ అభివృద్ధి కొరకై పనిచేస్తానని యాదమ్మ నర్సిములు, తెలిపారు.ప్రతి వార్డులో సిసి రోడ్డు నిర్మాణాలు చేపడతామన్నారు. గ్రామ విద్యాభివృద్దే ధ్యేయంగా పనిచేస్తామని ఆమె తెలిపారు.ఈ సమావేశంలో పుల్లయ్య, శ్రీనివాస్, రాము, రాజు, కుమార్, ఆంజనేయులు, రమేష్ , రాజు,కిష్టయ్య, కిష్టయ్య, జంగయ్య, నర్సింలు, రవి, పోచయ్య, రాములు,రామకృష్ణ వెంకటయ్య,శ్రీశైలం,హనుమయ్య, చిన్నయ్య, వెంకటయ్య, నాయకులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# నూతన సర్పంచ్ లకు శుభాకాంక్షలు తెలిపిన - మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి

**డిసెంబర్ 23 పరిగి :** స్థానిక సంస్థల 3 వ విడత ఎన్నికల్లో విజయం సాధించిన నూతన సర్పంచులను సన్మానించి శు భాకాంక్షలు తెలియజేసిన పరిగి మాజీ ఎమ్మెల్యే, సోమవారం జరిగిన నూతన సర్పంచ్, ల ప్రమాణ స్వీకారస్తవ కార్యక్రమం లో భాగంగా పరిగి మండలం లక్ష్మి దేవిపల్లి, రంగాపూర్, మిట కోడూరు,గ్రామాల సర్పంచులు హన్మయ్య, అరవింద్, మాణిక్యం, లను కలిసి సన్మానించి వారికి శుభాకాంక్షలు తెలియజేసిన పరిగి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు కొప్పుల మహేష్ రెడ్డి, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... బిఆర్ఎస్ పార్టీ పై నమ్మకం తో ప్రజల ఆశీర్వాదంతో నూతనంగా ఎన్నుకోబడిన సర్పంచ్, లు అందరూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజలతో మమేకమై మీ గ్రామల అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ప్రజలు మీపై నమ్మకం ఉంచి మిమ్మల్ని ఎన్నుకున్నారు. కాబట్టి వారి నమ్మకాన్ని నిలబెట్టుకోవాలన్నారు. మనం అధికారంలో ఉన్న లేకున్నా గ్రామాల అభివృద్ధి ఆగదు ప్రతి సర్పంచ్ నిబద్ధతతో





గ్రామ అభివృద్ధికి పాటుపడి పనిచేయాలని వారికి సూచించారు. రాష్ట్రంలో ఎక్కడ చూసినా కాంగ్రెస్, పార్టీ పై వ్యతిరేకత మొదలైంది.అందుకే బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులకు పట్టం కడుతు



న్నారని సంతోషం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ పని అయిపో యిందనే దానికి నిదర్శనం స్థానిక సంస్థల ఎన్నికల ఫలితాలే అన్నారు. రెండేళ్లు ఓపిక పడితే మళ్లీ వచ్చేది మన బిఆర్ఎస్ ప్రభుత్వమే మళ్లీ కెసిఆర్ హాయంలో వారి సూచనల మేరకు గ్రామాలను మరింత అభివృద్ధి చేసుకుందామని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, నూతన సర్పంచులు, మాజీ ప్రజా ప్రతినిధులు పార్టీ సీనియర్ నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ప్రజలు ఆదరించారు

**- గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా**
**- ప్రజలు నాకు ఇచ్చిన బాధ్యతను గ్రామ అభివృద్ధికి కృషి చేస్తా**
**- నిజాంపేట్ మేడిపల్లి సర్పంచ్ సిహెచ్ జైపాల్ రెడ్డి**









**డిసెంబర్ 23 పూడూరు మండలం :** మండల పరిధిలో నిజాంపేట్ మేడిపల్లి గ్రామంలో ప్రజలు మాపై నమ్మకం ఉంచి గ్రామ సర్పంచ్ గా నన్ను ఆశీర్వదించినందుకు గ్రామ ప్రజలందరికీ పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు గ్రామ ప్రజలు నాకిచ్చిన ఈ బాధ్యతను గ్రామ అభివృద్ధి కొరకై అంకితం చేస్తానని , తెలిపారు. ఇటీవలే నిర్వహించిన 3వ విడత స్థానిక సంస్థల ఎన్నికల్లో పూడూరు మండలం నిజాంపేట్ మేడిపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీచేసి తన ప్రత్యర్థి బీఆర్ఎస్ పార్టీ తరపున సర్పంచ్ అభ్యర్థి పై విజయకేతనం ఎగురవేశారు. సోమవారం గ్రామంలో నిర్వహించిన ప్రమాణ స్వీకారోత్సవంలో సర్పంచ్ గా సిహెచ్ జైపాల్ రెడ్డి ఉప సర్పంచ్ కావలి ఆంజనేయులు వార్డు మెంబర్స్ అందరూ కలిసి , ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం తనకు మద్దతు తెలిపిన యువకులు వార్డు మెంబర్లతో కలిసి మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. గత 12 సంవత్సరాలుగా బిఆర్ఎస్ పార్టీ కంచుకోటగా ఉన్న కాంగ్రెస్ పార్టీ భారీ మెజారిటీతో గెలవడం జరిగింది నామినేషన్ వేసిన నాటినుండి యువకులందరూ రాత్రింబవళ్లు కష్టపడుతూ.. నాకు అన్ని విధాలుగా సహకరించి నన్ను గెలిపించారని నాకు సపోర్ట్ చేసిన యువకులు గ్రామ ప్రజలందరికీ మరొక్కసారి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఇకపైన ప్రజలకు ఎలాంటి అవసరం వచ్చిన ముందుండి ప్రతి పనిని చేస్తానని మీ అందరికీ హామీ ఇస్తున్నాను గ్రామంలో ఎక్కడ ఏ సమస్య ఉన్న నా దృష్టికి



తీసుకురావాలని ప్రజలను కోరుతున్నాను వాటర్ సమస్య ఉన్న పాఠశాలలో ఏమన్నా సమస్యలు ఉన్న కరెంటు సమస్యలు ఉన్న ఎలాంటి సమస్యలైనా వెంటనే పరిష్కారం చేస్తానని చెప్తున్నాను నాకు అతి చిన్న వయసులో ఇంత పెద్ద బాధ్యత అప్పజెప్పినందుకు గ్రామాన్ని ఎప్పుడు అభివృద్ధిపరిచే విధంగానే చూస్తానని చెప్తున్నాను ఈ కార్యక్రమంలో పూడూరు మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సురేంద్ర ముదిరాజ్ పరిగి ఆత్మ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి పూడూరు మండల్ సొసైటీ చైర్మన్ సతీష్ రెడ్డి వికారాబాద్ జిల్లా డీసీసీ ప్రధాన కార్యదర్శి రఘునాథ్ రెడ్డి కండ్లపల్లి శ్రీనివాస్ గ్రామ సీనియర్ నాయకులు ఎన్ అనంతరెడ్డి కురువ చంద్రయ్య గ్రామ సీనియర్ నాయకులు యువజన నాయకులు మాజీ సర్పంచ్లు మాజీ ఎంపీటీసీలు గ్రామ పెద్దలు యువజన నాయకులు పాల్గొన్నారు..

# ఘనంగా ఆరోగ్య సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభం

**నల్గొండ:**
ఆరోగ్య సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ తులసి నగర్ ఆంజనేయస్వామి టెంపుల్ పక్కన ప్రారంభోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు గుమ్మల మోహన్ రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ మాజీ మున్సిపల్ కౌన్సిలర్స్, ఎడ్ల శ్రీను, వజ శ్రీను, కొలనుపాక రవి కుమారు ఎం.వి.ఆర్ విద్యాసంస్థల చైర్మన్, డి ఎం పి ఓ పుట్ల శ్రీనివాస్ గారు, డిసిహెచ్ఎస్ మాతృనాయక్ డాక్టర్ మూర్తి , డా రాజిరెడ్డి , డాక్టర్ ప్రవీణ్,డాక్టర్ వేను డాక్టర్ పద్మా మోహన్, డాక్టర్ నరేష్ మేనేజింగ్ డైరెక్టర్ .డాక్టర్ రమేష్ రమావత్ లాలు, రమావత్ గౌతమ్ పాల్గొనడం జరిగింది.



## పెద్ద శంకరాపేట పిఎసిఎస్ పర్సన్ ఇన్చార్జిగా ఫయాజుద్దీన్.



**పెద్ద శంకరంపేట.** పెద్ద శంకరంపేట మండల ప్రాథమిక సహకార సంగం పర్సన్ ఇన్చార్జిగా. జిల్లా సహకార అసిస్టెంట్ రిజిస్టర్ ఫయాజుద్దీన్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పేట పిఎసిఎస్ మాజీ చైర్మన్ సిద్ధ సంజీవరెడ్డి. శాల వాళ్ళతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పేట పిఎసిఎస్ మాజీ చైర్మన్ సిద్ధ సంజీవరెడ్డి. పిఎసిఎస్ సీఈవో రవీందర్. సిబ్బంది సాయి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పెద్ద శంకరంపేట సంస్కార విద్యాలయంలో గణితశాస్త్ర దినోత్సవ వేడుకలు..







**పెద్ద శంకరంపేట్..** మండల కేంద్రమైన పెద్ద శంకరం పెట సంస్కార్ విద్యాలయంలో గణిత శాస్త్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు..గణిత శాస్త్ర పితామహుడు శ్రీనివాస్ రామానుజన్ జయంతి పురస్కరించుకొని విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ అబాకస్ నిర్వహించడంతోపాటు గణిత శాస్త్రంలోని మెలుకువలతో కూడిన ఉద్యాన ప్రదర్శన నిర్వహించారు. విద్యార్థులు ప్రదర్శించిన పలు ఎగ్జిబిట్లు అందరినీ ఆకట్టుకు న్నాయి.. ఈ కార్యక్రమంలో విశ్వం ఎడ్యుకేషనల్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రతినిధి నరేష్.. పి ఆర్ టి యు మెదక్ జిల్లా గౌరవ అధ్యక్షులు రామచంద్ర చారి.. రాజశేఖర్ రెడ్డి.. సంస్కార్ విద్యాల య కరస్పాండెడ్ సీతారామారావు దేశ్పాండే.. బిజెపి మండల అధ్యక్షుడు శ్రావణ్ కుమార్.. ఆర్ఎస్ఎస్ కార్యవాహ జైహింద్ రెడ్డి..ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## కేశవపట్నం నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం





**శంకరపట్నం: డిసెంబర్/22:** కేశవపట్నం గ్రామ పంచాయతీ నూతన పాలకవర్గం స్వీకారోత్సవం సోమవారం గ్రామ సర్పంచ్ గా గోదారి రాజేంద్రప్రసాద్,ఉప సర్పంచ్ గా ఆకుపత్తిని విజయ్ కుమార్ బాధ్యతలు చేపట్టారు. వీరితో పాటుగా వార్డు సభ్యులు కళావతి,కిరణ్ కుమార్, సంపత్, సదానందం, వనిత, శ్రీనివాస్, విజయ, సరోజన, సాత్విక,రజిత, సుధాకర్,పోచయ్య,మోయిన్ ప్రమాణ స్వీకారం చేశారు.

# కాంగ్రెస్ పార్టీ ప్రజలు ఆదరించారు

**- గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా**
**- ప్రజలు నాకు ఇచ్చిన బాధ్యతను గ్రామ అభివృద్ధికి కృషి చేస్తా**

















**పూడూరు మండలం :** మండల పరిధిలో వివిధ గ్రామాలలో కంకల్ గట్టుపల్లి తూర్కు ఎంకేపల్లి గ్రామాలలో ప్రజలు మాపై నమ్మకం ఉంచి గ్రామ సర్పంచ్ గా నన్ను ఆశీర్వదించినందుకు గ్రామ ప్రజలందరికీ పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు గ్రామ ప్రజలు నాకిచ్చిన ఈ బాధ్యతను గ్రామ అభివృద్ధి కొరకై అంకితం చేస్తానని , తెలిపారు. ఇటీవలే నిర్వహించిన 3వ విడత స్థానిక సంస్థల ఎన్నికల్లో పూడూరు మండలం కంకల్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీచేసి తన ప్రత్యర్థి బీఆర్ఎస్ పార్టీ తరపున సర్పంచ్ అభ్యర్థి పై విజయకేతనం ఎగురవేశారు. సోమవారం గ్రామంలో నిర్వహించిన ప్రమాణ స్వీకారోత్సవంలో సర్పంచ్ గా మంచనపల్లి వీరేష్ ఉప సర్పంచ్ పాప ఎల్లో మల్లేష్ వార్డు మెంబర్స్ అందరూ కలిసి , ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది గట్టుపల్లి గ్రామంలో సర్పంచ్ గా బొల్లి పద్మ రాజు ఉప సర్పంచ్ గా చెవిరెడ్డి వార్డు నెంబర్స్ ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది తూర్కు ఎంకేపల్లి గ్రామంలో సర్పంచ్ గా పి మంజుల వెంకటేష్ ఉప సర్పంచ్ గా చెన్నయ్య వార్డు మెంబర్స్ ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది మంచనపల్లి గ్రామంలో సర్పంచ్ గా రవికుమార్ ఉప సర్పంచ్ గా బిఆర్ఎస్ వార్డ్ నెంబర్ ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది.. చేసిన అనంతరం తనకు మద్దతు తెలిపిన యువకులు వార్డు మెంబర్లతో కలిసి మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ భారీ మెజారిటీతో గెలవడం జరిగింది నామినేషన్ వేసిన నాటినుండి యువకులందరూ రాత్రింబవళ్లు కష్టపడుతూ.. నాకు అన్ని విధాలుగా సహకరించి నన్ను గెలిపించారని నాకు సపోర్ట్ చేసిన యువకులు గ్రామ ప్రజలందరికీ మరొక్కసారి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఇకపైన ప్రజలకు ఎలాంటి అవసరం వచ్చిన ముందుండి ప్రతి పనిని చేస్తానని మీ అందరికీ హామీ ఇస్తున్నాను గ్రామంలో ఎక్కడ ఏ సమస్య ఉన్న నా దృష్టికి తీసుకురావాలని ప్రజలను కోరుతున్నాను వాటర్ సమస్య ఉన్న పాఠశాలలో ఏమన్నా సమస్యలు ఉన్న కరెంటు సమస్యలు ఉన్న ఎలాంటి సమస్యలైనా వెంటనే పరిష్కారం చేస్తానని చెప్తున్నాను నాకు అతి చిన్న వయసులో ఇంత పెద్ద బాధ్యత అప్పజెప్పినందుకు గ్రామాన్ని ఎప్పుడు అభివృద్ధిపరిచే విధంగానే చూస్తానని చెప్తున్నాను ఈ కార్యక్రమంలో గ్రామ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్లు మాజీ ఎంపీటీసీలు గ్రామ పెద్దలు యువజన నాయకులు పాల్గొన్నారు..

## 78 సంవత్సరాల చరిత్రను తిరగరాసిన బీబీపేట గ్రామస్తులు





**నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ సంజీవరెడ్డి.**

**నారాయణఖేడ్** నారాయణఖేడ్ నియోజకవర్గం పరిధిలోని కల్లేరు మండల బీబీపేట గ్రామ ప్రజలు 78 సంవత్సరాల చరిత్రను తిరగరాసారని అందుకు గ్రామ ప్రజలకు అండగా ఉండి గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ సంజీవరెడ్డి అన్నారు. కల్హేర్ మండల పరిధిలోని బీబీపేట్ గ్రామ పంచాయతీ సర్పంచిగా ఎన్నికైన బండారు సంతోషమ్మ సాయిలు ఉప సర్పంచ్,వార్డు నెంబర్ల చేత అధికారులు ప్రమాణస్వీకారం చేయించే కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని శాలువాతో సత్కరించి అభినందనలు శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతు:స్వతంత్రం వచ్చిన కాలం నుండి ఇప్పటి వరకు బిబిపేట్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సర్పంచులుగా గెలవలేదు కానీ 78 సంవత్సరాల చరిత్రను తిరగరాసి బిబిపేట్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేసి బండారు సంతోషమ్మను కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ గా గెలిపించినందుకు బీబీపెట్ గ్రామ ప్రజలకు పెద్ద ఎత్తున ధన్యవాదాలు తెలుపుతూ బిబిపేట్ గ్రామానికి కావలసిన ఏ పనిని అయినా అందివ్వడానికి సిద్ధంగా ఉన్నానని ఈ 5 సంవత్సరాల కాలంలో బిబిపేట్ గ్రామాన్నీ అన్ని రంగాలు అభివృద్ధి చేయడానికి కృషి చేస్తామని ఎమ్మెల్యే అన్నారుగ్రామాభివృద్ధి, ప్రజాసేవే లక్ష్యంగా సర్పంచ్ గారు పనిచేయాలని, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి చేరేలా కృషి చేయాలని సూచించారు. గ్రామంలో మౌలిక సదుపాయాల అభివృద్ధి, శుభ్రత, విద్య, ఆరోగ్య రంగాలపై ప్రత్యేక దృష్టి సారిస్తూ ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని ఆకాంక్షించారు. అలాగే ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేస్తే గ్రామం సమగ్రంగా అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ గ్రామంలో ప్రధాన సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని అలాగే గ్రామంలో రోడ్లు డ్రైనేజీలు సమస్యలు అన్నింటినీ ఒకటిగా పూర్తి చేస్తానని గ్రామస్తులకు హామీ ఇచ్చారూ అలాగే త్వరలోనే నల్లవాగు ప్రాజెక్టులోని నీటిని విడుదల చేస్తామని రైతులు అందరూ పంటలకు సాగుకు సిద్ధం చేసుకోవాలని అలాగే విడుదల చేసిన నీటిని వృధా చేయకుండా చివరి ఆయకట్టు వరకు చేరే విధంగా ప్రతి ఎకరాకు అదేవిధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎమ్మెల్యే గారు అన్నారు ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మరియు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీల బలోపేతానికి సర్కార్ కృషి

**మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి**



**శంకరపట్నం డిసెంబర్/22:** పంచాయతీ వ్యవస్థను బలోపేతం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని మాన కొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. సోమవారం శంకరపట్నం మండలంలోని తాడికల్, అంబాల పూర్ గ్రామాల్లో జరిగిన పంచాయతీ నూతన పాలకవర్గాల ప్రమాణ స్వీకారోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఆ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి మాట్లాడుతూ పంచాయతీ రాజ్ వ్యవస్థను పటిష్టపర్చడం ద్వారానే గ్రామాలకు మేలు జరుగుతుందన్నారు.దేశ ప్రగతికి పట్టుగొమ్మలైన గ్రామాల అభివృద్ధికి పంచాయతీ పాలకవర్గాలు కృషి చేయాలని,ముఖ్యంగా పాలనపై దృష్టి పెట్టాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పంచాయతీల బలోపేతానికి కృషి చేస్తున్నదని చెప్పారు. పంచాయతీల నిధులను గత ప్రభుత్వం మాదిరిగా ఇతర పనులకు మళ్లించే ప్రసక్తే ఉండదన్నారు.పంచాయతీరాజ్ వ్యవస్థను బలోపేతం దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతున్న దన్నారు.గ్రామాభివృద్ధికి అవసరమైన పనులు చేపట్టాలని,చేపట్టే పనుల్లో నాణ్యత లోపించకుండా పర్యవేక్షించాల్సిన బాధ్యత పాలకవర్గంపై ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నందు వల్లనే ప్రజలకు పంచాయతీ ఎన్నికల్లో పట్టంగట్టారన్నారు. పంచాయతీ ఎన్నికల హామీల అమలు ద్వారా నూతన పాలకవర్గాల ప్రజల ఆదరణ పొందాలన్నారు.తాడికల్ లో...తాడికల్ గ్రామ సర్పంచుగా దుర్గపు సుజాత-తిరుపతి, ఉపసర్పంచ్ గా వెంగళ ప్రవీణ్,వార్డు సభ్యులుగా కర్నాల సౌజన్య,బత్తిని లత, ఆడెపు కొమురయ్య,ఆడెపు అజయ్,కీసర సౌజన్య, రానవేణి తిరుమల, బొమ్మ వినోద్ కుమార్,సుక్కోసి మహేశ్వరి, ఊషకోయిల మహేష్,బత్తిని అనిల్,ఎండీ అజీమొద్దీన్ ప్రమాణ స్వీకారం చేశారు.మండల పంచాయతీ అధికారి ప్రభాకర్ వారిచేత ప్రమాణం చేయించారు.ఈ కార్యక్రమాల్లో మండల పరిషత్ అభివృద్ధి అధికారి కృష్ణప్రసాద్,పీసీసీ సభ్యుడు,మాజీ జడ్పీటీసీ బత్తిని శ్రీనివాస్ గౌడ్, శంకరపట్నం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గోపగోని బస్వయ్యగౌడ్,హుజూరాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నాంపెల్లి తిరుపతి తదితరులు పాల్గొన్నారు. అంబాలపూర్ లో...అంబాలపూర్ గ్రామ నూతన సర్పంచ్ వడ్లకొండ వెంకటేష్, ఉప సర్పంచ్ గా పొన్నం మహేష్,వార్డు సభ్యులుగా దామెర ఆశయ్య,రానవేణి కుమారస్వామి,సముద్రాల అన్వేషణ,గుజ్జుల సంజీవరెడ్డి, గుడిసె కవిత,బుడిగె వైశాలి, సముద్రాల మమత ప్రమాణ స్వీకారం చేశారు.ఈ కార్యక్రమాల్లో మండల పరిషత్ అభివృద్ధి అధికారి గోల్కొండ కృష్ణప్రసాద్, మండల పంచాయతీ అధికారి ప్రభాకర్, పీసీసీ సభ్యుడు,మాజీ జడ్పీటీసీ బత్తిని శ్రీనివాస్ గౌడ్, గోపగోని బస్వయ్యగౌడ్, పద్మ, బండారి తిరుపతి,రాజిరెడ్డి,మల్లారెడ్డి, నాంపెల్లి తిరుపతితో పాటు పార్టీనాయకులు,కార్యకర్తలు,ప్రజలుఅధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పీపుల్స్ న్యూస్
దినపత్రిక



## భీమారం సర్పంచిగా ఉష్కమల్ల విజయలక్ష్మి ప్రమాణ స్వీకారం



**భీమారం, డిసెంబర్ 22, :** భీమారం మండల కేంద్రంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించిన ఉష్కమల్ల విజయలక్ష్మి పున్నం చందు సోమవారం రోజున భీమారం సర్పంచిగా ప్రమాణస్వీకారం చేశారు. అనంతరం భీమారం సర్పంచ్ ఉష్కమల్ల విజయలక్ష్మి పున్నం చంద్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి నాధ్యేయమని గ్రామంలో ఉన్న ప్రతి సమస్యపై అవగాహన ఉందని ప్రతి సమస్యను పరిష్కరించే విధంగా అధికారులతో సమన్వయంగా ఉండి తోటి పాలకమండలితో కలిసి బీమారం మండలాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి జిల్లాలో ఉత్తమ గ్రామంగా తీర్చిదిద్దుతారని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భీమారం గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అభివృద్ధి పేరుతో జరుగుతున్నటువంటి కూల్చివేతలను,తీవ్రంగా ఖండిస్తున్నాం

**భారతీయ జనతా పార్టీ రామగుండం నియోజకవర్గం అసెంబ్లీ కోఆర్డినేటర్ కొండపర్తి సంజీవ్ కుమార్**



**గోదావరిఖని** సుమారుగా రెండు సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీ అధికారంలో వచ్చిన నాటి నుండి గోదావరిఖనిలో జరుగుతున్న అభివృద్ధి పేరుతో కూలివేతల పర్వానికి బిజెపి ఏనాడు అడ్డు తగలలేదు. కారణం ప్రజల ద్వారా మెజార్టీతో గెలిచిన మమ్మల్ని ప్రతిపక్షాలు అభివృద్ధి చేయకుండా ఆపుతున్నాయని అధికార పార్టీ వారు ఆరోపిస్తారు. కానీ అక్రమంగా అన్యాయంగా చట్టానికి విరుద్ధంగా ప్రజలు గోసపడుతుంటే ఈ కూల్చివేతల పర్వానికి బిజెపి ప్రస్తుతం ఎదురు తిరిగింది. ప్రజలకు ఇప్పటికీ కాంగ్రెస్ యొక్క నిజస్వరూపం అర్థమైంది.ప్రజల ద్వారా గెలిచిన ప్రజాప్రతినిధులు అభివృద్ధి చేయాలంటే ప్రజాభిప్రాయ సేకరణ జరిపి,ప్రజలను ఒప్పించి మెప్పించి అభివృద్ధి చేయవచ్చు.లేదా ఒక పైలెట్ ప్రాజెక్టు కింద ముందు కన్స్ట్రక్షన్ పూర్తిచేసి వ్యాపారులకు షాపులు కేటాయించి ఇదిగో ఈ విధంగా చేస్తామని ప్రజలను అభివృద్ధి వైపు నడపవచ్చు.కానీ ఇందుకు వ్యతిరేకంగా కూల్చివేతలే అభివృద్ధి అనే విధంగా సొంత ఇల్లను కూల్చివేసి,వారి జాగాల నుండి వారిని తొలగించి రామగుండం ఎమ్మెల్యే ప్రజలను గోస పెడుతున్న క్షణాలను బిజెపి ఇక ఓర్చుకోలేదు. ఇకనుండి రామగుండంలో ప్రతి కూల్చివేతను ప్రశ్నిస్తాం,అక్రమాలను నిలదీస్తాం.కొండపర్తి సంజీవ్ కుమార్ భారతీయ జనతా పార్టీ

## పొట్ట చుట్టూ చేరిన కొవ్వును కరిగించుకోవాలని చూస్తున్నారా..? అయితే ఈ చిట్కాలను పాటించండి..!



నేటి కాలంలో మన ఆహారపు అలవాట్లల్లో, జీవన విధానంలో అనేక మార్పులు చోటు చేసుకున్నాయి. దీంతో మనలో చాలా మంది ఊబకాయం, అధిక బరువు ముఖ్యంగా పొట్ట చుట్టూ కొవ్వు పేరుకుపోయి అనేక ఇబ్బందులు పడుతున్నారు. కొందరిలో శరీరం సన్నగా ఉన్నప్పటికీ పొట్ట చుట్టూ కొవ్వు పేరుకుపోతుంది. సమతుల్య ఆహారాన్ని తీసుకోకపోవడం, వ్యాయామం చేయకపోవడం, ఉప్పు, నూనె కలిగిన ఆహారాలను ఎక్కువగా తీసుకోవడం, ఒత్తిడి, నిద్రలేమి వంటి వివిధ కారణాల వల్ల పొట్ట చుట్టూ కొవ్వు ఎక్కువగా పేరుకుపోతుంది. పొట్ట చుట్టూ కొవ్వు పేరుకుపోవడం వల్ల అధిక రక్తపోటు, షుగర్, గుండె సంబంధిత వ్యాధులు వచ్చే అవకాశం కూడా ఉంది. అయితే కొన్ని రకాల ఇంటి చిట్కాలను ఉపయోగించి మనం చాలా సులభంగా పొట్ట చుట్టూ చేరిన కొవ్వును తొలగించుకోవచ్చు. ఈ చిట్కాలను పాటించడం కూడా చాలా సులభం.ఆహారాలు..ప్రతిరోజూ 30 నిమిషాల పాటు వ్యాయామం చేయడం వల్ల పొట్ట చుట్టూ చేరిన కొవ్వు తొలగిపోతుంది. శారీరక వ్యాయామం చేయడం వల్ల కొవ్వు కరగడంతోపాటు శరీర బరువు కూడా అదుపులో ఉంటుంది. బరువులు ఎత్తడం, సిట్ అప్స్, క్రంచెస్ వంటివి చేయడం వల్ల పొట్ట చుట్టూ చేరిన కొవ్వు కరిగిపోతుంది. సమతుల్య ఆహారం కూడా కొవ్వును కరిగించడంలో మనకు ఎంతో సహాయపడుతుంది. పండ్లు, కూరగాయలు, ఆకుకూరలు, తృణధాన్యాలు వంటి వాటిని ఎక్కువగా తీసుకోవాలి. ఉప్పు, చక్కెర, నూనెలో వేయించిన పదార్థాలు, కార్బోహైడ్రేట్స్ ఎక్కువగా ఉన్న పదార్థాలను తక్కువగా తీసుకోవాలి. కొవ్వును తగ్గించడంలో మిరపకాయలు ఎంతో తోడ్పడతాయి. ప్రతిరోజూ ఆహారంలో భాగంగా తగిన మోతాదులో మిరపకాయలను తీసుకోవడం వల్ల మంచి ఫలితం ఉంటుంది.అల్లం, పసుపు..అల్లాన్ని ఆహారంలో భాగంగా తీసుకోవడం వల్ల శరీరంలో జీవక్రియల వేగం పెరుగుతుంది. దీంతో శరీరంలో పేరుకుపోయిన కొవ్వు నిల్వలు తగ్గుతాయి. తద్వారా పొట్ట చుట్టూ చేరిన కొవ్వు కూడా తగ్గుతుంది. శరీర బరువు కూడా అదుపులో ఉంటుంది. పసుపులో అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయన్న సంగతి మనకు తెలిసిందే. శరీర బరువును తగ్గించడంలో, కొవ్వును కరిగించడంలో ఇది ఎంతో సహాయపడుతుంది. రోజూ ఒక గ్లాస్ గోరు వెచ్చని నీటిలో పసుపు కలిపి తీసుకోవడం వల్ల పొట్ట చుట్టూ కొవ్వు వేగంగా కరుగుతుంది. మన వంటగదిలో ఉండే దినుసులల్లో జీలకర్ర కూడా ఒకటి. జీలకర్ర అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. ఆహారంలో జీలకర్రను భాగంగా చేసుకోవడంతోపాటు జీలకర్ర కషాయాన్ని తాగడం వల్ల అధిక బరువుతో బాధపడే వారు మంచి ఫలితాలను చూడవచ్చు.నిమ్మరసం..శరీరంలో జీవక్రియ వేగాన్ని పెంచడంలో నిమ్మకాయ మనకు ఎంతో ఉపయోగపడుతుంది. రోజూ ఒక గ్లాస్ గోరువెచ్చని నీటిలో నిమ్మరసాన్ని కలిపి తీసుకోవాలి. ఇలా చేయడం వల్ల పొట్ట చుట్టూ పేరుకుపోయిన కొవ్వు కరుగుతుంది. పొట్ట చుట్టూ చేరిన కొవ్వును కరిగించడంలో గ్రీన్ టీ ఎంతో సహాయపడుతుంది. టీ, కాఫీలకు బదులుగా రోజూ ఒక కప్పు గ్రీన్ టీ తాగడం వల్ల శరీర బరువు అదుపులో ఉండడంతో పాటు ఆరోగ్యానికి కూడా మేలు కలుగుతుంది. అలాగే ప్రతిరోజూ యోగా చేయడం వల్ల ఒత్తిడి తగ్గుతుంది. ఒత్తిడి కారణంగా కూడా శరీర బరువు పెరుగుతుందన్న సంగతి మనకు తెలిసిందే. యోగా చేయడం వల్ల ఒత్తిడి తగ్గి మానసిక ప్రశాంతత పెరుగుతుంది. తద్వారా బరువు అదుపులో ఉంటుంది. ఈవిధంగా ప్రతిరోజూ వ్యాయామం చేస్తూ చక్కటి ఆహారాన్ని తీసుకోవడం వల్ల పొట్ట చుట్టూ చేరిన కొవ్వును చాలా సులభంగా తగ్గించుకోవచ్చు. ఇలా చేయడం వల్ల శరీర ఆరోగ్యం కూడా మెరుగుపడుతుంది.

## జనవరి 5, 6, 7 తేదీలలో వరంగల్ లో జరిగే PDSU తెలంగాణ రాష్ట్ర 23వ మహాసభలను జయప్రదం చేయండి



**మంచిర్యాల జిల్లా :** చెన్నూర్ పట్టణ కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వరంగల్ లో జనవరి 5, 6, 7 తేదీలలో జరిగే PDSU 23వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని పోస్టర్ ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా PDSU జిల్లా ఉపాధ్యక్షులు పి.సికిందర్ మాట్లాడుతూ..... రాష్ట్రవ్యాప్తంగా ఉన్న జూనియర్ కాలేజీలో మధ్యాహ్న భోజనం అమలు చేయాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (PDSU) జిల్లా ఉపాధ్యక్షుడు సికిందర్ డిమాండ్ చేశారు.రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని అన్నారు. చెన్నూర్ జూనియర్ కాలేజీలో చదివే విద్యార్థులకు ఎస్సీ హాస్టల్ ఏర్పాటు చేయాలని అన్నారు.గ్రామీణ ప్రాంతాల నుండి నుండి కాలేజీకి రావాలంటేఅమ్మాయిలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.కాబట్టి తక్షణమే సంబంధిత అధికారులు స్థానిక ఎమ్మెల్యే వెంటనే స్పందించి జూనియర్ కాలేజీ విద్యార్థులకు హాస్టల్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో PDSUజిల్లా సహాయ కార్యదర్శి టి. రాహుల్, రవితేజ, కిరణ్, శశి కుమార్, రమ్య, సౌజన్య, శ్వేత తదితరులు పాల్గొన్నారు.

## మందమర్రి మార్కెట్ వ్యాపార సంఘం ఎన్నికల్లో అక్రమాలు - సమగ్ర విచారణ కోరుతున్న పోటీదారుడు మాయ రమేష్

**మందమర్రి,డిసెంబర్ 22,** వ్యాపార సంఘం ఎన్నికల్లో అక్రమాలు జరగాయని మాయ రమేష్ స్థానిక ప్రెస్ క్లబ్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆరోపించారు.తేది 20-12-2025 శనివారం రోజున మందమర్రి మార్కెట్ వ్యాపార సంఘం (రిజిస్ట్రేషన్ నెం. 236/2022) అధ్యక్ష ఎన్నికల్లో తీవ్ర అక్రమాలు, నిబంధనల ఉల్లంఘనలు జరిగాయని ఎన్నికల్లో పోటీ చేసిన పోటీదారుడు మాయ రమేష్ తెలిపారు.ముందుగా నిర్ణయించిన ఒప్పందాల ప్రకారం ఎన్నికలు ప్రశాంతంగా, న్యాయబద్ధంగా జరగాల్సి ఉండగా, కొన్ని వర్గాల వ్యక్తులు అక్రమ పద్ధతులకు పాల్పడి, ఎన్నికల ప్రక్రియను ప్రభావితం చేశారని ఆయన ఆరోపించారు. ముఖ్యంగా ఓటర్ జాబితాలో అక్రమ మార్పులు చేయడం, నిర్ణీత గడువు తర్వాత కొత్త ఓట్లు చేర్చడం, కొందరికి నిబంధనలకు విరుద్ధంగా ఓటు హక్కు కల్పించడం జరిగిందని తెలిపారు. కోందరి ఓటర్ల వివరాల్లో కుట్రపురితంగా నిబంధనలకు విరుద్ధంగా ఓటర్ వివరాలను పూర్తిగా వెల్లడిచలేదు, ఫోన్ నెంబర్లు నమోదు చేయలేదు. గతంలో షాపులు నడిపి ఇప్పుడు పూర్తిగా మూసివేసిన షాపుల పేరుతో సభ్యత్వాలు ఇచ్చారు. అదేవిధంగా కోన్ని షాప్ లో షాప్ ఓనర్ తో పాటు వర్కర్స్ కు సైతం ఓటు హక్కు కల్పించారు. ఒకే వ్యక్తికి రెండు ఓట్లు కల్పించారు. ఎన్నికలకు ముందు రోజు వరకు అక్రమ సభ్యత్వలు చేపట్టి ఓటు హక్కులు కల్పించారు. ఓటరు జాబితాలను ఎక్కడ ప్రదర్శించలేదు. ఇలా చూస్తే పూర్తిగా ఓటరు జాబిత అవకతవకలతో నిండిపోయింది.ఓటర్ జాబితాను విడు దలచేస్తే అవకతవకలు బయటకు వస్తాయనే ఉద్దేశ్యంతో బయట



రాకుండ చేశారు. ఎన్నికల నిబంధనల ప్రకారం బూత్ పరిసరా ల్లో ప్రచారం చేయరాదన్న నిబంధనలను కూడా ఉల్లంఘించారని ఆయన పేర్కొన్నారు.ఈ పరిణామాలపై మందమర్రి పోలీస్ శాఖకు ఫిర్యాదు చేస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల్లో జరిగిన అక్రమాలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. న్యాయం జరిగే వరకు తాను న్యాయపోరాటం కొనసాగిస్తానని అతి త్వరలో కోర్టును ఆశ్రయిస్తా అని రమేశ్ స్పష్టం చేశారు.

## విటమిన్ సి మన శరీరానికి అధికంగా లభించాలంటే ఏం చేయాలి..?

మన శరీరానికి అవసరమయ్యే పోషకాల్లో విటమిన్ సి కూడా ఒకటి. దీనిని ఆస్కార్బిక్ ఆమ్లం అని కూడా పిలుస్తారు. విటమిన్ సి మన శరీరంలో అనేక విధులను నిర్వర్తిస్తుంది. శరీరంలో రోగనిరోధక శక్తిని మెరుగుపరచడంలో, మనం తీసుకున్న ఆహారంలో ఉండే ఐరన్ ను శరీరం గ్రహించేలా చేయడంలో, చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో, ఎముకలను ఆరోగ్యంగా ఉంచడంలో విటమిన్ సి కీలక పాత్ర పోషిస్తుంది. అయితే విటమిన్ సి ని మన శరీరం తయారు చేయలేదు. అలాగే విటమిన్ సి ని శరీరం నిల్వ ఉంచుకోదు. కనుక మనం ప్రతిరోజూ ఆహారం ద్వారా విటమిన్ సి ని తీసుకోవాల్సిందే. నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ ప్రకారం పెద్దలు, మహిళలు రోజూ 75 మిల్లీ గ్రాములు, పురుషులు 90 మిల్లీగ్రాముల విటమిన్ సి ని తీసుకోవాలి. సహజ సిద్దమైన, బలవర్ధకమైన ఆహారాల ద్వారా శరీరానికి కావల్సిన విటమిన్ సిని మనం రోజూ తీసుకోవచ్చు.ఏయే పండ్లలో ఎంత..?

ప్రతిరోజూ విటమిన్ సి అధికంగా ఉండే పండ్లను తీసుకోవాలి. నారింజ, నిమ్మ, ఉసిరి, జామ, మామిడి, కివి వంటి పండ్లల్లో విటమిన్ సి అధికంగా ఉంటుంది. నారింజ పండులో 70 మిల్లీగ్రాముల విటమిన్ సి ఉంటుంది. ఇది రోజువారి విటమిన్ సి అవసరాలను తీరుస్తుంది. అలాగే కివిలో దాదాపు 65 మిల్లీ గ్రాములు, ఒక కప్పు స్ట్రాబెర్రీలలో 59 మిల్లీగ్రాముల విటమిన్ సి ఉంటుంది. మనకు చవకగా లభించే జామకాయలను తీసుకోవడం వల్ల మన శరీరానికి కావల్సిన విటమిన్ సి ని రెండింతల పరిమాణంలో పొందవచ్చు. పైనాపిల్, మామిడి, బొప్పాయి వంటి పండ్లల్లో కూడా దాదాపు శరీర అవసరాలకు సరిపోయేంత విటమిన్ సి ఉంటుందని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. కనుక ఆహారంలో భాగంగా రోజూ పండ్లను




తీసుకోవడం వల్ల విటమిన్ సి లోపం తలెత్తకుండా చూసుకోవచ్చు.కూరగాయల్లోనూ..పండ్లు మాత్రమే కాకుండా విటమిన్ సి ఉండే కూరగాయలను కూడా ఆహారంలో భాగంగా చేసుకోవాలి. క్యాప్సికంలో విటమిన్ సి ఎక్కువగా ఉంటుందని అధ్యయనాలు చెబుతున్నాయి. 100 గ్రాముల ఆకుపచ్చ క్యాప్సికంలో 16.5 మిల్లీగ్రాములు, పసుపు రంగు క్యాప్సికంలో 159.61 మిల్లీగ్రాములు, ఎరుపు క్యాప్సికంలో 81.19 మిల్లీగ్రాముల విటమిన్ సి ఉంటుంది. 100గ్రాముల బ్రోకలీలో 65 మిల్లీగ్రాములు, 100 గ్రాముల పాలకూరలో 28.1 మిల్లీగ్రాముల విటమిన్ సి ఉంటుంది. టమాటాలను తీసుకోవడం వల్ల రోజు వారి అవసరాలలో దాదాపు 28 శాతం విటమిన్ సి లభిస్తుంది. కొన్ని రకాల ఆహార పదార్థాలు వాటి పోషక విలువలను పెంచుకోవడానికి విటమిన్ సి తో బలవర్ధకపరచబడతాయి. రోజూ తృణ ధాన్యాలను తీసుకోవడం వల్ల శరీరానికి కావల్సిన పోషకాలతోపాటు కొద్ది మొత్తంలో విటమిన్ సి ని కూడా పొందవచ్చు.వంట చేసేటప్పుడు..ఇక విటమిన్ సి నీటిలో కరుగుతుంది. వేడికి కూడా సున్నితంగా ఉంటుంది. కనుక మన వంట పద్దతులను మార్చుకోవాలి. సాధ్యమైనప్పుడల్లా పండ్లను, కూరగాయలను పచ్చిగానే తీసుకోవాలి. కూరగాయలను నీటిలో వేసి మరిగించడానికి బదులుగా ఆవిరి మీద ఉడికించాలి. ఇలా చేయడం వల్ల మనం తీసుకునే ఆహారాల నుండి విటమిన్ సి తొలగిపోకుండా ఉంటుంది. శరీరంలో తగినంత విటమిన్ సి ఉంటేనే మనం తీసుకునే ఆహారాల్లో ఉండే ఐరన్ మన శరీరానికి అందుతుంది. కనుక పాలకూర, కూరగాయలు, బీన్స్ వంటి వాటితో విటమిన్ సి ఉండే ఆహారాలను కలిపి తీసుకోవాలి. సలాడ్, సూప్స్ లలో నిమ్మరసం కలిపి తీసుకోవడం, భోజనంతో నారింజ రసాన్ని తాగడం వంటివి చేయాలి. ఇలా చేయడం వల్ల మన శరీరానికి కావల్సిన విటమిన్ సి ని రోజూ పొందవచ్చు. విటమిన్ సి లోపంతో బాధపడే వారు ఈ పద్దతులను రోజూ పాటించడం వల్ల మంచి ఫలితాలను పొందవచ్చు.

# రిటైర్మెంట్‌పై రోహిత్ శర్మ ఆసక్తికర వ్యాఖ్యలు

భారత మాజీ కెప్టెన్, ప్రపంచ నంబర్ 1 వన్డే బ్యాట్స్‌మన్ రోహిత్ శర్మ తన విమర్శకులకు తగిన సమాధానం ఇస్తూ బలమైన పునరాగమనం చేశాడు. 38 ఏళ్ల ముంబై క్రికెటర్ 2025లో భారతదేశం తరపున 14 వన్డేలు ఆడాడు, రెండు సెంచరీలు మరియు నాలుగు అర్ధ సెంచరీల సహాయంతో మొత్తం 650 పరుగులు చేశాడు. అక్టోబర్ 2025లో ఆస్ట్రేలియాలో జరిగిన మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌లో అతని అద్భుతమైన బ్యాటింగ్ ప్రదర్శన తర్వాత, అతను ప్లేయర్ ఆఫ్ ది సిరీస్‌గా కూడా ఎంపికయ్యాడు, రోహిత్ మొదటిసారి వన్డే బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో నంబర్ 1 స్థానానికి చేరుకున్నాడు. ఆస్ట్రేలియా సిరీస్‌కు ముందు, అతని అంతర్జాతీయ కెరీర్ గురించి చాలా ప్రశ్నలు ఉన్నాయి. అతన్ని భారత వన్డే కెప్టెన్సీ నుండి తొలగించారు, ఇది రిటైర్మెంట్ గురించి ఊహాగానాలకు దారితీసింది. అయితే, రోహిత్ శర్మ తన చివరి సిరీస్‌లో ఐసిసి ఛాంపియన్స్ ట్రోఫీలో జట్టును విజయపథంలో నడిపించాడు. అనేక విదేశీ పర్యటనలలో పరుగులు సాధించడంలో విఫలమైన తర్వాత, రోహిత్ శర్మ గురించి అన్ని వైపుల నుండి ప్రశ్నలు తలెత్తాయి. అతను మొదట ఆస్ట్రేలియాలో పరుగులు చేశాడు మరియు తరువాత దక్షిణాఫ్రికాతో జరిగిన స్వదేశీ సిరీస్‌లో రెండు అర్ధ సెంచరీలు సాధించి తన ఫామ్‌ను కొనసాగించాడు. ఈ వారం విజయ్ హజారే ట్రోఫీలో ముంబై తరపున రోహిత్ ఆడుతున్నట్లు కనిపిస్తుంది.ఆదివారం (డిసెంబర్ 21), అతను గురుగ్రామ్‌లో జరిగిన ఒక కార్యక్రమానికి హాజరయ్యాడు, అక్కడ అతను అంతర్జాతీయ క్రికెట్‌లో తన భవిష్యత్తు గురించి ఒక ముఖ్యమైన అప్‌డేట్ ఇచ్చాడు. రోహిత్ ప్రకారం, అతను వీలైనంత వరకు అగ్రస్థానంలో ఉండాలనుకుంటున్నాడు. అతను ఇలా అన్నాడు, “నా జీవితం కూడా అలాగే ఉండేదిబీ దీన్ని ప్రారంభించడం చాలా కష్టం. కానీ నేను విమానం ఎక్కిన తర్వాత, అది చేరుకున్న ఎత్తు ఇంకా తగ్గలేదు. అదే ముఖ్యమని నేను అనుకుంటున్నాను మరియు ఆ విమానం ఇంత త్వరగా ల్యాండ్ అవ్వాలని నేను కోరుకోవడం లేదు. నేను పైభాగంలో ఉండాలనుకుంటున్నాను.” రోహిత్ ఇలా కొనసాగించాడు, “మనందరికీ తెలుసు, అందరూ ప్రయాణించారని నాకు ఖచ్చితంగా తెలుసు. అందుకే నేను విమానం ఉదాహరణను ఉపయోగించాను. విమానం 35,000–40,000 అడుగుల ఎత్తుకు చేరుకున్నప్పుడు, అది బాగా మరియు విశ్రాంతిగా అనిపిస్తుంది, మేము తింటాము మరియు నిద్రపోతాము. అదే జీవితం.” మీరు వేగాన్ని పుంజుకున్న తర్వాత, అక్కడే ఉండటం ముఖ్యం, ఆపై ల్యాండింగ్ కూడా ముఖ్యం, కానీ మీరు ఎప్పుడు ల్యాండ్ కావాలనుకుంటున్నారో అది మీపై ఆధారపడి ఉంటుంది.




# సూర్యవంశీ కంటే వేగంగా సమీర్ మిన్హాస్ బ్యాటింగ్



2025 అండర్-19 ఆసియా కప్ ఫైనల్లో భారత్, పాక్ తలపడ్డాయి. దురదృష్టవశాత్తూ భారత యువ ఆటగాళ్లకు తుది మెట్టుపై నిరాశ తప్పలేదు. ఫైనల్లో తన అద్భుతమైన బ్యాటింగ్‌తో పాకిస్థాన్ యువ సంచలనం సమీర్ మిన్హాస్ అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాడు. టోర్నమెంట్‌లో తొలి మ్యాచ్‌లో 177 పరుగులు చేసిన సమీర్ మిన్హాస్, భారత్‌తో జరిగిన ఫైనల్‌లో సైతం 172 పరుగులతో అదరగొట్టాడు. దీంతో క్రికెట్ అభిమానులు పాక్ యువ సంచలనం సమీర్ మిన్హాస్ గురించి సెర్చ్ చేస్తున్నారు. ఈ పాకిస్థాన్ యువ బ్యాటర్ గురించి పూర్తి వివరాలు ఇక్కడ అందిస్తున్నాం. 2025 అండర్-19 ఆసియా కప్ ఫైనల్‌లో సమీర్ మిన్హాస్ కేవలం 113 బంతుల్లోనే 172 పరుగుల అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడాడు. అతని బ్యాట్ నుండి 17 ఫోర్లు, 9 సిక్సర్లు వచ్చాయి. సమీర్ బ్యాటింగ్‌తో పాకిస్థాన్ ఫైనల్‌లో 50 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 347 పరుగులు చేసి భారత్‌కు బిగ్ టార్గెట్ ఇచ్చింది. కీలకమైన ఆసియా కప్ ఫైనల్‌లో సమీర్ కేవలం 71 బంతుల్లోనే తన సెంచరీ పూర్తి చేసుకున్నాడు.టోర్నీలో ఇంతకుముందు, ఈ కుడిచేతి వాటం బ్యాట్స్‌మెన్ సమీర్ మిన్హాస్ 2025 అండర్-19 ఆసియా కప్‌లో మలేషియాతో జరిగిన తొలి మ్యాచ్‌లో 177 పరుగుల చారిత్రాత్మక ఇన్నింగ్స్ ఆడాడు. అప్పుడు సమీర్ సెంచరీ ఇన్నింగ్స్‌లో 11 ఫోర్లు, 8 సిక్సర్లు బాదాడు. సమీర్ ప్రస్తుతం 2025 అండర్-19 ఆసియా కప్‌లో అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్‌గా ఉన్నాడు. భారత్‌తో జరిగిన ఫైనల్‌కు ముందు, బంగ్లాదేశ్‌తో జరిగిన సెమీఫైనల్‌లో సమీర్ మిన్హాస్ 69 పరుగులతో అజేయంగా నిలిచాడు. పాక్ యంగ్ బ్యాటర్ సమీర్ మిన్హాస్ పెద్దన్న అరాఫత్ మిన్హాస్ కూడా క్రికెటరే. అరాఫత్ మిన్హాస్ పాకిస్థాన్ తరపున నాలుగు టీ20 అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడాడు. గత సంవత్సరం అరాఫత్ మిన్హాస్ పాకిస్థాన్ తరపున అండర్-19 ప్రపంచ కప్‌లో ఆడాడు. అయితే, సమీర్ మిన్హాస్ వయస్సు 19 సంవత్సరాలు కాగా, డిసెంబర్ 2, 2006న పాకిస్థాన్‌లోని ముల్తాన్‌లో జన్మించాడు. సమీర్ ఇప్పుడు పాకిస్థాన్ క్రికెట్‌తో పాటు ప్రపంచ వ్యాప్తంగా తన బ్యాటింగ్‌తో ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నాడు. త్వరలోనే అతను అంతర్జాతీయ క్రికెట్‌లో అవకాశాలు దక్కించుకుంటాని సీనియర్ క్రికెటర్లు, పాక్ మాజీలు చెబుతున్నారు. సమీర్ అద్భుతమైన బ్యాటింగ్‌తో పాటు లెగ్ బ్రేక్ బౌలింగ్ కూడా చేస్తాడు. అది జట్టుకు అదనపు పార్ట్ టైమ్ బౌలర్ కొరతను తీర్చుతుంది.

# విజయ్ హజారే ట్రోఫీలో బరిలోకి శుభ్‌మన్ గిల్




2026 టీ20 వరల్డ్‌కప్‌లో పాల్గొననున్న 15మందితో కూడిన భారత జట్టును బీసీసీఐ ఇటీవల ప్రకటించింది. అయితే ఈ జట్టులో టీమ్ఇండియా వైట్‌బాల్ ఫార్మాట్ రెగ్యులర్ వైస్‌కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌కు చోటు దక్కలేదు. ఇక వరల్డ్‌కప్ కోసం ప్రకటించిన జట్టుతోనే టీమ్ఇండియా 2026 జనవరి నెలలో న్యూజిలాండ్‌తో టీ20 సిరీస్‌లో ఆడనుంది. ఈ క్రమంలో గిల్ ఆటను చాలా రోజుల దాకా చూడడం కుదరదేమోనని అభిమానులు ఆందోళన చెందుతున్న వేళ అతడి ఫ్యాన్స్‌కు కిక్కిచ్చే న్యూస్. గిల్ మరో రెండు రోజుల్లోనే బరిలో దిగనున్నాడు.భారత క్రికెటర్లు జాతీయ జట్టుకు ఆడని సమయంలో దేశవాళీలో ఏదైనా జట్టుకు ప్రాతినిధ్యం వహించాల్సిందేనని బీసీసీఐ ఇప్పటికే నిబంధన తీసుకొచ్చింది. దీంతో టీమ్ఇండియాకు ఆడని సమయంలో ప్లేయర్లు డొమెస్టిక్ క్రికెట్‌లో బరిలోకి దిగుతున్నారు. ఈ క్రమంలోనే గిల్ కూడా 2025-26 విజయ్ హజారే ట్రోఫీలో బరిలో దిగేందుకు సిద్ధమయ్యాడు. అతడు పంజాబ్ జట్టు తరపున ప్రాతినిధ్యం వహించనున్నాడు. ఈ మేరకు పంజాబ్ రీసెంట్‌గా ప్రకటించిన జట్టులో గిల్‌కు చోటు దక్కింది.టీమ్ఇండియా తన తదుపరి వన్డే సిరీస్‌ను వచ్చే నెల 11న ఆడనుంది. సొంతగడ్డపై న్యూజిలాండ్‌తో మూడు మ్యాచ్‌ల సిరీస్ ఉండనుంది. అయితే ఈ సిరీస్ కంటే మూడు రోజుల ముందే (జనవరి 08) లీగ్ మ్యాచ్‌లు ముగుస్తాయి. దీంతో టీమ్ఇండియా స్టార్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ కూడా ఈ టోర్నీలో ఆడనున్నారు. రోహిత్ ముంబయికి ప్రాతినిధ్యం వహించనుండగా, విరాట్ దిల్లీ జట్టుకు ఆడనున్నాడు. వీళ్లతోపాటు దాదాపు భారత క్రికెటర్లంతా ఈ టోర్నీలో పాల్గొనే ఛాన్స్ ఉంది.2026 జనవరి 11న న్యూజిలాండ్‌తో వన్డే సిరీస్ ప్రారంభం కానుంది. అయితే టీ20లకు ఎంపికకాకపోయినా, వన్డే సిరీస్‌కు మాత్రం టీమ్ఇండియాకు శుభ్‌మన్ గిల్ నాయకత్వం వహించనున్నాడు. ఈ సిరీస్‌లో కివీస్‌తో భారత్ మూడు మ్యాచ్‌ల సిరీస్ ఆడనుంది.పంజాబ్ విజయ్ హజారే ట్రోఫీ జట్టు:శుభ్‌మన్ గిల్, అభిషేక్ శర్మ, అర్షదీప్ సింగ్, ప్రభ్‌సిమ్రాన్ సింగ్ (వికెట్ కీపర్), హర్నూర్ పన్ను, అన్‌మోల్‌ప్రీత్ సింగ్, ఉదయ్ సహారన్, నమన్ ధీర్, సలీల్ అరోరా (వికెట్ కీపర్), సన్వీర్ సింగ్, రమణదీప్ సింగ్,

# ఢిల్లీ క్యాపిటల్స్ కొత్త కెప్టెన్‌గా కేఎల్ రాహుల్!



ఐపీఎల్ అంటేనే సంచలనాలకు మారుపేరు. ముఖ్యంగా ఆటగాళ్ల బదిలీలు, కెప్టెన్ల మార్పులు నెటిజన్లలో ఎప్పుడూ ఆసక్తిని రేకెత్తిస్తాయి. తాజాగా ఢిల్లీ క్యాపిటల్స్ ఫ్రాంచైజీ కూడా రాబోయే 2026 సీజన్ కోసం ఒక కీలక నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. గతేడాది కెప్టెన్‌గా వ్యవహరించిన అక్షర్ పటేల్‌ను ఆ బాధ్యతల నుంచి తప్పించి, సీనియర్ ప్లేయర్ కేఎల్ రాహుల్‌ను కొత్త సారథిగా నియమించేందుకు యాజమాన్యం మొగ్గు చూపుతోంది. గత 2025 సీజన్‌లో రిషబ్ పంత్ స్థానంలో అక్షర్ పటేల్‌కు కెప్టెన్సీ పగ్గాలు దక్కాయి. అయితే, ఫ్రాంచైజీ ఆశించిన స్థాయిలో జట్టు ఫలితాలు రాలేదు. దీంతో పాటు, కేఎల్ రాహుల్ వంటి అనుభవజ్ఞుడైన ఆటగాడు జట్టులో ఉండటంతో, ఆయన నాయకత్వంలో జట్టును మరింత బలోపేతం చేయాలని ఢిల్లీ మేనేజ్‌మెంట్ భావిస్తోంది. గతంలో పంజాబ్ కింగ్స్, లక్నో సూపర్ జెయింట్స్ జట్లకు రాహుల్ కెప్టెన్‌గా వ్యవహరించిన అనుభవం ఉండటం అతనికి కలిసొచ్చే అంశం.కేఎల్ రాహుల్‌ను మెగా వేలంలో ఢిల్లీ క్యాపిటల్స్ భారీ ధరకు కొనుగోలు చేసింది. వాస్తవానికి 2025 సీజన్ లోనే అతనికి కెప్టెన్సీ దక్కుతుందని భావించినప్పటికీ, అప్పట్లో వ్యక్తిగత కారణాల వల్ల లేదా యాజమాన్యం వ్యూహం వల్ల అక్షర్‌ను ఎంపిక చేశారు. అయితే, తాజా రిపోర్ట్స్ ప్రకారం, రాహుల్ కూడా కెప్టెన్సీ చేపట్టేందుకు ఆసక్తిగా ఉన్నట్లు తెలుస్తోంది.అక్షర్ పటేల్ ఢిల్లీ క్యాపిటల్స్ జట్టులో అత్యంత కీలకమైన ఆటగాడు. గత ఐదు ఆరు ఏళ్లుగా అతను జట్టుకు ప్రధాన బలంగా ఉన్నాడు. కెప్టెన్సీ నుంచి తప్పించినప్పటికీ, ఒక కీలక ప్లేయర్‌గా అతను జట్టులోనే కొనసాగనున్నాడు. కెప్టెన్సీ ఒత్తిడి లేకుండా అక్షర్ కేవలం తన ఆల్‌రౌండ్ ప్రదర్శనపై దృష్టి పెడితే జట్టుకు మరింత ప్రయోజనం ఉంటుందని కోచింగ్ స్టాఫ్ భావిస్తున్నట్లు టాక్. ఈ వార్త బయటకు రాగానే సోషల్ మీడియాలో చర్చ మొదలైంది. కేఎల్ రాహుల్ కెప్టెన్సీ పట్ల కొందరు హర్షం వ్యక్తం చేస్తుంటే, మరికొందరు మాత్రం అక్షర్ పటేల్‌కు మరికొంత కాలం అవకాశం ఇవ్వాల్సిందని అభిప్రాయపడుతున్నారు. ఏది ఏమైనా, ఢిల్లీ క్యాపిటల్స్ అధికారికంగా ఈ విషయంపై స్పందించాల్సి ఉంది. మరికొద్ది రోజుల్లోనే దీనిపై పూర్తి స్పష్టత వచ్చే అవకాశం ఉంది. ఢిల్లీ క్యాపిటల్స్ తన తొలి ఐపీఎల్ టైటిల్ కల నెరవేర్చుకోవడానికి చేస్తున్న ఈ మార్పులు ఎంతవరకు ఫలిస్తాయో చూడాలి!

# టీ20 క్రికెట్‌లో చరిత్ర సృష్టించిన లేడీ కోహ్లీ స్మృతి మంధాన



టీమిండియా మహిళల జట్టు అదరగొట్టింది. వన్డే ప్రపంచ కప్ విజయం సాధించిన నెల రోజుల విరామం తరువాత.. గ్రౌండ్‌లోకి అడుగుపెట్టిన భారత మహిళా క్రికెటర్లు మరోసారి అద్భుతమైన ప్రదర్శన చేశారు. ఈ క్రమంలో టీమిండియా క్రికెట్ క్వీన్, లేడీ కోహ్లీ స్మృతి మంధాన సరికొత్త చరిత్ర సృష్టించింది. శ్రీలంకతో ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో భాగంగా విశాఖపట్టణం వేదికగా ఆదివారం తొలి టీ20 మ్యాచ్ జరిగింది. ఈ మ్యాచ్‌లో భారత ప్లేయర్లు బౌలింగ్, బ్యాటింగ్‌లోనూ అదరగొట్టారు. ఫలితంగా స్వల్ప లక్ష్యాన్ని మరో 32 బంతులు మిగిలి ఉండగానే చేధించి 8 వికెట్ల తేడాతో విజయం సాధించారు. తద్వారా సిరీస్‌లో బోణీ కొట్టారు.విశాఖ వేదికగా జరిగిన మ్యాచ్‌లో తొలుత శ్రీలంక బ్యాటింగ్ చేసింది. నిర్ణీత ఓవర్లలో ఆరు వికెట్లు కోల్పోయి 121 పరుగులు చేసింది. స్వల్ప లక్ష్య ఛేదనలో భారత జట్టుకు శుభారంభం దక్కలేదు. తొలి ఓవర్లో రెండు ఫోర్లు కొట్టిన షఫాలీ వర్మ (9) మరుసటి ఓవర్‌లో ఔట్ అయింది. ఆ తరువాత స్మృతి మంధాన, జెమీమా ఇన్నింగ్స్‌ను ముందుకు నడిపించారు. ఈ క్రమంలో స్మృతి మంధాన చరిత్ర సృష్టించింది. స్మృతి మంధాన మహిళల టీ20 క్రికెట్లో 4వేల పరుగులు పూర్తి చేసిన తొలి భారతీయ క్రీడాకారిణిగా చరిత్ర సృష్టించింది. అదే సమయంలో మహిళల టీ20 అంతర్జాతీయ క్రికెట్లో రెండో బ్యాటర్‌గా నిలిచింది. స్మృతి కంటే ముందు న్యూజిలాండ్ బ్యాటర్ సుజీ బేట్స్ ఈ ఘనత సాధించింది. సుజీ బేట్స్ ఇప్పటి వరకు 177 మ్యాచ్‌లలో 4,716 పరుగులు చేసింది. ప్రస్తుతం స్మృతి మంధాన 154 మ్యాచ్‌లలో 4007 పరుగులు చేసింది. ఇక మూడవ స్థానంలో హర్మన్‌ప్రీత్ కౌర్ ఉంది. ఆమె 183 మ్యాచ్‌లలో 3,669 పరుగులు చేసింది.

# ఒక్కొక్కరికి కోటి నజరానా ప్రకటించిన పాకిస్థాన్ ప్రధాని!

అండర్ 19 ఆసియా కప్ 2025లో విజేతగా నిలిచిన పాకిస్థాన్ కుర్రాళ్లపై ఆ దేశ ప్రధాని కనక వర్షం కురిపించాడు. విజేతగా నిలిచిన పాకిస్థాన్ అండర్ 19 కుర్రాళ్లకు ఒక్కొక్కరికి కోటి పాకిస్థాన్ రూపాయాలను నజరానాగా ప్రకటించాడు. ఆదివారం జరిగిన ఫైనల్లో పాకిస్థాన్ అండర్ 19 టీమ్ 191 పరుగుల భారీ తేడాతో భారత్‌ను చిత్తు చేసిన సంగతి తెలిసిందే.ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన పాకిస్థాన్ అండర్ 19 టీమ్ నిర్ణీ 50 ఓవర్లలో 8 వికెట్లకు 347 పరుగుల భారీ స్కోర్ చేసింది. సమీర్ మిన్హాస్(113 బంతుల్లో 17 ఫోర్లు, 9 సిక్స్‌లతో 172) భారీ శతకంతో రాణించాడు.అనంతరం భారత్ అండర్ 19 టీమ్ 26.2 ఓవర్లలో 156 పరుగులకు ఆలౌటైంది. అలీ రాజా(4/42) నాలుగు వికెట్లు తీయగా.. మహమ్మద్ సయ్యమ్(2/38), అబ్దుల్ సుభమ్(2/29), హుజైఫా అషాన్(2/12) రెండు వికెట్లు పడగొట్టాడు.తమ కుర్రాళ్ల ప్రదర్శనను కొనియాడిన పాకిస్థాన్ ప్రధాని షెహ్‌బాజ్ షరీఫ్ ఒక్కో ప్లేయర్‌కు కోటి రూపాయాలు బహుమతిగా అందజేస్తామని తెలిపాడు. భారత కరెన్సీ ప్రకారం రూ.32 లక్షలు. ఈ విషయాన్ని పాకిస్థాన్ అండర్ 19 టీమ్ హెడ్ కోచ్ సర్ఫరాజ్ అహ్మద్ మీడియాకు తెలియజేశాడు. పాకిస్థాన్ అండర్ 19 టీమ్ ఇస్లామాబాద్‌లో ప్రధానిని కలిసిన సందర్భంగా ఈ నజరానా ప్రకటించారని తెలిపాడు.

# అనీల్ రావిపూడి అదుర్స్
# ఎఐతో ప్రచార వీడియో వైరల్

సినిమా ప్రమోషన్ల విషయంలో దర్శకుడు అనిల్ రావిపూడి అనుసరిస్తున్న వైఖరి పూర్తిగా భిన్నంగా ఉంటుంది. తనదైన పంథాలో కొత్త ఐడియాలను అప్లై చేస్తూ, ప్రతి సినిమాను విడుదలకు ముందే ట్రెండింగ్‌లో ఉంచడంలో అనిల్ దిట్ట. ప్రస్తుతం ఆయన మెగాస్టార్ చిరంజీవితో తెరకెక్కిస్తున్న చిత్రం 'మన శంకరవరప్రసాద్‌గారు' విషయంలో కూడా ఇదే ఫార్ములాను ఫాలో అవుతున్నారు. ఈ సినిమా అనౌన్స్‌మెంట్ దగ్గర నుంచే వరుసగా క్రియేటివ్ ప్రమోషనల్ వీడియోలు రిలీజ్ చేస్తూ ప్రేక్షకుల దృష్టిని ఆకర్షిస్తున్నారు అనిల్. సినిమాతో సంబంధం ఉన్న ప్రతి అంశాన్ని ప్రమోషన్‌గా మార్చి వైరల్ చేయడంలో మరోసారి తన మార్క్ చూపిస్తున్నారు. లేటెస్ట్‌గా అనిల్ రావిపూడి ఏఐ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) టెక్నాలజీని కూడా తన సినిమా ప్రమోషన్స్ కోసం వినియోగించి అందరినీ ఆశ్చర్యపరిచారు. తాజాగా విడుదల చేసిన ఓ ప్రత్యేక వీడియో ప్రస్తుతం నెట్టింట వైరల్‌గా మారింది. అలా నేను చూస్తూ పెరిగిన మెగాస్టార్ నుంచి? ఇలా నేను డైరెక్ట్ చేసే మెగాస్టార్ వరకు' అంటూ అనిల్ షేర్ చేసిన ఈ వీడియో అభిమానులను ఆకట్టుకుంటోంది. ఇందులో చిరంజీవి కెరీర్‌లోని క్లాసిక్ సినిమాలు.. ఖైదీ, గ్యాంగ్ లీడర్, ఘరానా మొగుడు, జగదేకవీరుడు అతిలోక సుందరి, ముఠామేస్త్రీ, అంజి, ఇంద్ర, శంకర్ దాదా ఎంబీబీఎస్, ఠాగూర్ వంటి చిత్రాల సెట్స్‌కు అనిల్ వెళ్లినట్టుగా ఏఐ వీడియోను రూపొందించారు. మెగాస్టార్‌తో కలిసి



ఉన్నట్టుగా చూపిస్తూ తన అభిమానాన్ని వినూత్నంగా ఆవిష్కరించారు. వింటేజ్ చిరుని పరిచయం చేస్తూ రూపొందించిన ఈ వీడియో మెగా అభిమానులను సర్‌ప్రైజ్ చేస్తోంది. నెట్టింట ఈ వీడియోకు భారీ స్పందన వస్తుండగా, అభిమానులు సంబరాలు చేసుకుంటున్నారు. అదే సమయంలో కొంత మంది నెటిజన్లు మాత్రం 'అనిల్ ప్రమోషన్ స్టాటజ్రీ మామూలుగా లేదు? సినిమా కోసం ఏదీ వదలడం లేదుగా' అంటూ కామెంట్లు చేస్తున్నారు. ఇదిలా ఉండగా, 2025 సంక్రాంతికి 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమాతో ఫ్యామిలీ ఆడియన్స్‌ను ఆకట్టుకుని బ్లాక్‌బస్టర్ హిట్ అందుకున్న అనిల్ రావిపూడి, 2026 సంక్రాంతికి కూడా అదే ఫీట్‌ను రిపీట్ చేయాలనే ఎ÷-లాన్‌లో ఉన్నారు. అందులో భాగంగానే మెగాస్టార్ చిరంజీవితో తెరకెక్కిస్తున్న 'మన శంకరవరప్రసాద్‌గారు' తో సంక్రాంతి బరిలోకి దిగుతున్నారు. నయనతార హీరోయిన్‌గా నటిస్తున్న ఈ చిత్రం జనవరి 12న భారీ స్థాయిలో విడుదల కానుంది. అలాగే వెంకీ మామ (వెంకటేష్) ఈ మూవీలో తొలిసారి చిరంజీవితో కలిసి గెస్ట్ రోల్‌లో కనిపించనుండటం సినిమాపై అంచనాలను మరింత పెంచుతోంది.

# ఉగాది నాటికి నంది అవార్డులు
## మంత్రి కందుల దుర్గేశ్



కందుల దుర్గేశ్‌సినీ ప్రముఖులతో త్వరలోనే సమావేశం నిర్వహిస్తామని వెల్లడిఏపీలో షూటింగులు చేసుకునే సినిమాలకు ప్రోత్సాహకాలు ఇస్తామన్న మంత్రిటాలీవుడ్ కి ఏపీ సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేశ్ గుడ్ న్యూస్ చెప్పారు. ఉగాది నాటికి నంది అవార్డులు, నంది నాటకోత్సవాలు నిర్వహించాలని కూటమి ప్రభుత్వం ఆలోచిస్తోందని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు కూడా దీనికి సానుకూలంగా ఉన్నారని చెప్పారు. సినీ పరిశ్రమ ఎదుర్కొంటున్న సమస్యలపై త్వరలోనే కీలక సమావేశం నిర్వహిస్తామని మంత్రి తెలిపారు. తొలుత సినిమాటోగ్రఫీ, హోంశాఖల నేతృత్వంలో ఉన్నతాధికారులతో సమావేశం నిర్వహిస్తామని... ఏపీలో షూటింగులు, సినిమా టికెట్ రేట్లు, హై బడ్జెట్ సినిమాల టికెట్ ధరలపై చర్చిస్తామని చెప్పారు. ఆ సమావేశం అనంతరం సినీ ప్రముఖులతో సమావేశం నిర్వహిస్తామని, ఆ సమావేశాలకు సంబంధించిన తేదీలను త్వరలోనే ప్రకటిస్తామని తెలిపారు. ఏపీలో షూటింగ్ చేసుకునే సినిమాలకు మరింత ప్రోత్సాహం అందిస్తామని చెప్పారు.



# సమంతకూ తప్పని అభిమానుల తాకిడి

అభిమానుల అత్యుత్సాహం వల్ల 'ది రాజాసాబ్' ఈవెంట్‌లో నిధి అగర్వాల్ ఇబ్బంది పడిన సంఘటన మరువక ముందే సమంతకు కూడా అలాంటి చేదు అనుభవమే ఎదురైంది. తాజాగా హైదరాబాద్‌లో ఓ షాపింగ్ మాల్ ప్రారంభోత్సవానికి వచ్చిన ఆమె తిరిగి తన కారు వద్దకు వెళ్తుండగా అభిమానులు ఒక్కసారిగా సెల్ఫీల కోసం ఎగబడ్డారు. దీంతో సమంత ఇబ్బంది పడ్డారు. బాడీగార్డ్‌లు ఆమెను జాగ్రత్తగా కారు ఎక్కించడంతో ఊపిరిపీల్చుకున్నారు. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతుండగా నెటిజన్లు అభిమానుల తీరును తప్పుపడుతున్నారు.



# బుట్ట బొమ్మ లైనప్.. లక్కు తగిలితే మాత్రం..!

బుట్ట బొమ్మ పూజా హెగ్దే తెలుగులో గ్యాప్ తీసుకున్నా కూడా తమిళ, హిందీ భాషల్లో ఆఫర్లు అందుకుంటుంది. రాధే శ్యాం తర్వాత మహేష్ బాబు గుంటూరు కారం సినిమాకు ముందు సైన్ చేసిన అమ్మడు ఆ తర్వాత ప్రాజెక్ట్ నుంచి బయటకు వెళ్లింది. అప్పటి నుంచి అమ్మడికి తెలుగులో అవకాశాలు లేవు. స్టార్ ఛాన్స్ లే కాదు మీడియం రేంజ్ హీరోలు కూడా పూజాని తీసుకోలేదు. ఐతే ఈ టైంలో పూజా హెగ్దేకి తమిళ పరిశ్రమ అండగా ఉంది. సూర్యతో రెట్రో చేసిన అమ్మడు అది రిజల్ట్ ఎలా ఉన్నా కూడా మరో రెండు ఛాన్స్ లు ఇచ్చింది. దుల్కర్ సల్మాన్ హీరోగా చేస్తున్న సినిమాలో.. పూజా హెగ్దే తమిళ్ లో ప్రస్తుతం లారెన్స్ తో కాంచన 4, దళపతి విజయ్ తో జన నాయగన్ చేస్తుంది. ఈ రెండిటితో పాటు ఆఫ్టర్ లాంగ్ టైం తెలుగులో దుల్కర్ సల్మాన్ హీరోగా చేస్తున్న సినిమాలో ఛాన్స్ పట్టేసింది. దుల్కర్ సల్మాన్ హీరోగా రవి నెలకుడితి డైరెక్షన్ లో తెరకెక్కుతున్న సినిమాలో పూజా బేబ్ హీరోయిన్ గా నటిస్తుంది. ఎస్.ఎల్.వి బ్యానర్ లో సుధాకర్ చెరుకూరి ఈ సినిమా నిర్మిస్తున్నారు. ఇదే కాకుండా బాలీవుడ్ లో హై జవాని తో ఇష్క్ హోనా హై సినిమా కూడా చేస్తుంది అమ్మడు. వరుణ్ ధావన్ హీరోగా నటిస్తున్న ఈ సినిమా సెట్స్ మీద ఉంది. బాలీవుడ్ లో స్టార్ రేంజ్ కోసం ట్రై చేసిన పూజా హెగ్దే అక్కడ వరుస సినిమాలు చేస్తున్నా పెద్దగా క్రేజ్ రాలేదు. తెలుగులో స్టార్ స్టేటస్ వచ్చినా సరైన టైం లో మళ్లీ ఇక్కడ అవకాశాలు లేకుండా అయ్యింది. ఐతే ప్రస్తుతం అమ్మడి చేతిలో 4 సినిమాలు లైన్ లో ఉన్నాయి. వీటితో కచ్చితంగా తిరిగి ఫాం లోకి రావాలని చూస్తుంది పూజా హెగ్దే. పూజా హెగ్దే థై షోకి సెపరేట్ ఫ్యాన్స్.. పూజా హెగ్దే సినిమాలో ఉందంటే గ్లామర్ కి ఢోకా లేదన్నట్టే లెక్క. అమ్మడి థై షోకి సెపరేట్ ఫ్యాన్స్ ఉన్నారు. మొన్నటిదాకా సౌత్ లో తనకు ఉన్న పాపులారిటీతో సోషల్ మీడియా ఫోటో షూట్స్ తో నెట్టుకొచ్చిన పూజా హెగ్దే ఇప్పుడు తన పూర్తి ఫోకస్ సినిమాలే అనేస్తుంది. దుల్కర్ సినిమాతో తెలుగులో సత్తా చాటాలని చూస్తున్న అమ్మడి ప్రయత్నాలు ఎంతవరకు వర్క్ అవుట్ అవుతాయన్నది చూడాలి. పూజా హెగ్దే మాత్రం తనకు అవకాశాలు ఉన్నా లేకపోయినా కాన్ఫిడెన్స్ ని మాత్రం లూజ్ అవ్వట్లేదు. తెలుగులో టైర్ 2 హీరోలతో అయినా నటించేందుకు అమ్మడు రెడీ అనేస్తుంది. దుల్కర్ సినిమా తర్వాత ఒకటి రెండు సినిమాలు డిస్కషన్ స్టేజ్ లో ఉన్నాయని తెలుస్తుంది.

# రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో బ్రహ్మానందం భేటీ..
## తాను గీసిన చిత్రపటం అందజేత

హైదరాబాద్‌లోని రాష్ట్రపతి నిలయంలో ద్రౌపది ముర్ముతో బ్రహ్మానందం భేటీబ్రహ్మానందాన్ని శాలువతో సత్కరించి పుష్పగుచ్చం అందించిన రాష్ట్రపతిప్రతిగా తాను స్వయంగా గీసిన ఆంజనేయ స్వామి చిత్రాన్ని రాష్ట్రపతికి బహూకరించిన బ్రహ్మీటాలీవుడ్ హాస్యనటుడు బ్రహ్మానందం నిన్న (ఆదివారం) హైదరాబాద్‌లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి బ్రహ్మానందాన్ని శాలువతో సత్కరించి పుష్పగుచ్చం అందించారు. ప్రతిగా బ్రహ్మానందం తాను స్వయంగా గీసిన ఆంజనేయ స్వామి చిత్రపటాన్ని రాష్ట్రపతికి బహూకరించారు. అనంతరం ఇద్దరూ కొంతసేపు ఆత్మీయంగా మాట్లాడుకున్నారు. ఈ భేటీకి గల కారణం అధికారికంగా వెల్లడికాలేదు. అయితే, ఈ కార్యక్రమానికి సంబంధించిన ఫొటోలు ప్రస్తుతం నెట్టింట వైరల్



అవుతున్నాయి. బ్రహ్మీ కేవలం నటుడే కాకుండా గొప్ప చిత్రకారుడు కూడా. ముఖ్యంగా పెన్సిల్ ఆర్ట్‌లో దేవుళ్ల చిత్రాలను అద్భుతంగా గీస్తారు. ఖాళీ సమయాల్లో తన మనసుకు నచ్చిన చిత్రాలను గీయడం ఆయనకు ఎంతో ఇష్టం.

# 24న మైసా ఫస్ట్ గ్లింప్స్ విడుదల

కన్నడ భామ రష్మిక మందన్నా లీడ్ రోల్‌లో నటిస్తున్న ప్రాజెక్ట్ మైసా. పాన్ ఇండియా బ్యాక్ డ్రాప్‌లో వస్తోన్న ఈ చిత్రం నుంచి ఇప్పటికే విడుదల చేసిన రష్మిక మందన్నా ఫస్ట్ లుక్ పోస్టర్ నెట్టింట వైరల్ అవుతుండగా.. రష్మిక మందన్నా ఇదివరకెన్నడూ కనిపించని నయా అవతార్‌లో కనిపించనున్నట్టు హింట్ ఇచ్చేశారు మేకర్స్. తాజాగా మరో క్రేజీ వార్తను షేర్ చేశారు. మైసా ఫస్ట్ గ్లింప్స్‌ను డిసెంబర్ 24న గ్రాండ్‌గా లాంచ్ చేయనున్నట్టు ప్రకటించారు మేకర్స్. ఈ చిత్రంలో రష్మిక మందన్నా గోండ్ గిరిజన మహిళగా కనిపించనుందని పోస్టర్లతో తెలుస్తోంది. మైసా సినిమాతో డైరెక్టర్‌గా ఎంట్రీ ఇస్తున్నాడు. అన్‌ఫార్ములా ఫిల్మ్స్ బ్యానర్‌పై తెరకెక్కుతున్న ఈ మూవీకి జేక్స్ బిజోయ్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ అందిస్తున్నాడు. పుష్ప ఫ్రాంచైజీలో శ్రీవల్లిగా డీగ్లామరస్ రోల్‌లో పాన్ ఇండియా మార్కెట్‌ను షేక్ చేసిన రష్మిక మందన్నా మరి గోండు గిరిజన మహిళగా ఎలా మెప్పించబోతున్నదన్నది ఆసక్తి రేకెత్తిస్తోంది. ఈ మూవీలో పుష్ప 2 విలన్ తారక్ పొన్నప్ప కీలక పాత్రలో నటిస్తుండగా.. కల్కి 2898 ఏడీ చిత్రానికి పనిచేసిన ఆండీ లాంగ్ గ్యుయెన్ స్టంట్ మాస్టర్‌గా పని చేస్తున్నాడని ఇన్‌సైడ్ టాక్.




Printed, Published & Owned by CH. Rajkumar, Published at H.no. 5-5-616, Kothirampur.Dist- Karimnagar 505001. TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H.NO.4-4-55, Tilak Road, Karimnagar -505001,
Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. TELANGANA STATE. CHIEF EDITOR : K.SRAVAN KUMAR 9866330400 , RNI. NO. APTEL/2010/35724. EMAIL:Peoplesnews0909@gmail.com